

website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ విడిప్రతి : రూ. 15/-

జనవరి 2016 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-









# యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.



+



= 150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా ఇవ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 400/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966



# యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 4

నూతన సం||రంలో విడుదలయ్యింది !

ఈ ప్రత్యేక సంచికలో 900 మంది అమ్మాయిల వివరాలు,
వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు.
ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికి ఉపయోగపడును.
ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరచుతుంది.



ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 250/- M.O. / D.D. పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును.
ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాలవారు 300/- కట్టిన రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును

వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

# ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గథామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక**

## యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం **యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా** పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING**
**I.F.S.Code: S.B.I.N0012918**
**SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,**
**I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్స్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.**
**డి.డి.లు యజ్ఞోపవీతం,** మార్కాపురం పేరుతో పంపవచ్చు.
యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

**1.దేశభక్తి** **2.హిందుత్వం**
**3.ఆస్తికత్వం** **4.సదాచారాల సంరక్షణ**
**5.వేదాల పరిరక్షణ** **6.శీలత**

**ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.**

### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | =రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100


**ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు** P.D.F **లేదా** COLADRA **లో చేసి లేదా** PAGEMAKER (6.5), ANU (7)**లో C.D. ని 20వతేదీలోగా పంపాలి.** C.D.**తో పాటు** D.D.లేదా CHEQUE **ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.**

మేనేజర్, యజ్ఞోపవీతం, పక్రటనల విభాగం.

ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.



**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ:। ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి। ధియో యోన:ప్రచోదయాత్

సంపుటి : 13 (8) జనవరి 2016 సంచిక : 10

నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వతమైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి సంచిక వెలువడింది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపా దకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు. *పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.*-స్వామి వివేకానంద్.

## విషయసూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | :5 |
| జనవరి,ఫిబ్రవరి,మార్చి నెలల సెలవులు, పండుగలు,శుభముహూర్తాలు. | :6 |
| మోదీ,చంద్రబాబులకు బహిరంగ లేఖ . .. | :7 |
| కే.సి.ఆర్‌కు పెరిగిన జనాధరణ | :8 |
| శ్రోత యజ్ఞబులు-బ్రహ్మశ్రీతెలకపల్లి | :9 |
| ప్రస్తుత సమాజంలో బ్రాహ్మణుల దయనీయ స్థితి | :10 |
| **ధారావాహికం:**మానవధర్మ చంద్రిక-కీ॥శే॥ గోపరాజు | :11 |
| **ధారావాహికం:**ఆధ్యాత్మరామాయణం -శ్రీ గోటేటి రామారావు | :12,13 |
| రాష్ట్ర సమాఖ్యవార్తలు | :14 |
| నేత్రదాన ప్రాధాన్యత | :15 |
| మూగబోతున్న వేదమంత్రం | :16 |
| వార్తలు | :17 |
| దేవాలయాల వార్తలు | :18 |
| ఆయుత చండీహోమం ప్రాముఖ్యత | :19 |
| బ్రాహ్మణ ఆణిముత్యాలు-శ్రీ తాడేపల్లి రాఘవనారాయణశాస్త్రి | :20,21 |
| పురాణమీమాంస -శ్రీ కప్పగంతుల సోమయాజులు | :22,23 |
| వార్తలు | :24 |
| శంకరభగవధ్పాతులవారి ప్రశ్నోత్తరమాలిక | :25 |
| ఆధ్యాత్మిక విషయాలు | :26 |
| ఉపనయనం | :27 |
| గోమాత | :28 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | :29 |
| **ధారావాహికం:**మహిళలకోసంం మంగళసూత్రం ప్రాధాన్యత | :30 |
| **ధారావాహికం** : చిన్నారుల పేజి-సచికేతుని పితృభక్తి | :31,32 |
| ఆరోగ్య యజ్ఞం - మీ శక్తి గురించి మీరు తెలుసుకోండి! | :33 |
| జనవరి నెల రాశిఫలాలు | :34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | :36 |
| హైదరాబాద్ వారి వివాహ సమాచారం | :37 |
| పురోహితుడను నే పురోహితుడను . . . | :38 |


email : yagnopaveetham@gmail.com
Website : www.yagnopaveetham.com

# మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీ ఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫతేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.
శ్రీ కైలాససాగర్,కడప,సెల్:9440426556.

## విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీ ఏ.వి.యస్.శివ,ఒంగోలు,సెల్: 8096258187
శ్రీ గుడె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీ గుడి చంద్రశేఖర్,పెద్దశంకరంపేట,మెదక్‌జిల్లా సెల్:9494985387.
శ్రీ అయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:9949958977.
శ్రీ సోమయాజుల క్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.
శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.

*గమనిక:* ప్రాతినిధ్యంలేని ప్రాంతాల్లో విలేకరులను తీసుకోబడుతుంది. ఆశక్తి ఉన్నవారు సెల్: 9966250595ను సంప్రదించగలరు. 2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా,రూ. 200/- పంపిన,వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును.నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతం పత్రిక చందాలు బుక్‌చేయవచ్చును.

**విజయవాడ,గుంటూరు,విశాఖపట్టణాలలో మా ప్రతినిధులుగా పనిచేసేవారు కావలెను. సంప్రదించగలరు.**

## యం.ఓ లేదా ఆన్‌లైన్‌లో పైకం పంపేవారికి మనవి:

స్టేట్‌బ్యాంకు ఆన్‌లైన్ నగదు చెల్లింపులకు రూ.50/-లు చెల్లించాలి. చందా రెన్యువల్స్‌గాని లేదా ఇతరత్రా సంధ్యావందనం వి.సి.డిలకు లేదా వివాహబంధం కొరకు పంపే వారు ఇక నుంచి ఈ.యం.ఓ ద్వారా పోస్టాఫీసులో చెల్లించి, అదే రోజు పోస్టుకార్డుపై మీచిరునామాపూర్తిగా వ్రాసి,అందులో మీ సెల్ నెంబరు వ్రాసి తప్పక పంపవలసిఉంది. మీకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా లో మీకు ఖాతా ఉంటే ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా మీరు చెక్కు ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. *సిండికేట్ బ్యాంకు ద్వారా పంపేవారు...*
కొన్ని శాఖలలో రూ.10నుండి రూ.20/- సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నారు. చిన్నమొత్తాలకు ఎలాంటి సర్వీసుచార్జీలు ఉండవని ఇక్కడి సిండికేట్ బ్యాంకు వారు తెలిపారు.మీరు విచారించుకొని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.

-సంపాదకులు

## చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ చందా నెంబరు...మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలుపుతూ మాసెల్: 9966250595కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి 30వతేదీలోగా పత్రిక మరోకాపీ పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. *పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స్ పంపండి* ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్థన. -సంపాదకులు

## డిసెంబరు నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ ఏ.సుదర్శనరావు -2 వార్షిక చందాలు.
మా ఉండి ప్రతినిధి శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం- ఒక వార్షిక చందా.
మా ఆత్మీయులు డా॥బి.సూర్యనారాయణరావు, వెంకటగిరి - ఒక వార్షిక చందా.
మా ఆత్మీయులుశ్రీకె.యన్.శ్యామలాప్రకాష్, హిందూపూర్- ఇద్దరిని.
మా ఆత్మీయులు శ్రీఇంగువ వెంకటేశ్వరశర్మ, హైదరాబాద్- ఒక వార్షిక చందా.
మా ఆత్మీయులు శ్రీవడగం వేంకటరత్నము, విశాఖపట్నం- ఇరువురు వార్షికచందాలు
మా ఆత్మీయులు శ్రీయు.వి.సుబ్రహ్మణ్యం,శ్రీకాళహస్తి ఒక వార్షిక చందాదారుని
త్రిపురాంతకం అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం వారు -నాలుగు వార్షిక చందాలు
వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!

## పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావందనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనిచగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండికేట్ బ్యాంకు అకౌంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పంపవచ్చు.


**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు బ్యాంకు సర్వీసు చార్జీలు రూ. 50/-అదనంగా చెల్లించాలి. అలా చెల్లించకపోతే మాకు మీరు పంపే పైకంలో కట్ అవుతుంది. తమనించగలరు.

4.పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో పంపవచ్చు.

***మరోముఖ్యవిషయం:*** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్ **9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.

- సంపాదకులు.

గాయత్రి యంత్రం






# సంపాదకీయం

## బ్రాహ్మణ సంఘాలు ఎక్కడికక్కడి బ్రాహ్మణులను ఆదుకోవాలి!

అఖిల భారత,రాష్ట్ర,జిల్లా సంఘాలు నాయకుడికి భుజకీర్తలు తప్ప, వాటివల్ల ఒనగూడేది ఏదీలేదని ఇలీవల పోటీలకు పోటీలతో అనేక ప్రాంతాల్లో జరిగిన కార్తీక సమారాధనలే ప్రత్యక్ష సాక్ష్యం.కాకపోతే జిల్లా,రాష్ట్ర,అఖిల భారత స్థాయి నాయకుడు మన ఊరు వచ్చాడని వారికి సాదర ఆహ్వానం,వారలకు ఘన సన్మానం, కొందరు స్థాయిని బట్టి వారి కారుచార్జీలు భరించడం జరుగుతున్నది.దీనివల్ల ఆయా ప్రాంతాల సంఘనేతలు తమ పలుకుబడి పెంచుకోవడానికి వినియోగపడుతుందే తప్ప సంఘసభ్యులకు ఏమాత్రం ఉపయోగపడదు.ఇది అక్షర సత్యం.బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పోరేషన్ ఎవరి ప్రమేయం లేకుండా వారు ప్రచారం చేసుకుంటే దరకాస్తుచేసిన వానికి నేరుగా వారు ఆదుకుంటూనే వున్నారు. దీనివల్ల జిల్లా,రాష్ట్ర నాయకత్వాలకు ఎలాంటి పలుకుబడి అభించడం లేదు.కాకపోతే ఒక హెూదా వుంటుంది కాబట్టి రాజకీయనాయకుల్ని కలిసేందుకు ఉపయోగం తప్ప,వారు సహకరించిన దాఖలాలు కూడాలేవు.


కనుక ప్రతి ప్రాంతలోని బ్రాహ్మణ సంఘాలు అక్కడవున్న తోటి బ్రాహ్మణుల సమస్యలు తెలుసుకొని అధికారులను కలవడం జరగాలి. ఆ సమస్య అంతటితో పరిష్కరింపబడకపోతే జిల్లాస్థాయి అధికారుల వద్దకు వెళ్ళి సమస్యపై పోరాడాలి.ఆర్ధికపరమైన సమస్యను అక్కడ మీకున్న పలుకుబడిని వినియోగించుకుని మన వారికి ఉపయోగపడేలా చేయాలి.వైద్యపరంగా,విద్యాపరంగా ఇలా ఏవైనా మీకు మసంఘమే పరిష్కరించుకుంటున్న సంఘాలు ప్రతిజిల్లాలో వ్రేళ్ళమీద లెక్క పెట్టుకొనే సంఘాలు వున్నాయి. వాటిని మనం ఆదర్శంగా తీసుకోవాలి.

ప్రతి సంఘం మీ ప్రాంతాలో జనాభా,వార్షికాదాయం,గోత్రం,పెళ్ళికావాల్సినవారి జాబితా,ప్రభుత్వసహాయం పెన్షన్ వంటి వాటికోసం మీ సంఘంవారే కృషిచేయాలి.**“ఎవరోవస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా”** అన్న గీత రచయిత మాట అక్షరాల అక్షరసత్యం. జిల్లా,రాష్ట్ర నాయకుల్ని పిలపించి వాటఫెక్సీలకు,వారి వసతులకు,సన్మానాలకు డబ్బు తగలేయకుండా దానికిబదులు ఆథ్యాత్మిక ప్రవచకులని (అదీ కమర్షియల్ కాని వారిని కాకుండా) పిలిపించుకొని మానసిక వికాసం పొందవచ్చు.సామూహిక అభిషేకాలు,కుంకుమార్చనలు వంటి కార్యక్రమాలు విరివిగా చేస్తూ ఆయా ఊళ్ళలో అందరితో మమేకం అవ్వండి. ఇటు స్వామి కార్యం,అటూ ఒక మంచి పని చేసామన్న తృప్తి కలుగుతుంది. ఆసభలో మనవెంటవున్న వెసులుబాటులేని వ్యక్తిని పరిచయం చేసి,వారిని ఆదుకోండి మహాశయా!




– ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com



# జనవరి,ఫిబ్రవరి,మార్చి నెలల పండుగలు,సెలవులు మరియు శుభముహూర్తాలు



## జనవరి'16 పుష్యమాసము - శూన్యమాసము ముహూర్తాలులేవు.

## ఫిబ్రవరి నుండి మార్చి వరకు ముహూర్తాలు

### జనవరి 2016

1.ఆంగ్ల సంవత్సరాది
6.సఫలైకాదశి
8.మాసశివరాత్రి
11.ఉత్తరాషాఢ కార్తె
12.శ్రీవివేకానంద జయంతి
14.భోగి, మకర సంక్రమణం
15.మకరసంక్రాంతి, ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం
16.కనుమ
17.ముక్కనుమ, సావిత్రీ గౌరీవ్రతం
20.పుత్రైకాదశి
21.కూర్మద్వాదశి
24.శ్రవణ కార్తె
26.రిపబ్లిక్ డే
27.సంకటహర చతుర్థి
30.మహాత్మాగాంధీ వర్ధంతి

### ఫిబ్రవరి 2016

6.మాసశివరాత్రి, శని త్రయోదశి
7.ధనిష్ఠ కార్తె
8.చొల్లంగి అమావాస్య
12.మదనపంచమి
14.రథసప్తమి
15.భీష్మాష్టమి
18.భీష్మఏకాదశి, రామకృష్ణపరమహంస జయంతి
20.శతభిష కార్తె
22.వ్యాస పూర్ణిమ
22.వ్యాస పూర్ణిమ
26.సంకటహర చతుర్థి

### మార్చి 2016

21 ఉగాది -తెలుగు సంవత్సరం.
28 శ్రీరామనవమి.
29 ధర్మరాజ దశమి.
31 వాడపల్లి తీర్ధం,అమలాపురంలో శ్రీవేంకటేశ్వరస్వామివారి రథోత్సవం.

2016 ఫిబ్రవరి 17 ఆదివారం మాఘ శుద్ధ దశమి, మృగశిర నక్షత్రం, మేషలగ్నం,
ఉ.10.47 ని॥లకు అన్నప్రాశన, వివాహం, ఉపనయనం,

2016 ఫిబ్రవరి 18 గురువారం మాగశుద్ధ ఏకాదశి, ఆరుద్ర నక్షత్రం, మేషలగ్నం,
ఉ.11.08 ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం వివాహం

2016 ఫిబ్రవరి 21 ఆదివారం మాఘశుద్ధ చతుర్దశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం రా.9.54 ని॥లకు ఉపనయనం, క్రయవిక్రయాదులకు

2016 ఫిబ్రవరి 24 బుధవారం మాఘబహుళ విదియ, పుబ్బ నక్షత్రం, మేషలగ్నం
ఉ.9.28 ని॥లకు వివాహం, గృహప్రవేశము, ఉపనయనము.

2016 మార్చి 18 శుక్రవారం ఫాల్గుణ శుద్ధ దశమి, పునర్వసు నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.59 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు అక్షరాభ్యాసం

2016 మార్చి 20 ఆదివారం ఫాల్గుణ శుద్ధ ద్వాదశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం,
ఉ.8.29 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులకు.

2016 మార్చి 21 సోమవారం ఫాల్గుణ శుద్ధ త్రయోదశి, మఖ నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.45 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనం, డోలారోహణం.


2016 మార్చి 22 మంగళవారం ఫాల్గుణ శుద్ధ చతుర్ధశి ఉత్తరా నక్షత్రం,వివాహ,గృహారంభ ప్రవేశం,బోరింగులకు ధనుషి రహితం.రాత్రి.తె॥ 1.35,మకరం రాత్రి గం॥3.06,కుంభం చోర తెల్లు॥ 5.24.

2016 మార్చి 23 బుధవారం పాల్గుణ శుద్ధ పౌర్ణి ఉత్తర నక్షత్రం,నూతన వాహన ప్రారంభం,రిజిస్ట్రేషన్ మిథునరాశి,మధ్యా॥ 12.48,కర్కాటకం మధ్యా॥ 1.45,సింహరాశి సాయం॥ 4.05,హస్త వివాహ,గృహప్రవేశం, గర్భాదానం,తుల చోర రాత్రి.9.25,ధనుషిర రాత్రి 1.31,వివాహ,గృహారంభ,ప్రవేశం,బోరింగు కుంభరాశి తెల్ల.5.20.

2016 మార్చి 24 గురువారం ఫాల్గుణ శుద్ధ బహుళ పాడ్యమి హస్తా,పెళ్ళి చూపులు, నిశ్చయ తాంబూలాలు,వ్యాపారం మిధునం రాశి మధ్యా॥ 12.44,కర్కాటక రాశి మధ్యా॥
1.41,సింహం చోర సాయం॥ 4.51,చిత్త - వివాహ,గృహప్రవేశం,ధనుషి రాత్రి 1.27,మకర రాశి రాత్రి.2.58, గృహారంభ,ప్రవేశం,బోరింగు,వివాహం కుంభం చోర తెల్లు॥ 5.16.

2016 మార్చి 25 శుక్రవారం ఫాల్గుణ శుద్ధ బహుళ విదియ చిత్త నూతన వాహన ప్రారంభం,కర్నాటక వసు మధ్యా॥ 1.37,సింహం మధ్యా॥ 4.47,వివాహ,గృహప్రవేశ,గర్భాదానం,తుల రాశి రాత్రి 9.17,స్వాతి గృహ ప్రవేశం,వివాహం,ధనస్సు చోర రాత్రి.1.23,మకరం.రాత్రి.2.54వివాహ,గృహారంభ,ప్రవేశం కుంభం తెల్లు 4.54.

2016 మార్చి 26 శనివారం ఫాల్గుణ శుద్ధ బహుళ తదియ వ్యాపారం,సింహరాశి సాయం॥4.43,వివాహ,గృహప్రవేశ, గర్భాదానం తులరాశి రాత్రి.9.13,ధనుషి వసు రాత్రి.1.19.







భారత్ లో మహిళగా బతకడం కష్టం . | భారత్ లో సానియా | పాకిస్తాస్ లో సానియా.



ఈయన పేరు మహమ్మద్ జాహీర్. ఈయన మధ్యప్రదేశ్ లో ని ఇండోర్ దగ్గర లో ఖండ్వ అనే గ్రామంలో ఒక దర్గా లో పనిచేస్తుంటారు. ఆ దర్గాకి దగ్గర లోనే 100 మీటర్ల దూరం లో ఒక శివాలయం ఉంది. ఆరు సంవత్సరాల క్రితం ఆ శివాలయంలో పూజారి మానేసారు. అప్పటినుండి దర్గా లో పని పూర్తిచేసుకుని ఈయనే ప్రతి రోజు గుడిని శుభ్రం చేసి పూల మాలా వేసి ఆ పరమశివుడికి సేవలు చేసుకుంటున్నారు. నేను దేవుడిని నమ్ముత అది అల్లా అయిన శివుడు అయిన అందరు ఒకటే అని నమ్ముత అని ఒక ప్రశ్నకి బదులు ఇచారు.

# మోదీ,చంద్రబాబులకు బహిరంగ లేఖ





కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో,ఆశ్రితులపక్షపాతంతో వ్యవహరిస్తూ,నిత్యవసరవస్తువులు సామాన్యుడి నడ్డివిరుస్తుంటే 2013ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాం. కేంద్రం లో భారతీయజనతాపార్టీకి,ఆంధ్రరాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని గెలిపించాం. అయినా మాకు ఒరిగింది ఏదీ లేదు. కందులు,ఉల్లిగడ్డల విషయంలోనే మీ పరిస్థితి తెలిసింది. చేసేది కొంత,కొండంత ప్రచారం .

కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీకి తీసిపోకుండా అవినీతి ఆరోపణలు మంత్రులు,ముఖ్యమంత్రులపై వచ్చినా మోదీజీ మాటాడలేదు.సి.బి.ఐ ను,ఇన్‌కంటాక్స్ వారిని కాంగ్రెస్‌పార్టీ వారు వాడుకుంటున్నట్లుగానే మీరు ప్రతిపక్షపార్టీలవారిపై దాడులు జరుపుతున్నారు. నిత్య వసర వస్తువుల ధరలకు కళ్ళెం వేయలేకపోయారు.భారతీజనతాపార్టీ హిందువులకు ఏదో మేలు ఒనగూర్చుతుందనుకుంటే ఏమీ చేయలేకపోతుంది.రామజన్మభూమిలో ఆలయం కట్టండి ముస్లీం మహిళలే మోదీని కోరారంటే మరి వీరు ఏమీ చేయలేకపోవడంవల్లే వారే ముందుకు వచ్చారు. గోవధపై బి.జే.పి ప్రభుత్వంలో పలు రకాలుగా ధైర్యంచేసి విమర్శ్యాశ్రాలు ఇతరులు సంధిస్తున్నారంటే మీరే సిగ్గుపడాలి.ఉత్తరప్రదేశ్ గోవధ నిషేధించ బడితే,మీరు మీ పార్టీ పాలిత రాష్ట్రాలో అధికారంలో ప్రకటించలేని అసమర్ధత మీది.నేపాల్ దేశంలో గోవును జాతీయ జంతువుగా రాజ్యాంగంలో పొందుపర్చకపోయినా ప్రకటించారు.రామ్‌ధేవ్‌బాబా లాంటివారు సైతం మిమ్ములను కోరినా మీనుండి స్పంధన కరువయ్యింది.హిందువులపై దాడులు మామూలే. అదీ భారతీయ జనతాపార్టీ అధికారంలో వుండగా హిందువులపై దాడులు సిగ్గుచేటు.విదేశాల్లో వున్న నల్లధనం పెట్టిన వారి జాబితాను ప్రకటిస్తామన్నారు.అదీ మీరు చేయలేకపోయారు.వార్షికంగా రూ.10లక్షలు ఆదాయం ఉన్నవారికి గ్యాస్ సిలెండర్ సబ్సిడీ తొలగిస్తామన్నారు.మంచిదే. ఇదేరీతిలో ఒక కుటుంబంలో ఒకరికే రిజర్వేషన్ ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారు మహాశయా! ఓట్లకోసం ఎంతకైనా అన్ని పార్టీలు వెంపర్లాడుతున్నట్లుగానే మీరు దానికి దాసోహమైపోయారా? జగద్గురువులు శంకరాచార్యులు జీవించింది అతికొద్దికాలమేగదా, ఆయన ఆస్థికత్వం,హిందుత్వం నిలిపేందుకు ఎంతటి కృషిచేశారో మీకు తెలుసుకదా! అలాగే ఎందరో మహనీయులు ఈ భారతదేశంలో వున్నారు. వారిని మీరు ఎందుకు ఆదర్శంగా తీసుకోలేకపోతున్నారు. ఎన్ని ఏళ్ళు అధికారంలో వున్నారన్నది కాదు,సామాన్యుని హృదయాలలో వుండగలిగినప్పుడే ఆ పార్టీ ప్రజల్లో మనగలగుతున్నది. పార్లమెంటు సమావేశాల మిగతా సమయంలో మీరు విదేశాల పర్యటనలు జరుపుతున్నారు.కానీ ఇప్పటికి ఎన్నిదేశాలవారు మన దేశంలో పెట్టుబడులు పెట్టారు. విదేశాల్లో వున్న వారు భారతదేశం నాగరికత,సంస్కృతి సంప్రదాయాలను అభిమానిస్తారు.జహజవనరులు ఎక్కువన్న సంగతి అందరికీతెలిసిందే మార్కెట్ ఎక్కడ బాగుంటే అక్కడికే పరిశ్రమలు కదా మహాశయా! మిగతా మూడేళ్ళలోనైనా సామాన్యుడి వెన్ను తట్టేందుకు ప్రయత్నించండి .

మిగతా ప్రక్కపేజీలో . .

7వ పేజీ తరువాయి . .

## ఇక చంద్రన్న పాలన . . .

ఇంతటి దౌర్భాగ్యంగా వుంటుందంటే ప్రజలు ఓట్లేసేవారే కాదు. కానీం ఏమిచేస్తాం. **గొర్రె కసాయి వాడినే నమ్ముతనున్నదన్న చందాన** వుంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల పరిస్థితి.ఎన్నికల వాగ్ధానాల్లో ఒక్కటీ సంపూర్తిగా నెరవేర్చిన దాఖలాలు లేవు.ఋణమాఫీ ప్రకటన ఎంతోమందిని ఆశగొల్పింది.20శాతం మందికి ఇప్పటికీ అమలు కాలేదు. ఈలోగా అప్పులబాధను తట్టుకోలేక వందలాది మంది మరణించారు.నిరుద్యోగులకు ఉపాధి కరువయ్యింది. ఉద్యోగంలేకపోతే ప్రకటించిన నిరుద్యోగ భృతి ఇప్పటికి లేదు. డ్వాక్రామహిళలకు ఋణమాఫీ అదీ అంతే. ఇక బ్రాహ్మణ కార్పోరేషన్‌కు రూ.500కోట్లు ఇస్తామన్నారు. ఒక ఏడాది రూ.25కోట్లు రెండోఏడాది 35కోట్లు వెరసి 60కోట్లు రెండేళ్ళకు విడుదలచేశారు. బి.సి.లను వెనుబడిన వారిగా ప్రకటించి,రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పారు ఇదీ చేయలేదు. ఒత్తిడి పెరగడంతో ఒక కమిటీని వేసి చేతులు దులుపుకున్నారు.

రైతన్నల నడ్డి విరిచేశావు కదా చంద్రన్నా! వారి భూములను బలవంతంగా లాక్కోని,మనభూముల్ని మన ఆశ్రియితుల భూముల్ని భద్రంగా ఉంచుకొని రైతుల్ని త్యాగం చేయమనడం మీకే సరిపోయింది.ఏడాదికి మూడు పంటలు పండించే భూములు ఈరోజు లాక్కుంటే భావి ఆంధ్రప్రజలు ఇప్పటికే కిలో బియ్యం రూ.40లకు కొనుక్కుంటుంటే ఇక భవిష్యత్తులో ఎంత ధర పెట్టికొనాలో చెప్పండి.మా దురదృష్టమో లేక మీ అదృష్టమో అతీవృష్టి,అనావృష్టితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మీకు కేంద్ర ఆడిట్‌లేని సహాయం మీకే ఉపయోగపడుతుంది కదా! పుష్కరాల్లో మీ పబ్లిసిటీ పిచ్చితో 29మంది బలయ్యారు.మళ్ళీ రానున్న కృష్ణా పుష్కరాల్లోనైనా తగు జాగ్రత్తలు తీసుకుంటారో లేదోనని ప్రజలు సంశయిస్తున్నారు.రాజధాని నిర్మాణంకోసం ఇచ్చిన నిధులు వాటికోసం ఖర్చుపెట్టక మీఇష్టానుసారం ఇతర పనులకు వినియోగిస్తే మనకు రాజధాని కేవలం ఈనాడు,ఆంధ్రజ్యోతి దినపత్రికల్లోనే చూడాల్సిందే తప్ప నిజంగా ఎక్కడ వుంటుంది మహాశయా! అంగన్‌వాడీవారు వారిజీతభత్యాల కోసం ఆందోళనచేస్తే వారిని ఇష్టమొచ్చినట్లు కొట్టిన వారిపై చర్యలు లేవుగానీ ఆందోళన చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం,ఉద్యోగాలు పీకుతాం అనడం మీకే చెల్లింది.5ఏళ్ల పదవీకాలంలో అపుడే రెండేళ్ళు అయిపోయాయి. ఇక మిగిలింది మూడేళ్ళే.ఇక మా బ్రతుకులు బాగుపడతాయంటారా?మహాశయా! లేకపోతే ప్రజలే మీకు బుద్ధిచెప్తారు.కాల్‌మనీ భయంకరమైన వ్యవహారం. దీనిలో మీ అనుచరగణం వుంటే వారిని అరెష్టుచేయకుండా ఆపార్టీవారు ఉన్నారు.ఈ పార్టీవారు ఉన్నారని ప్రకటించడం ఎంత సిగ్గుచేటు. కాల్ మనీ వ్యవహారాన్ని ప్రక్కకు మరల్చేందుకు మీరు వడ్డీవ్యాపారస్తులపై ఉక్కుపాదం మోపారు. పోలీసులు అత్యుత్సాహంతో రాష్ట్రంలో వడ్డీ వ్యాపారస్తులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మీరు ఋణమాఫీచేయక,కొత్త అప్పులూ ఇవ్వక,ధర్మవడ్డీతో వడ్డీ వ్యాపారం చేసేవారినుండి మాకు అప్పు దక్కకుండా చేస్తున్నారు. ఇది ఎంతవరకు ధర్మం. మీకు మనస్సాక్షి వుంటే ప్రశ్నించుకోండి. తహశిల్దార్ వనజాక్షిని కొట్టిన శాసనసభ్యునిపై చర్యలేదు.పైగా ఆమెనే దండించడం.నారాయణకళాశాలలో మరణించిన దానిపై మీ స్పంధన,చర్యలేదు.రిషికేశ్వరి పరిస్థితి అంతే. ఇలా అయితే మీకు మంచిపేరు ఎలా వస్తుంది. ప్రజలకు రెండేళ్ళలోనే నమ్మకం పోయేలా చేస్తున్నారు మహాశయా.ఇకనైనా మీ చర్యలను ఒక్కసారిగా ఆత్మాలోకనం చేసుకోండి.అప్పటికీ మీకిదే మంచిదని తోస్తే అలాగే మసలుకోండి. అయితే ఒక ఆంధ్రరాష్ట్రంలో మీకుగానీ,మీ పార్టీకి గానీ నూకలు చెల్లినట్లే మహాశయా!

---



## సెహభాష్ కే.సి.ఆర్

కే.సి.ఆర్ ఋణమాఫీ విషయంలో బాగా చెడ్డపేరువచ్చినా ఆతర్వాత మంచిపేరు తెచ్చుకొనేందుకు ఎంతకష్టనష్టానికైనా వెనుకాడక పనిచేస్తున్నారనే చెప్పాలి. దుందుడుకు నిర్ణయాలనుకూడా వెనుకకు తీసుకోవడం ఆయన నేర్పరితనం కనపడుతుంది.చీఫ్‌లిక్కర్ వ్యవహారం. అమరావతి శంకుస్థాపనకు ఆంధ్రాకు రావడం ఇలాంటివి. పేదలకు డబుల్‌బెడ్ రూముల కట్టించి వారికివ్వడం నిజంగా దేశంలోనే గొప్ప ఖ్యాతి తెచ్చిపెట్టింది.నిరంతర విద్యుత్ ఇవ్వడం మరోసాహసం.లోకకళ్యాణం కొరకు రూ.5కోట్లతో భక్తిశ్రద్ధలతో అయుత చండీ జరపడం దేశంలోనే గొప్ప ఘటన.



# శ్రోత యజ్ఞములు

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ తెలకపల్లి విశ్వనాథశర్మ,యం.ఏ.,హైదరాబాద్.
ఫోన్: 040-24033326.సెల్: 9494872432.



***శ్లో॥ యజ్ఞార్థాత్ కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబంధన: యజ్ఞశిష్ట సినస్సన్తో ముచ్యన్తే సర్వకిల్బిషై:***
***సహ యజ్ఞా: ప్రజా: సృష్ట్వా పురోవాచ ప్రజాపతి: ॥(భగవద్గీత)***

అనగా వేదములలో శ్రౌతయజ్ఞములు కోకొల్లలుగా ఉన్నవి. ఆ శ్రౌతకర్మలు మాత్రమే మనలను భవసాగరములో బంధించవు(కట్టిపడవేయవు) తక్కిన ఏకర్మ చేసిననూ ఏదో ఒక బంధము మన జీవాత్మునిలో చేరుచుండును. ఆ బంధములు అన్నియూ పోయిన తర్వాతనే మోక్షము. అపుడే జన్మ రాహిత్యము. యజ్ఞము చేసిన తరువాత మిగిలిన హవిస్సును భుజించినవాడు అన్ని పాపములనుండియు విడువడును.


పూర్వము ఆదిలేని సృష్ట్యాదిలో ప్రజాపతి(బ్రహ్మ) ప్రజలందరిని సృష్టించినపుడే యజ్ఞములను కూడ సృజించెను. వీటి వలన మీ ఇహలోక కామనలన్నియు పరలోక కామనలన్నియు నెరవేర్చుకొనుడు.

ఇటువంటి యజ్ఞములు చేయుటకు కావలసిన పవిత్రార్హత మనమందరము సమిష్టిగా కోల్పోయాము. దాదాపు లక్షకు ఒకరు కూడా ఈ యజ్ఞములు చేయటానికి కావలసినంత పవిత్రార్హత లేదేమో. యజ్ఞములు చేయువారు ఉదయము, సాయంకాలము గార్హపత్యాగ్నిని సేవించుచూ అగ్నిగృహములోనే ఉండవలయును. ఇది నిత్యము. మరి యజ్ఞము చేయగా మిగిలిన పదార్ధములను ఎట్లు తినవలెను? యజ్ఞములు లేవు కదా. అందుకు పెద్దలు ఒక సూక్ష్మ యజ్ఞమును కనిపెట్టిరి. దానికే **ప్రాణాగ్నిహోత్రము** అని పేరు. వేద మతానుయాయులకు భోజనము అనగా వివిధములైన నంజుళ్ళతో కడుపు నింపుకొనుట కాదు. అన్నమునకు పరిషేచనము చేసి, యజ్ఞములో కూడా పరిషేచనము చేసి **ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణే స్వాహా,** (ఇదియే పూర్ణాహుతి) దీనికే ప్రాణాగ్ని హోత్రము అని పేరు.

***"సాయంప్రాతర్ద్విజాతీనాం భోజనం శ్రుతిచోదితం। నాంతరా భోజనం కుర్యాత్ అగ్ని హోత్ర సమోవిధి: ॥ "***


అని పెద్దలు నిర్ణయించిరి. కాబట్టి యజ్ఞోపవీతదారులారా ఇట్లు సమంత్రకముగా అన్నమును ప్రోక్షించి దానిని పవిత్రము చేసి పరిషేచనము చేసి ప్రాణాగ్ని హోత్రములు చేయవలెను. ఇట్లు అగ్ని హోత్రముల వలె రెండు పర్యాయములే చేయవలెను. మధ్యలో తిరుగుతు నిలబడుతు మాట్లాడుతు చొక్కాలు, బూట్లు విప్పకుండా తిరుగుతు కడుపులో వేసిన ఆహారము వలన మన శరీరమునకు, మనస్సునకును తద్వారా ధర్మమునకును కాలుష్యము ఏర్పడి దుర్బుద్ధులు పుట్టును. ***"ఆహార శుద్ధౌ సత్వ శుద్ధి"***

## ఆదివాసీల ఆత్మ బంధువు డా.బ్రహ్మదేవ్‌శర్మ కన్నుమూత



ఆదివాసీల ఆత్మ బంధువు, గాంధేయవాది, విద్యావేత్త డా.బ్రహ్మదేశ్ శర్మ (86) ఇటీవల మధ్యప్రదేశ్‌లో గ్వాలియర్‌లోని తన నివాసంలో కన్ను మూశారు. వృత్తి జీవితం తొలినాళ్లలోనే బస్తర్ జిల్లా కలెక్టర్‌గా ఆదివాసీల సమస్యల్ని పరిష్కరించారు. ఎస్సీ, ఎస్టీ కమీషనర్‌గా ఆయన పనిచేశారు. షిల్లాంగ్ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు నిర్వహించారు. భారత్‌జన్ ఆందోళన్‌ను స్థాపించి గిరిజన గ్రామసభలకి చట్ట బద్దత కల్పించడం కోసం **'మా ఊళ్ళో మారాజ్యం'** అంటూ దేశవ్యాప్తంగా పర్యటించారు. పీసా చట్టాన్ని తేవడంలో శర్మ కీలక పాత్ర పోషించారు. 2012లో చత్తీష్‌గడ్ జిల్లా కలెక్టర్ అలెక్స్ పాల్ మీనన్‌ను మావోయిస్టులు అపహరించినపుడు .. ఆయన్ను విడిపించడానికి మధ్యవర్తిత్వం వహించారు. ఆదివాసీలు, రైతుకూలీల కోసం ఆయన ఎంతగానో పాటు పడ్డారని, వారికోసం ఉద్యమాలను పురోగమింప చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీల సంఘం అధ్యక్షురాలు ఎస్.ఝాన్సీ ఒక ప్రకటనలో తెలిపారు.

### నేపాల్ జాతీయ జంతువుగా ఆవు



కఠ్మాండు: గోమాతను పవిత్రముగా భావించే నేపాల్‌లో ఆవును జాతీయ జంతువుగా ప్రకటించారు. డిసెంబరు1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త రాజ్యాంగ ములో ఈ విషయాన్ని పొందు పరిచారు. ఖడ్గమృగాన్ని జాతీయ జంతువుగా పరిగణించాలని ప్రతిపాదనలు వచ్చినప్పటికీ చివరికి ఆవును ఎంపిక చేశారు. దీంతో దానికి రాజ్యాంగ రక్షణ కల్పించినట్లయింది. దేశములో గోవధను నిషేధించారు. ఈ అంశం రాజ్యాంగములో లేనప్పటికీ చివరగా చేర్చారు.

### ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:.........................................................................

ఊరు:.........................................................................

మీప్రశ్న:....................................................................

.................................................................................

.................................................................................

పంపినవారి సంతకము.



# ప్రస్తుత సమాజంలో బ్రాహ్మణుల దయనీయ స్థితి.

***ఆంధ్రప్రదేశ్ లోని బ్రాహ్మణుల స్థితి గతులపై అధ్యయనం చేసిన ఒక సంస్థ పలు ఆసక్తి కరమైన నిజాలను***

**1)** రాష్ట్రంలోని దాదాపు పురోహితులంతా దారిద్ర్యరేఖకు దిగువన వున్నవారేనట. సుమారు 55 శాతం మంది బ్రాహ్మణులు జాతీయ సగటు వ్యక్తిగత ఆదాయం కంటే తక్కువగా, దారిద్ర్యరేఖకు దిగువగా జీవనం సాగిస్తున్నారు.

**2)** అనాదిగా ఆచారంగా వస్తున్న వారి విషయం కాని, పిలకజుట్టు కాని, ఆచార వ్యవహారాలు కాని, బ్రాహ్మణులను హేళనకు గురిచేస్తున్నాయని అధ్యయనంలో తేలింది.

**3)** రిజర్వేషన్లు, దిగజారుతున్న ఆర్థిక స్థోమత, వారిని లౌకిక ఉద్యోగాలకు దూరం చేసింది. పాఠశాలలో, కళాశాలలో చదువుకునే బ్రాహ్మణుల సంఖ్య దిన-దినం తగ్గిపోతున్నది.

**4)** 5-18 సంవత్సరాల వయసున్న బ్రాహ్మణ బాల-బాలికల్లో సుమారు 44శాతం మంది ప్రాథమిక స్థాయిలో, మరో 36శాతం మంది హయ్యర్ సెకండరీ స్థాయిలో పాఠశాల విద్యకు స్వస్తి చెబుతున్నారు.

**5)** బ్రాహ్మణేతరుల ఆదాయంతో పోల్చి చూస్తే, నూటికి 90 శాతం మంది ఆదాయం చాలా తక్కువ.అనాథబ్రాహ్మణులశాతం అఖిల భారత సాధారణ కేటగిరీ సగటు కంటే చాలా ఎక్కువ.

**6)** కడు బీదరికంలో అల్లాడిపోతున్న పలువురు బ్రాహ్మణులు, పల్లెలనుంచి పట్టణాలకు వలసపోయి చేతికందిన పని తీసుకుంటున్నారు.

**7)** మొదట్లో చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడవచ్చని భావించారు. న్యాయవాదవృత్తిలోనో, వైద్యవృత్తిలోనో చేరదామని కలలు కన్నారు. అదీ అందని ద్రాక్ష అయ్యింది. రిజర్వేషన్ల మూలాన వీరికి ప్రభుత్వ విద్య అందక,ప్రవేట్ విద్యభ్యసించే ఆర్థికస్థోమతలేక ఉద్యోగాలు దొరక కుండా పోయాయి.

**8)** ప్రయివేటుగా ఏమైనా చేద్దామంటే ఆర్థిక స్థోమత అడ్డొచ్చింది. చివరకు గృహసంభందమైన చాకిరీ చేసే వివిధ వృత్తుల్లో స్థిరపడి పోవాల్సి వచ్చింది.


**9)** బ్రాహ్మణులలో నిరుద్యోగ శాతం దాదాపు 75 మేరకు చేరుకుంది. ఆమధ్యన అమెరికా దేశానికి చెందిన **వాల్ స్ట్రీట్ జర్నల్,** బ్రాహ్మణులకు సంభందించి ఒక ఆసక్తి కరమైరన కథనాన్ని ప్రచురించింది.

**10)** ఒక నాడు ప్రత్యేక హక్కులు కల వర్గంగా భావించబడిన బ్రాహ్మణులు, భారత ప్రభుత్వ రిజర్వేషన్ చట్టాలు మూలంగా,కనీ వినీ ఎరుగని కష్టాలు ఎదుర్కొనవలసి వచ్చిందని జరర్ల్ పేర్కొంది.

**11)** జాతీయ ఆర్థిక జీవన స్రవంతిలో బ్రాహ్మణుల భాగస్వామ్యం లేకుండా పోతుందని కూడా రాసింది. ఒక నాడు ఇండియన్ సివిల్ సర్వీసులలోను, ఆ తరువాత ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులలోను, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల అధికార స్వామ్యంలోని కీలకమైన స్తానాల్లో వున్న బ్రాహ్మణులను, రిజర్వేషన్లు వాటికి దూరం చేశాయని కూడా జర్నల్ రాసింది. చివరకు రైల్వే కూలీలుగా, రిక్షా కార్మికులుగా, సులభ కాంప్లెక్స్‌ల నిర్వాహకులుగా కూడా పని చేస్తున్నారు పలువురు బ్రాహ్మణులు. ఎప్పుడో,వేల ఏళ్ళ క్రితం, అప్పటి బ్రాహ్మణులు ఏదో చేశారన్న నెపంతో, ఈ తరం బ్రాహ్మణులను ఇలా ఇబ్బందులకు గురి చేయటం భావ్యమా? దోపిడీ చేసిన వారు, గురైనవారు అంతరించి పోయారు. ఇప్పుడున్నది సమ సమాజం. అందరూ భారత రాజ్యాంగం క్రింద సమాన హక్కులు కలవారే అంటున్నాం. అలాంటపుడు, సమాజంలోని ఒక వర్గం వారిని బ్రాహ్మణులన్న కారణంగా చిన్న చూపు చూడటం సమంజసమా? ప్రత్యేక హక్కులు కావాలని వారనడం లేదు. అడగడమూ లేదు. తమనూ అందరితో సమానంగా చూడమనే అంటున్నారు. ఆర్థికంగా చితికి పోయిన తాము కూడా వెనుక బడిన వర్గాల వారిమే అని అంటున్నారు. అందరితో పాటు వారినీ సమానంగా చూడటం సమాజ కర్తవ్యం.(ఆంధ్రభూమి దినపత్రిక సౌజన్యంతో)

ఈ పై అమెరికాలోని **వాల్ స్ట్రీట్ జర్నల్ జరిపిన సర్వే.**ఇందులోని అనేక అంశాలలో బ్రాహ్మణుల స్థితి గతులను వివరించిన దాంట్లో 98శాతం నిజమే. అయితే కొందరు బ్రాహ్మణులు ఇంత నీచంగా మేము లేము అని విమర్శలు గుప్పించారు. స్థితిపరులు ఈ సర్వే నిజం కాకపోవచ్చని భావించవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లోని బ్రాహ్మణీకం స్థితిగతులు ఈ సర్వే అద్దంపడుతుంది.బ్రాహ్మణులంటే ప్రభుత్వానికి,ప్రభుత్వ పాలకులైన ప్రజాప్రతినిధులకు చులకన అయ్యింది. మేథాసంపత్తికి ఇప్పటికీ బ్రాహ్మణుల సహాయం ఎందరెందరో బ్రాహ్మణేతరులైన ప్రజాప్రతినిధులు పొందుతున్నారు. అయినా వారిపై తగు జాలి,శ్రద్ధా కనపర్చలేకపోవడం శోచనీయం. రిజర్వేషన్ విధానం వల్ల మేధస్సుకు ప్రోత్సాహం లేక వారు కనుమరుగుఅవుతున్నారు. కులపరంగా రిజర్వేషన్లకు ప్రభుత్వాలు స్వస్థిచెప్పి,ఆర్థికపరంగా వెనుకబడిన ప్రతివారికీ చేయూత నిచ్చేలా ప్రభుత్వం,ప్రభుత్వ పాలకులు ధైర్యంగా ముందుకు సాగాలి.అపుడే బ్రాహ్మణ స్థితి గతులు మారిపోతాయి. సమసమాజం ఏర్పడుతుంది. ప్రజలందరూ సుఖసంతోషాలతో మన గలుగుతారు.-**ఓరుగంటి మల్లిక్,సంపాదకులు**



# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

గత సంచిక తరువాయి

6.**వజ్రము (శుక్రుడు)** :మిక్కిలి తెల్లగా వుండును. బ్రహ్మ, క్షత్రియ, వైశ్య అను మూడుజాతులు లోపల కోణాలు కనబడును.అంటు వ్యాధులు దరిజేరవు. ధనము, తేజస్సు కల్గును. గృహకలహాలు పోవును. స్త్రీ వశీకరణము.ధైర్యము, శక్తి కల్గును. స్త్రీవశీకరణము, వివాహ యోగ్యతకు, కళత్రసుఖము కొరకు వజ్రముపయోగింతురు. మూత్ర రోగము, మేహరోగం అంతరించును. కళాజీవులకు మేలు చేయును. సుఖరోగాలు, వీర్యనష్టం, ఋతుదోషం వ్యాధులంతరించును. విరోధ భావం లేకుండ స్నేహభావం కల్గించును. సంపదలను, సౌకర్యాలను సమకూరుస్తుంది.

7.**వైఢూర్యం (కేతువు)** :పిల్లి కన్ను మాదిరిగా కనిపించును. మధ్యలో రేఖను సూర్యకాంతిలో కదిపిచూస్తే తెల్లటి వెండి రేఖకనుబడుతుంది. జ్యోతిషం, మంత్రశాస్త్రం అభ్యసించేవారికి మేలుచేస్తుంది. జరుగబోవు విషయాలు ముందుగా స్ఫూరిస్తాయి.రానున్న రోగలక్షణాలు ముందుగా తెలుస్తాయి. జ్వరం వస్తే రంగు మారుతుంది. చేతబడి, మంత్రతంత్ర ప్రయోగాలు, భూతపిశాచపీడలు, విషప్రయోగం మొదలగు బాధలు నివారణగును. ఉత్సాహం, ధనలాభం,శత్రుజయం కల్గును. దుష్టగ్రహ బాధనివారణ, విజ్ఞానం, యోచన, దైవచింతన, విషజంతుబాధ, కార్యసిద్ధి,తీర్థయాత్రలు, అదృష్టం కల్గుటకు, చోరాగ్ని బాధలు తొలగుటకు, మోక్షచింతనకు దీనిని ధరించాలి.చర్మవ్యాధులు, కలరా, స్ఫోటకము దరిజేరవు. జీవన సౌఖ్యమునకు మేలుచేయును.

8.**నీలం (శని)** :నెమలి కంఠం రంగు. శని బాధలు తొలగును. ధనము,గౌరవము,పలుకుబడి పెంపొందును. అపమృత్యుభయ ముండదు. మానసిక వ్యాధులు, కీళ్ల నొప్పులు, మూత్రపిండముల వ్యాధులు, బట్టతల,పక్షవాతం,పైత్యదోషం,దృష్టిదోషాలు నివారణగును. దారిద్ర్యం, దొంగలబాధలుండవు. మానసిక ప్రశాంతి కల్గును. ఆరోగ్యం, సంపద కల్గును.

9.**పగడం (ప్రవాళం) (కుజుడు)**: దొండపండు రంగు లేక చిలుకముక్కు రంగు. దుష్ట గ్రహబాధలు తొలగి కార్యజయముకల్గును. ఋణ విముక్తి ధైర్యము,అధికారము, మాటచలాయింపు కల్గును. అస్త్ర శస్త్రాలు వాడేవారు,రక్షణ భద్రతశాఖలో వుండువారు,ఆపదల నివారణకు దీనిని వాడాలి. ధైర్య సాహసాలకు, వివాదాల పరిష్కారానికి ఉపయోగించాలి. రక్తశుద్ధి, శిరోవ్యాధి, కురుపులు, వ్రణాలు, మూల వ్యాధి, జఠరరోగాలకు,పచ్చకామెర్ల నివారణకు,మధుమేహవ్యాధులకు పగడం ధరించాలి.

773.ఆగ్నేయ, వాయువ్య, నైరుతి దిశలలో సింహద్వారం పెట్టరాదు. సింహ ద్వారానికి ఎదురుగా రాజవీధి, గోతులు, బురద, జలప్రవాహం, రావిచెట్టు, స్థంభం, దేవాలయం మొదలైన వుండరాదు. ఇంటికి 200 మీటర్ల లోపుగా దేవాలయములుండుట మంచిది కాదు.

774.వివాహమైన సంవత్సరంలో గృహారంభము చేయరాదు. భార్య గర్భిణి అయిన 5 నెలలు దాటిన గృహనిర్మాణం, గృహప్రవేశం చేయరాదు.

775.గృహావరణలో పగలు సూర్యకాంతి, రాత్రిపూట వెన్నెల ప్రసవించకపోతే రోగపీడితులవుతారు.

776.గృహమధ్యభాగమందు, దక్షిణ భాగమందు, ఈశాన్యమందును, ఆగ్నేయం, నైఋతియందు తేనెపట్లుగాని, పుట్టలుగాని, మొండి చేతులుగాని కలుగరాదు. అటులున్న శాస్త్రోక్తవిధిగా శాంతి చేసుకోవలెను.

77.**ఋణవిమోచన నృసింహస్తోత్రమ్** :

దేవతాకార్య సిధ్యర్థం సబా స్థంభ సముద్భవం
శ్రీనృసింహం మహావీరం నమామి ఋణముక్తయే ॥
లక్ష్మ్యాలింగిత ఆవమాంగం భక్తానాం వరదాయకం
శ్రీనృసింహం మహావీరం నమామి ఋణముక్తయే ॥
అంత్రమాలాధరం శంఖచక్రాబ్జాయుధ ధారిణం ॥శ్రీ॥
స్మరణాత్ సర్వపాపఘ్నం కద్రూజ విషనాశనం ॥శ్రీ॥
సింహనాదేన మహతా దిగ్ధంతి భయనాశనమ్ ॥శ్రీ॥
ప్రహ్లాదవరదం శ్రీ శం దైత్యేశ్వర విదారిణం ॥శ్రీ॥
క్రూరగ్రహై: పీడడితానాం భక్తానామభయప్రదం ॥శ్రీ॥
వేదవేదాంత యజ్ఞేశం బ్రహ్మ రుద్రాది వందితం ॥శ్రీ॥
య ఇదం పఠతే నిత్యం ఋణ మోచన సంజ్ఞితం
అనృణీ జాయతే సత్యోధనం శీఘ్రమవాప్నుయాత్ ॥

778.రుద్ర గాయత్రి : ఓమ్ అఘోరేభ్యో ధ ఘోరేభ్యో ఘోరఘోరతరేభ్య: ।
సర్వేభ్యస్సర్వ సర్వేభ్యో నమస్తే స్తు రుద్రరూపేభ్య: ।
సర్వవిఘ్నా పదాం నివారయస్వాహా ।
యత్రయోగీశ్వర: కృష్ణో యత్ర పార్థో ధనుర్ధర: ।
తత్ర శ్రీర్విజయో భూతీ ధృవానీతిర్మ తిర్మమ ।
తిథిర్విష్ణు స్తథావారో నక్షత్రం విష్ణురేవచ।
యోగశ్చ కరణం చైవ సర్వం విష్ణు మయంజగత్ ॥


మిగతా ప్రక్క పేజీలో . . .







వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం

# అధ్యాత్మ రామాయణం



-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్రసంపాదకులు.

## "అరణ్యకాండము"



**రా**ముడు ఏకాంతముగా కూర్చుండుట జూచి - లక్ష్మణుడు ప్రశాంత చిత్తముతో '**అగ్రజా, నీవు భక్తి వైరాగ్య ములతో కూడుకున్న విజ్ఞాన యుక్త జ్ఞానమును ఉపదేశిం పుము. ఈ లోకమున మీకన్న ఉపదేశించువారెవ్వరునూ లేరు. అందులకే అడుగుచుంటిని**' అను వినయముతో విషయాసక్తుడై అడగంగనే - 'లక్ష్మణా నేను గుహ్యాతి గుహ్యమైన పరమ రహస్యము చెప్పుచున్నాను, ఇది తెలుసుకున్న మానవుడు ద్వైదీభావ జనితమైన సంసార భ్రమనుండి ముక్తి నొందగలడు. తొలుత మాయా స్వరూపమును వివరించెద నాలకింపుము. పిమ్మట జ్ఞాన సాధనము, విజ్ఞాన సహితమగు జ్ఞానమును వివరించెదను. పరమాత్మ స్వరూపమును వివరించెదను. శరీరాదులగు అనాత్మ పదార్థములయుండు అత్మబుద్దేసే **మాయ** అందరు. అద్దానివలెనే ఈ సంసార ఝంజాటనము కల్పితమైనది. మాయకు తొల్తగా రెండు రూపములున్నవని నిశ్చయించిరి. మొదటిది విక్షేపము, రెండవది ఆవర ణము. విక్షేపశక్తియే మహాతత్త్వము మొదలు బ్రహ్మపర్యంతముగా సమస్తకలుగదు. విశ్వమునూ స్థూల సూక్ష్మ బేధములతో కల్పించుచున్నవి. రెండవది అయిన ఆవరణశక్తి సమస్త జ్ఞానమునూ ఆవరించియుండును. మాన వులు ఎల్లవేళలా వినుచున్నది, చూచుచున్నది, స్మరించుచున్నదియు అంతయు స్వప్నమువలె అసత్యమైనది. శరీరమే ఈ సంసార రూపవృక్ష మునకు ధృడమైన మూలము. తత్కారణంగానే పుత్ర కళత్రాది బంధము కలుగుచున్నది. కానిచో ఆత్మకు వీరితో ఏవి సంబంధమున్నది?

అయిదు స్థూల భూతములు. అహంకారము, బుద్ధి దశేంద్రియ ములు, దేహాభిమానము, మనసు, మూల ప్రకృతి యనువాని సమూ హమే క్షేత్రమందురు. దీనినే శరీరం అని కూడా చెప్పుదురు. పరమాత్మ రూపుడగు జీవుడు వీటన్నిటికన్నా వేరైనావాడు. ఆ జీవుని గుర్తించుటకు కొన్ని కారణములు చెప్పుచున్నాను శ్రద్ధతో ఆలకింపుము.

జీవుడు, పరమాత్మ యనువని పర్యాయపదములు. నిజానికి రెండూ ఒక్కటే. కావున వానియందు భేద బుద్ధి ఉండరాదు. దంభం, హంస మొదలైనవి వదిలి వేయవలెను.

సర్వత్ర ఋజుభావము కలిగి ఉండుట, మనోవాక్కాయ కర్మలచేత అనన్యమగు భక్తితో సద్గురువుని సేవించుట, సత్కర్మల యందు దృష్టి నిలుపుట, బాహ్యాంతర శుచి కలిగియుండుట, త్రికరణ శుద్ధిగ సంయమనం పాటించుట, అహంకారము తొలగించుకొనుట, జన్మ మృత్యు జరాదుల గూర్చి ఆలోచనం, స్త్రీ పుత్ర ధనాధికములందు ఆసక్తి అనురక్తి లేకుండుట, ఇష్ట అనిష్టములు సంభవించినపుడు చిత్తమును సమముగా ఉంచుట, సర్వాత్ముడనైన నాయందు అనన్య బుద్ధి కలిగి యుండుట, ఏకాంత పవిత్ర ప్రదేశమునందు ప్రశాంత చిత్తుడై ఉం డుట, సాంసారికులతో ఉదాసీనముగ ఉండుట, ఆత్మజ్ఞానమునకై కృషి చేయుట, వేదాంతార్థము పై శ్రద్ధ వహిస్తూండేటువంటి సాధనముల కారణంగా జ్ఞానప్రాప్తి కలుగును. ఇందుకు వ్యతిరిక్త ఆచరణము వలన అజ్ఞానము కలుగును.

బుద్ధి ప్రాణ, మనో, శరీర అహంకార ముల కన్నా విలక్షణమై, నిత్యమై, శుద్ధమై, సత్యమై, బుద్ధమై, చేతనమైన ఆత్మను నేనే అని నిశ్చయించ కలుగునదే జ్ఞానము. దీని ప్రత్యక్ష్యానుభవమునే జ్ఞానమందరు. సర్వత్ర పూర్ణమై చిదానంద స్వరూపమై , అవ్యయమై, బుద్ధ్యధికములైన ఉపాదులు లేనివై, పరిమాణ రహితమై ఉండెవి తత్వము, ఆత్మ! తన ప్రకాశముచేత అది దేహాదులను ప్రకాశింప చేయు ను. ఇవి స్వయముగ ఆవరణ రహితము. ఎపుడు శాస్త్ర ఉపదేశమున గానీ,ఆచార్య ఉపదేశమున గానీ, జీవ పరమా త్మల ఏకత్వ జ్ఞానము కలుగునో, అపుడు మూలభూతమైన అవిద్య తన కార్యములతో ఇంద్రియ సమేతముగా పరమాత్మ నందు లీనమై పోవును. అవిద్యలమయమగుటయే మోక్షము

లక్ష్మణా! జ్ఞాన విజ్ఞాన వైరాగ్యములతోడ పరమాత్మ రూపమగు నామోక్ష స్వరూపమును నీకు నేను వినిపించి యున్నాను. కానీ, నా భక్తి యందు విముక్తులైన వారికిది అత్యంత దుర్లభము, ఇది నా అభిమతము. జనులకు కన్నులు న్ననూ రాత్రులందు దొంగ జాడలను గానీ, వస్తువుల్ను గానీ చూడలేరు కదా! దీపమున్నట్లయిన చూడగలరు. అదే విధ ముగ నాయందు అనన్య భక్తికల వారికి ఆత్మసాక్షాత్కా రము సులభముగ కలుగును. అయినా వినుము- నాయందు భక్తి కలుగుటకు కొన్ని ఉపాయములు చెప్పుచున్నాను.

నా భక్తులతో స్నేహం చేయుట, ఏకాదశాది వ్రత ము అచరించుట, నా పర్వదినములను పాటించుట, వీటి యందు ప్రేమ కలిగి యుండుట, నా పూజలందు ఆసక్తి కలిగియుండుట- ఇవ్విధముగ క్రియలతో ఎవరు నిరంతర ము మనసును లగ్నపరచి యుందురో, వారికి నాయందు తప్పక ఏకాంత భక్తి తప్పక కలుగును. చెప్పుటకింకేమి కల దు. నాయందు పరిపూర్ణ భక్తి కలిగినవారికి జ్ఞాన వైరాగ్యము లు శీఘ్రముగ లభించును. అద్దానివలన వారు మోక్షము పొందుదురు. లక్ష్మణా! నీ ప్రశ్నానుసారమగు రహస్యమును సంపూర్ణముగ నీకు వినిపించితిని. ఏ మానవుడు తన మనసు ను ఇందు లగ్నముచేసి యుండునో అతడు మోక్షమును పొందగలడు.


**మిగతా ప్రక్క పేజీలో . . .**

12వ పేజీ తరువాయి . . .

లక్ష్మణా! నాయందు భక్తిలేని వారికి చెప్పరాదు. నా భక్తులైన వారికే పిలిచి బోధించవలయును. ఏ పురుషుడు దీనిని శ్రద్ధా భక్తులతో ఆసక్తిగ చదువుచుండునో, అతండు అజ్ఞాన కతమున జన్యమైన అంధకారము తొలగించుకుని భక్తుడగును. నా సేవనందు అనురక్త చిత్తులు, నిర్మలహృదయులు, శాంతచిత్తులు, విమల జ్ఞానసంపన్నులు అగు నా పరమ భక్తులు యోగజనముల సాంగత్యము కలిగి, సర్వదా వాని దృష్టికి సమ్ముఖముననే నేను దర్శనమిచ్చు చుందును. ఇదికాక మరి ఏ మార్గము, ఏ ఉపాయము కారణముగనూ నా దర్శనము గానీ, మోక్షము గాని లభించదు. రాముడు ప్రవచించిన ఈ మోక్షమార్గము లక్ష్మణున్ని ప్రశాంతచిత్తుణ్ణి చేసినది. అతడు సంతుష్టుడైనాడు.

**శూర్పణఖ రాక- ముక్కుచెవులు కోయుట :** ఆ ఘోరాటవిని తిరుగాడే మహారాక్షసి శూర్పణఖ రఘురాముని పాదముద్రికల్ని చూచి, మోహితురాలై, ఆ అడుగుల బాటలో నడుస్తూ సీతారాముల ఆశ్రమము చేరెను. కామాసక్తురాలైన ఆ రాక్షసి అడుగులో అడుగు వేసుకుంటూ–శ్రీరామ ప్రాంగణమున సీతారాములు కూర్చుండుట జూచి –ఓయీ, నీ వెవ్వడవు, ఎచటనుంచి వచ్చిన వాడవు? నీ పేరేమి? జటావల్కములను ధరించి, ఈ ఆశ్రమమున నివశించుటకు కారణమేమి? ఈ ఘోరాటవి నందు నీవు సాధించగలిగినదేమి? అని అడుగుతూ –రాముని సమాధానము రాకముందే– **'నేను మహావీరుడగు రాక్షసరాజు రావణుని సోదరిని. కామరూపిణిని. రాక్షసిని. నా పేరు శూర్పణక. నేను నా సోదరుడగు ఖరునితో కూడి ఈ వనమందే నివశించుచున్నాను. రాజుచే ఈ వనమంతయూ నాకీయబడినది. నేను మునిజనులను భక్షించుచూ ఇచటనే నివశించుచున్నాను. నేను నీ విషయములను వినగోరుచున్నాను. నా వివరముల్ని నేను తెలిపితిని. కాన, నీ వివరములను తెలుపుము'**అనుచూ శూర్పణఖ తిరిగి ప్రశ్నించుటగని-**నేను రాముడను. అయోధ్యాపతి దశరథ మహారాజు కుమారుడను. యీ సుందరి నా భార్య సీత. జనక మహారాజు కుమార్తె. అతి సుందరుడైన అతడు నా చిన్నతమ్ముడు లక్ష్మణుడు'. అనుచు, భువన సుందరీ! నీ కేపని చేయవలనో తెలుపుము'**.అంటూ సాధు స్వభావుడైన రామచంద్రుడు బదులొసంగినాడు–

కామాతురాలగు శూర్పణఖ మహావేశముతో **'రామా'** నాతో కూడి రమ్ము, కొండ కోనలలోని రమ్యప్రదేశమున నాతో రమించుము. పద్మదళ నేత్రుడవగు నిన్ను కామాశక్తిగల నేను విడువజాలను'– అంటూ ఒక అడుగు ముందుకు వేసెను. రాముడు సంతోష వదనముతో **సుందరీ! కల్యాణియగు నా భార్య సీత నన్నెప్పుడూ వీడదు. సమీపము నందే వుండును. నీవీ సవతి పోరుతో ఎట్లు కామించగలవు. అత్యంత సుందరుడగు నాతమ్ముడు లక్ష్మణుడు వెలుపలనే యున్నాడు. అతను నీకు తగిన వాడు కాగలడు. అతనితో సంచరించుము'**అని రాముడనినవెంటనే ఒక్క అడుగులో లక్ష్మణుడ్ని సమీపించిన యా శూర్పణఖ వేగిర పడుతున్న కామావేశమున సుందరాంగా! లక్ష్మణా! నా భర్తవు కమ్ము. వెంటనే మనమూ వనమునకేగి సంగమించెదము గాక ' అని మీదకు రా బోయినది. – **ఓ**



**భామా ! నేను రాముడుకి దాసుడను. నన్ను పతిగా పొందిన నీవునూ దాసివయ్యెదవు, ఇంతకన్నా దుఃఖకరమేముండును? నీకు మేలగును. నీవతనికడకేయేగుము. అతడు రాజు -అఖిల జనులకు స్వామి!** అంటూ లక్ష్మణుడు తప్పించుకోగా –ఆ రాక్షసి మరలా రాముని కడకేగి, క్రోధావేశమున నుర్రూగుతూ – రామా! చపలచిత్తువోలె– నన్నేల ఇటూ అటూ తిప్పుచూ ఆటలాడుచున్నావు, ఇప్పుడే నీ ఎదుటనే నేను సీతను భక్షించెదను. అని వికటాట్టహాసము చేయుచూ సీత వైపునకు పరుగిడగా –రామచంద్రుడు సైగలు చేయటం లక్ష్మణుడు గ్రహించి కత్తి తీసుకొని శూర్పణఖ ముక్కూ, చెవులను కోసెను. అంతట రక్తము కారుతుండగా, శూర్పణఖ ఘోరమైన రంకెలు వేయుచూ వాయు వేగమున పరుగెత్తి పరుగెత్తి అన్న ఖరునివద్ద కేగి పర్వతములా కూలబడినది.

వాడు రౌద్రుడవుతూ –ఇది, ఏమి, ఈ వికృతరూపమేమి? నీకీ వికృతరూపము కల్గించినవాడెవడు, వాడు యముడంతటి వాడైననూ ఇప్పుడే వధించి వేసెదను. అని వీరోచిత వాక్యములు పలుకుతూ, శూర్పణఖ నుపశమింపచేయగా– **'అన్నా! దశరథమహారాజు కుమారుడు రాముడట. భార్య సీత, తమ్ముడు లక్ష్మణునితో దండకారణ్యమున గోదావరీ తీరమునందు నిర్భయము గావించు చున్నాడు. అతని ఆజ్ఞతోనే తమ్ముడు లక్ష్మణుడు నాకీ గతి కల్గించినాడు. నీవు వీరుడవైన ఆ శత్రువులిరువునీ చంపివేయుము. నేను ఇరువురి రక్తమునూ త్రాగెదను. లేదా దుర్మదులగు వారిరువురనూ నీవైనా చంపి తినుము. లేకున్న నేను ప్రాణములనిప్పుడే వదిలెదను.'** అని శూర్పణఖ ఆందోళనా కందితయై, ప్రతీకారేక్షతో పలుకగా, ఖరుడు తన పదునాలుగు వేల మంది రాక్షసులతో రామలక్ష్మణులపై రణము సలుపుటకు బయలుదేరుతూ, తనతో ఖరదూషణ త్రిశరులను ప్రేరేపిస్తూ, వివిధ ఆయుధములతో రాముడున్న ప్రదేశమునకు బయల్దేరెను.

రాముడీ కోలాహలము గని –లక్ష్మణా –గొప్ప దండు వస్తున్నట్లు కోలాహలము విన వస్తున్నది. నిశ్చయముగా వారితో గొప్పయుద్ధము జరుగగలదు. నీవు సీతను తీసుకొని గురి గుహలో నిలువుము. ఆ రాక్షసులందర్నీ నేనొక్కణ్ణే సంహరించగలను. ఈ విషయమున నీవేమీ సందేహించ వలదు'. అని చెప్పగా లక్ష్మణుడు జానకితో గూడి గిరి గుహను చేరెను.

మిగతా వచ్చే సంచికలో . . .

# నిరుద్యోగ బ్రాహ్మణ యువతకు నైపుణ్య శిక్షణ

రాష్ట్ర సమాఖ్య వార్తలు

ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ఎండీ చెంగవల్లి వెంకట్ : నిరుద్యోగ బ్రాహ్మణ యువతకు



మాట్లాడుతున్న చెంగవల్లి వెంకట్

ఉద్యోగ అర్హతల పెంపుదల కోసం రూ.1.50 కోట్లతో ద్రోణాచార్య పథకం పేరిట నైపుణ్య అభివృద్ధి శిక్షణ కల్పించాలని నిర్ణయించామని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ఎండీ చెంగవల్లి వెంకట్ అన్నారు. అఖిల భారత బ్రాహ్మణ సమాఖ్య, ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యల సంయుక్త ఆధ్వర్యంలో డిశంబరులో సింహాచలంలో జరిగిన బ్రాహ్మణ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ద్రోణాచార్య పథకంలో భాగంగా 800 మందికి శిక్షణ అందించేందుకు నిర్ణయించగా గడువు సమీపిస్తున్నా ఇప్పటివరకు కేవలం 100 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారన్నారు.సొంతంగా వ్యాపారాలు, సంస్థలు నెలకొల్పాలనుకున్న బ్రాహ్మణ నిరుద్యోగులకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించామన్నారు. ఆరోగ్య భీమా పథకం నిరుపేద వృద్ధులకోసం ఆవాస భవనాలు వర్తింపజేస్తామన్నారు. ఇవి కాకుండా పేద బ్రాహ్మణులకు రుణాలు అందించేందుకు రూ.20 కోట్లతో ఏపీ బ్రాహ్మణ సహకార పరపతి సంఘం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. అంతకు ముందు జరిగిన సమాఖ్య 32వ సర్వ సభ్య సమావేశంలో ప్రభుత్వం బ్రాహ్మణులకు విద్య, ఉపాధి అవకాశాల్లో 19శాతం రిజర్వేషన్లు కల్పించాలని తదితర పలు తీర్మాణాలు చేశారు. అఖిల భారత బ్రాహ్మణ సమాఖ్య జాతీయ కార్యదర్శి ఎం.ఎల్. ఎన్. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏపీ రాష్ట్ర ఆగమ సలహామండలి సభ్యులు, సింహాచలం ఆలయ విశ్రాంత ప్రధాన పురోహితులు మోర్తా సీతారామాచార్యులు, కామేశ్వరి పీఠాధిపతి యద్దనపూడి అయ్యన్న పంతులును సమాఖ్య తరుపున ఘనంగా సన్మానించారు.

## బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి !




మంత్రాలయం: బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలని రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బలరామకృష్ణమూర్తి అన్నారు.మంత్రాలయంలోని హెచ్.ఆర్.బీ. కళ్యాణమండపంలో జనవరి 3వతేదీన జరిగిన సభకు ఆయన అధ్యక్షత వహించారు."రాష్ట్ర బ్రాహ్మణ చైతన్య సదస్సు" ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా మహామక్షపాధాయ,రాష్ట్రపతి అవార్డు గ్రహీత రాజా ఎస్ గిరియా,బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి హాజరయ్యారు. బ్రాహ్మణులు రాజకీయంగాఆర్థికంగా వెనుబడివున్నారని వక్తలు వాపోయారు.రాఘవేంద్రమఠ మేనేజరు శ్రీనివాసరావు,బ్రాహ్మణ సంఘ నేతలు శివకృషంణ ప్రసాద్,యామిజాల రామనరసింహం,ఇసుకపల్లి రామేశ్వర ప్రసాద్,దత్తాత్రేయశర్మ,స్వయంనాకుల శ్రీనివాసులు,వుంట రమణరాజు,రఘునాధశర్మ రాఘవాచార్యులు,అపర్ణ మనోహర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

---

***సంగీతం మహత్తర శక్తి సాధనం***- రాష్ట్ర బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షులు జ్వాలాపురి శ్రీకాంత్‌శర్మ.

అనంతపురంలోనిత్యాగరాజ సంగీత సభాప్రాంగళంలోని మంగళంపల్లి బాల మురళీకృష్ణ ఆడిటోరియంలో ఇటీవల సంగీత విభావరి కార్యక్రమం జరిగింది.పుట్టపర్తి నారాయణాచార్యుల ముని మనుమరాలు శృతి అయయంగార్ కూచిపూడి నాట్యంతో గణపతికి భక్తి నీరాజనములు అర్పించారు.ముఖ్య అతిధిగా శ్రీకాంత్‌శర్మ,శ్రీవైష్ణవ సంఘం జిల్లా అధ్యక్షులు డి.వి.విజయకుమార్ హాజరయ్యారు. ప్రముఖ సంగీత విద్యాంసులు డి.బి.అశ్విన్ త్యాగరాజు శ్యామశాస్త్రి,పురంధర సంకీర్తనలు ఆలపించారు.

---



"***సీతా రాము కథాసుధ***" అరణ్య కాండ ముఖచిత్రాన్ని **మధుర గాయని ఎస్పీ శైలజ** అమితమైన రామ భక్తితో ఆవిష్కరించారు. ముఖచిత్రం ఎంతో ముచ్చటగా వచ్చిందని మెచ్చుకున్నారు. చిన్న వయసులోనే ఆధ్యాత్మిక చింతన అలవరుచుకోవటం, ఆ బాలగోపాలాన్ని అలరించే భాషలో శ్రీమద్రామయణాన్ని వ్రాయటం అభినందనీయమని.. దైవానుగ్రహమే ఇందుకు దోహదమని ఆమె ప్రశంసించారు. రామాయణంతో పాటు భారత భాగవతాలను కూడా అందరికీ అర్ధమయ్యేలా రాయాలని ఆమె సూచించారు. ఇవాల్టి సమాజానికి ఇటువంటి రచనల అవసరం చాలా ఉందన్నారు. ఎంతో ఆనందకరమూ, చిరస్మరణీయమూ అయిన ఈ కార్యక్రమంలో లక్ష్మి, లయన్ కలపటపు లక్ష్మిప్రసాద్, సన్నిదానం శాస్త్రి పాల్గొన్నారు.

# ఈ పుస్తకాల కోసం సంప్రదించండి!

శ్రీఓరుగంటి వేంకటరమణయ్య రచనలు:-

**మారికాపుర శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి చరిత్ర స్థలపురాణంతో..** రూ. 25/-

**పాణిగ్రహణం లేక దాంపత్యం**
అన్నిమతాల వివాహ సాంప్రదాయాలు,
హిందూ వివాహమంత్రాలు-వాటి వివరాలురూ. 25/

**శ్రీకాశీభట్ల సుబ్బరాయశర్మ రచనలు:-**

**ఓంకార విజ్ఞానము**
ఓంకారశక్తి వివరము రూ. 50/-

**పరకాయప్రవేశ విద్య**
మనిషి శరీరంలో పరకాయ ప్రవేశం ఎలా?రూ. 25/

**గీతా ప్రెస్‌వారి**
సంధ్యోపాసవిధి రూ. 25/-

**ఇతరములు:-**
ఆరోగ్యభాగ్యంకోసం హోమియోపతి
డా॥పరకాల రమణారావు రూ.30/

**యజుర్వేద సంధ్యావందనం పుస్తకం** రూ. 25/-

**యజుర్వేద సంధ్యావందన వి.సి.డి + సంధ్యావందన పుస్తకము** రూ. 130/-

ఈ పుస్తకాలు కావలసినవారు ఆ పుస్తకం వెలతో+ కొరియర్‌చార్జి రూ.30/- కలిపి పంపిన డి.టి.డి.సి.కొరియర్‌లో పంపగలం. ఇతర రాష్ట్రాల వారు మరియు గ్రామీణ ప్రాంతాల వారు పుస్తకం వెలతోపాటుఅదనంగా రూ.35/-లు పంపిన రిజిస్టర్ పార్శిల్ ద్వారా పంపగలము.

<u>వివరాలకు:-</u>

**యజ్ఞోపవీతం**
శివాలయం వీధి,
మార్కాపురం-523316,
ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.
సెల్: 9966250595/9440458966


## నేత్రదానం

*ఒక శిష్యుడు స్వామి పరిజ్ఞేయానంద గారిని ఈ ప్రశ్న వేశాడు. నేత్ర దానం చేసిన వారు మరు జన్మలో అంధులుగా జన్మిస్తారని కొంత మంది అంటున్నారు. ఇది ఎంత వరకు నిజం?*


**జవాబు:** మహాత్ములు ఏది ఆచరించి చూపించారో ఆ అడుగు జాడలను అనుసరించే మహోన్నత సంతతికి చెందిన వాళ్ళం మనం. ఇతరుల శ్రేయస్సుకోసం తమ జీవితాల్ని త్యాగం చేసిన ఎంతో మంది మహర్షులు, యోగులు, రాజులు, చివరకు సాధారణమైన మనుష్యులను సైతం మన దేశ చరిత్రలో చూడవచ్చు. అలాంటి త్యాగ పురుషుడే ధధీచి మహర్షి. వృత్రాసురుడు అనే రాక్షసుడి దురాగతాలను దేవతలు భరించ లేక అతన్ని సంహరించే మార్గం అడిగారు. అపుడు విష్ణువు ఒక మహా దాత యొక్క వెన్నెముకతో వజ్రాయుధాన్ని తయారు చేస్తే దానితో ఆ రాక్షసుణ్ణి సంహరింపవచ్చు అని చెప్పాడు. ధధీచి మహర్షిని యాచించమని సలహా యిచ్చాడు. దేవేంద్రుడు అడగగానే ధధీచి లోక శ్రేయస్సు కోసం తన దేహ త్యాగం చేశాడు. మహర్షి వెన్నెముక నుంచి విశ్వకర్మ వజ్రాయుధాన్ని తయారు చేశాడు. దానితో ఇంద్రుడు వృత్రాసురున్ని సంహరిస్తాడు. లోక శ్రేయస్సు కోసం శరీర అవయవాలను దానం చేయడం ఉన్నతమైన కార్యమేనని మన పూర్వీకులు ఆచరించి చూపించినారు. మరణించిన తరువాత మనతో వచ్చేది మన శరీరం కాదు. మనం చేసిన మంచి, చెడు కర్మలు మాత్రమే. మంచి చేస్తే మంచి జన్మ, చెడు చేస్తే చెడు జన్మ కలుగుతుంది. పుణ్య కర్మలు చేస్తే ఉత్తమ గతి కలుగుతుంది కానీ కళ్ళుదానం చేసినందువల్ల కళ్ళు లేకుండా పుడతారనేది నిజం కాదు. అది వ్యాపార దృష్టితో ధనం సంపాధించడానికి చేస్తే మాత్రం వారు మరు జన్మలో అంధులుగానే పుడతారు. మరణించిన తరువాత తమ శరీరావయవాలను ఇతరుల ప్రయోజనార్ధము దానం చేసిన వారు మరణం లోనూ జీవిస్తారు. ఇతరుల జీవితాల్లో వెలుగు నింపే వారు నిజంగా ధన్యులు.

## శివసంచార సమయం చూచి అభిషేకం చేయండి!

దీర్ఘవ్యాధుల వారు తమ వ్యాధులు పోవాలనీ, మిగతావారు కోరికల తోనూ, భక్తితోనూ, శివునికి రుద్రాభిషేకం చేయిస్తారు. ఇలా చెయ్యటం వల్ల మరణభయం పోతుందని పురాణ ఆధారము. రుద్రాభిషేకము చేయంచే వారు ఓముఖ్య విషయము గుర్తు పెట్టుకొని ఆపై అభిషేకము చేయించాలి. రుద్రాభిషేకమును శివసంచారమును తెలుసుకొని చేయించుకోవాలి. మహాశివుడు శుభస్థానములో వున్నపుడే లెక్కించుకొని రుద్రాభిషేకము చేయించుకోవాలి. **శివపూజ చేసే తిథిని 10తో హెచ్చవేస్తే అనగా "0" చేర్చి 7తో భాగిస్తే "1" వస్తే కైలాసమున, "2" వస్తే పార్వతీ దేవి వద్ద, "3" వస్తే వాహనుడై వున్నట్టు, "4" వస్తే కొలువు తీరినట్టు, "5" వస్తే నైవేద్యము స్వీకరిస్తున్నట్టు, "6" వస్తే ఆనంద నాట్యము చేస్తున్న సమయముగా "7" వస్తే శ్మశానమున ఉన్నట్టు తెలుసుకోవాలి.** ***<u>7-14 తిథులలో పూజ తగదు.</u>*** వివరంగా తెలుసుకొని అభిషేకము చేయించుకోవాలి.

(కనకదుర్గప్రభ సౌజన్యంతో)

# మూగబోతున్న వేదమంత్రం





**వేదాధ్యయనం చేస్తే *అయితే* లక్షలు లక్షలు...లేదంటే పూట కూడా గడవని దుస్థితి ... ఇదీ రాష్ట్రంలో దాదాపుగా 2 లక్షల మంది పురోహితుల జీవన పరిస్థితి. కాస్త లౌక్యం ఉన్నవారు వృత్తిలో నిలదొక్కుకుంటూంటే అదిలేని వారి అవస్థ వర్ణనాతీతం...**

**ఒకప్పుడు:–**ఆచార సంప్రదాయాలకు వారు చిరునామా. ఆనందంలోనైనా, బాధలోనైనా వారే ప్రజలకు కొండంత అండ. భక్తితో ప్రజలు ఇచ్చినది ఏదో తీసుకుని జీవనం సాగించేవారు. పవిత్ర మూర్తులైన వారు నడిచి వెళుతుంటే ఊరు ఊరంతా తలవంచి అభివాదం చేసేది.

**ఇప్పుడు:–** ప్రపంచమంతా ఆధునిక రాగం పాడుతుంటే ఈ చాదస్తం మాకెందుకనే ప్రశ్న పురోహితుల్లో మొదలైంది. ప్రజలు ఇచ్చిన దాంతో సర్దుకుంటే ఈ కాలంలో పూట గడవదంటూ పౌరోహిత్యం చేసేందుకు రేటు మాట్లాడే వరకు వచ్చింది. వారి వృత్తి మీదే వారికే గౌరవం లేకుండా పోయింది. దీంతో ప్రజల్లో కూడా పురోహితుల పట్ల గౌరవం తగ్గుతూ వస్తోంది.

మన ఇంట్లో శుభ కార్యమైనా, అశుభకార్యమైనా మొదట గుర్తుకువచ్చే వ్యక్తి పురోహితుడు. ఆచార సంప్రదాయాల విషయంలో ప్రజలకు కరదీపికగా ఉండే పురోహితులు లేని ఊరు పూర్వం ఉండేది కాదు. రాజుల కాలం నుంచి పురోహితునికి ఆస్థానంలో అగ్రతాంబూలమే దక్కింది. ఆదర్శంగా జీవించే వారి ఆలనాపాలనా ప్రజలే చూసుకునేవారు. కాలం మారింది. ఈ ఆధునిక కాలంలో వేరే వ్యక్తి గురించి ఆలోచించే తీరిక ఎవరికీ లేదు. ఈ ధోరణి పెరగడంతో పల్లెల్లో పురోహితులకు పూటగడవని పరిస్థితి ఏర్పడింది. భౌతిక మెరుగులకు ప్రాధ్యాన్యత పెరిగిపోతున్న ఈ కాలంలో శిఖ, పంచె...పైన ఉత్తరీయంతో కూడి ఆహార్యం, సంప్రదాయం జీవనం అనేవి అర్థంలేనివిగా మారిపోయాయి. దీంతో చాలా మంది పురోహితులు పట్టణాల బాట పట్టారు.

**అధ్యయనం నామమాత్రం:–** పౌరోహిత్యం చేసేందుకు వేదానికి అనుబంధంగా ఉండే స్మార్త విద్య నేర్చుకోవాల్సి ఉంటుంది. శుభాశుభ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అవసరమైన విద్యను అభ్యసించాలంటే కనీసం ఏడేళ్లు పడుతుంది. పూర్వకాలంలో మగపిల్లలు చిన్నతనంలో ఉపనయనం కాగానే వేదాధ్యయనం ప్రారంభించేవారు. అభ్యాసం పూర్తయ్యాక ఒక గ్రామాన్ని నమ్ముకొని, త్రికరణశుద్ధిగా పౌరోహిత్యం చేస్తూ గ్రామ సంక్షేమంతో పాటు ఆత్మవికాసానికి పాటుపడేవారు. ఈ రోజుల్లో పౌరోహిత్యం చేసేందుకు ఏడేళ్ల పాటు వేదవిద్యను అభ్యసించే ఓపిక చాలామందిలో లేకుండా పోయింది. మనం వేదం చదువుకున్నదీ లేనిదీ ఎవరికి తెలుస్తుందనే భావంతో కొద్దిపాటి మంత్రాలు నేర్చుకొని తంత్రంతో నడిపించేస్తున్నారు.

**వృత్తి వైచిత్రి!:–** పొట్ట చేత పట్టుకొని పట్టణాలు చేరిన పురోహితులకు అన్నీ అవస్థలే. అరకొర ఆదాయం, జానాబెత్తెడు అద్దె ఇళ్లలో జీవనం... వెరసి ఆచార సంప్రదాయాలకు నీళ్లొదలక తప్పని పరిస్థితి ఏర్పడింది. పట్టణాలకు వచ్చి కేవలం పురోహిత వృత్తి మీద లక్షలు, కోట్లు సంపాదించిన వారూ, పూట గడవక అడ్డా కూలీల మాదిరి ప్రధాన కూడళ్లలో ఆ రోజుకు ఏదైనా పని దొరుకుతుందా అని వేచి చూసేవారూ ఉండడం ఈ వృత్తి విచిత్రం.

**మొక్కుబడిగా ఆచారం... సంప్రదాయం:–** ఆధునిక కాలంలో ఆచార సంప్రదాయాలు మొక్కుబడిగా మారడంతో పురోహితునికి ప్రాధాన్యత తగ్గిపోయింది. పెళ్ళిలో ఆర్కెస్ట్రా చప్పుళ్లు, వీడియో, ఫోటోల సందడ్ల మధ్య వేదమంత్రాలు మూగబోతున్నాయి. శుభకార్యాలు, ప్రత్యేక పూజల సందర్భంగా ఆడంబరాలకు లక్షల ఖర్చు చేస్తారు. పురోహితుని దగ్గరకు వచ్చే సరికి ఉదారంగే ఉండేందుకు మనసు ఒప్పుకోదు. పురోహితులకు కొన్ని సందర్భాల్లో నెలల తరబడి ఆదాయం ఉండదు. శూన్యమాసాలు, మూఢాలలో శుభకార్యాలు చేయరు. ఆ రోజుల్లో పురోహితులకు పూట గడవడం గగనమవుతోంది.

**శాంతి.. శాంతి.. శాంతి:–** ఈ తరం ప్రజలకు పాపభీతి పెరుగుతోందంటున్నారు. పురోహిత వర్గాలు. ప్రజలకు మనశ్శాంతి కరువవడంతో గ్రహశాంతులు, హోమాల పట్ల మక్కువ పెరుగుతోంది. మూఢాలు, శూన్యమాసాల్లో ఈ శాంతులు, హోమాలే పురోహితులను బతికిస్తున్నాయి. "**భావి తరాలకైనా మంచి వేద విద్య అందించాలనే స్పృహ** పెద్దల్లో పెరుగుతోంది.

**"వేదపాఠశాలల్లో చిన్నారులను చేర్చేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. కొందరు పురోహితులకు విదేశి అవకాశాలు కూడా తలుపు తడుతున్నాయి. ప్రభుత్వం వేదవిద్య మీద మరింత దృష్టి పెడితే శాస్త్రం తెలిసిన పురోహితులు అందుబాటులోకి వస్తారు." అన్నారు తిరుపతిలో వేదాధ్యయనం చేసిన అవధాన్లు.** కాలం ఎంత పరుగులు తీసినా ఆచార సంప్రదాయాలు ఉనన్నంతవరకు పురోహిత వృత్తి కూడా ఉంటుంది. వేదమూర్తులైన పురోహితులకు సముచిత గౌరవం ఇవ్వడం మన సంస్కృతిని మనం గౌరవించడమేనేమో?– **(ఆంధ్రజ్యోతి 2008 ఫిబ్రవరి 13 దినపత్రికలో ప్రచురింపబడిన వ్యాసం అయినా, అప్పటికీ,ఇప్పటికీ ఎలాంటి మార్పులేదు. అందుకే ఈవ్యాసం పున:ప్రచురణకు నోచుకుంటున్నది.గమనించండి!).**



కొన్ని వేల సంవత్సరాలుగా వెలుగుతున్న జ్వాల
ఇది హిమాచల్ ప్రదేశ్ లోని జ్వాలాముఖి ఆలయం.
ఇక్కడ కొన్ని వేల సంవత్సరాలుగా ఎటువంటి ఇంధనం లేకుండా గుడిలో జ్వాలలు వెలుగుతూ ఉంటుంది.
ఈ అద్భుతాన్ని అందరికి షేర్ చేయండి

## అష్టాదశ శక్తి పీఠం జ్వాలాముఖి క్షేత్రం

జ్వాలాముఖిలో శివుడు అంబికేశ్వర మందిరంలో కొలువై ఉన్నాడు. జ్వాలా ముఖి చారిత్రక విశేషాలు – జ్వాలాముఖిలో జ్వాలలు, ఎలాంటి ఇంధన సరఫరా లేకుండా వెలుగుతుండడానికి కారణం తెలుసుకునేందుకు ప్రయత్నించి శాస్త్రవేత్తలు సైతం విఫలమయ్యారట. ఈ ఆలయం యొక్క విశేషాలను విని ఆనాడు అక్బర్ చక్రవర్తి ఈ దేవాలయానికి బంగారు గొడుగును సమకూర్చారట. అలాగే ఈ కాలంలో కొందరు జ్వాలాముఖిలో వెలిగే జ్యోతులను ఆర్పి వేయడానికి సకల ప్రయత్నాలు చేసి విఫలమయ్యారట.

## జ్వాలాముఖి ఆలయ విశేషాలు

జ్వాలాముఖీ ఆలయం ఎత్తైన పర్వత ప్రాంతంలో కొలువై ఉంది. కింది నుంచి ఆలయాన్ని చేరుకునేందుకు దాదాపు 200 మెట్లు ఉంటాయి. జ్వాలాముఖిలో అమ్మవారికి రోజుకు ఐదు సార్లు హారతి ఇవ్వడం జరుగుతుంది. తొలి హారతిని సూర్యోదయ సమయంలోను, రెండో హారతిని అటుపై రెండు గంటల తరువాత ఇస్తారు. ఇక మూడవ హారతిని మధ్యాహ్నం ఇస్తారు. నాలుగో హారతిని సూర్యాస్తమయ సమయములోనూ ఐదవ హారతిని, రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలోనూ ఇస్తారు. జ్వాలాముఖీ క్షేత్రంలో 2 నుంచి 10 ఏళ్ళ లోపు కన్యలైన ఆడపిల్లలను దేవీ స్వరూపంగా ఎంచి పూజలు చేస్తారు. ఇలా చేయడం వల్ల దారిద్ర్యం తొలగి పోతుందని, దు:ఖ, శత్రు నాశనం జరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. జ్వాలాముఖిలో ఉన్న తొమ్మిది జ్యోతులను వివిధ పేర్లతో పిలవడంతో పాటు వీటిని పూజిస్తే వివిధ రకాలైన ప్రయోజనాలు చేకూరతాయని కూడా భక్తులు విశ్వసిస్తారు.

## 216 అడుగుల ఎత్తులో రామానుజుల విగ్రహం పంచలోహాలతో నిర్మాణం

సర్వ మనవ సమానత్వం కోసం పోరాడిన రామానుజుల సహస్రాబ్ది ఉత్సవాలు 2017లో జరగనున్నాయని త్రిదండి చిన్నజీయర్ స్వామి చెప్పారు. ఈ సందర్భంగా శంషాబాద్‌లో 216 అడుగుల ఎత్తులో పంచ లోహాలతో రామానుజులు కూర్చుని ఉండే విగ్రహాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. అది ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహంగా రికార్డు సృష్టిస్తుందన్నారు. రాయదుర్గంలో నిర్వహిస్తున్న ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా ఆయన వివిధ పాఠశాలలకు చెందిన 2700మంది విద్యార్థులతో ముఖాముఖిలో మాట్లాడారు. **ఒక్క మానవుడికే కాదు అన్ని ప్రాణులకూ సేవ చేయడమే మాధవ సేవ అని అన్నారు.** అనేక సూక్ష్మజీవులు కీటకాల నుంచి ఎన్నో ప్రాణులు ప్రకృతి సంరక్షణలో పాత్ర పోషిస్తుండగా మనిషి మాత్రం తన చేష్టలతో నేల, గాలి,నీటిని కాలుష్యంచేస్తున్నారని తెలిపారు. కాలుష్యాలకు అడ్డుకట్ట వేసి ప్రకృతిని సంరక్షించుకుంటేనే మానవ మనుగడ సాగుతుందన్నారు. చదువంటే ర్యాంకులూ, మార్కులూ కాదు... సేవా దృక్పధాన్ని, దేశ సేవ, నైపుణ్యాన్ని అలవర్చేదే నిజమైన చదువని చెప్పారు.

## శివాలయంలో నందీశ్వరుని ప్రాధాన్యతఏమిటి?

మనం శివాలయానికి వెళితే ముందు నందీశ్వరుని పూజించి తరువాత శివుని ఆరాధిస్తాం. నంది కొమ్ముల ద్వారా శివుని దర్శిస్తాం. **దీనిలో అంతరార్థం:** ముందు ధర్మాచరణ, తద్వారా దేవతార్చన. ధర్మం ద్వారా భగవంతుడు దర్శనమిస్తాడు. నాలుగు వేదాలు నాలుగు పాదాలుగా గల ధర్మ స్వరూపమే వృషభమని మహర్షుల దర్శనం. భగవంతుని దృష్టిలో పెట్టుకుని ఆచరించే ధర్మమే ఆనంద స్వరూపము. అందుకే నంది ఎల్ల వేళలా భగవదభి ముఖంగా ఉంటాడు. ధర్మానికి లక్ష్యం కూడా పరమాత్మయే.

## ఆలయాల పునరుద్ధరణకు బృహత్తర కార్యక్రమం : పుష్పగిరి పీఠాధిపతి వెల్లడి



తెలుగు రాష్ట్రాలలో ఆదరణ, పర్యవేక్షణ కరువై కళాహీనంగా మారిన దేవాలయాలతో పాటు నిత్య దూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాల పునరుద్ధరణకు పుష్పగిరి పీఠం శ్రీకారం చుట్టనున్నట్లు పీఠాధిపతి విద్యాశంకర భారతి మహాస్వామి తెలిపారు. బేగంపేటలోని పుష్పగిరి పీఠంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయాల్లో పవిత్రత, పరిశుభ్రత, పాటించేలా భక్తులలో, నిర్వాహకులలో, అర్చకులలో చైతన్యం తీసుకు వచ్చేందుకు ఈ కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. పుష్పగిరి పీఠం అధీనంలో ఉన్న దేవాలయాలతో పాటు ఇతర దేవాలయాల పైనా దృష్టి సాగిస్తామన్నారు. ప్రాచీన దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకు వచ్చేలా ఓ భారీ పథకాన్ని రూపొందించినట్లు స్వామి తెలిపారు. నూతన ఆంగ్ల సంవత్సరం, మకర సంక్రాంతి సందర్భంగా సకల జనావళికీ సుభాశీస్సులు తెలుపుతున్నట్లు విద్యాశంకర భారతి మహాస్వామి తెలిపారు. ఆంగ్ల సంవత్సరం అనగానే డిశంబరు 31వ తేదీ అర్ధ రాత్రి కేరింతలు కొడుతూ, బాణా సంచా వెలిగిస్తూ, ఆనందోత్సవాల మధ్య గడుపుకోవడం ఓ అలవాటుగా మారిపోయిందని స్వామి తెలిపారు. అలా కాకుండా డిశంబరు 31వ తేదీ రాత్రి నుంచి వేకువ జాము వరకు తమ సమీపంలో ఉన్న దేవాలయాలలో గడపాలని అర్ధరాత్రి దేవాలయాల పరిసరాలను పరిశుభ్రంచేయాలన్నారు. వేకువ జామునే స్నానాలు ముగించుకుని దేవాలయానికి వెళ్లి భగవద్దర్శనం చేసుకుని వీలైతే పేదలకు అన్నదానం చేయాలని పిలుపునిచ్చారు.

# రామ మందిరం నిర్మించండి: ప్రధానికి ముస్లిం మహిళల వినతి



వారణాసి: అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి ముస్లింల నుంచి సానుకూల వాతావరణం ఏర్పడుతోంది.'**అయోధ్య రాముడిని విముక్తుడిగా చూడాలనుకుంటున్నాను**' అని బాబ్రీ మసీదు కేసులో కీలక కక్షిదారు షహీం అన్సారీ వ్యాఖ్యానించిన నేపథ్యంలో రామమందిరం నిర్మించాలంటూ కొందరు ముస్లిం మహిళలు ప్రధాని మోదీని కోరారు. మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి నియోజకవర్గానికి చెందిన ముస్లిం మహిళా ఫౌండేషన్ అధ్యక్షురాలు నజ్ నీన్ అన్సారీ తదితరులు ఈ మేరకు స్థానిక ప్రధాని కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఆర్ ఎస్ ఎస్ అగ్ర నేతలకూ ఈ వినతిని పంపారు. దేశంలో హిందూ – ముస్లిం మైత్రికి, విద్వేషాలు తొలగి పోయేందుకు మందిర నిర్మాణం దోహద పడుతుందని వారు భావిస్తున్నారు.

దేవాలయాల వార్తలు

# దేవాదాయ శాఖలో సంక్రాంతికి టోల్ ఫ్రీ నంబర్



దేవాదాయ శాఖలో త్వరలోనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పి. మాణిక్యాల రావు వెల్లడించారు. డిప్యూటీ సిఎం కేఈ క్రిష్ణమూర్తి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర్‌రెడ్డితో కలసి ఇటీవల ఆయన కర్నూలు జిల్లా మహానందిలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సిబ్బంది పని తీరుపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. సంక్రాంతి నాటికి వెబ్ సైట్ ఏర్పాటు చేసి రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల సమాచారాన్ని అందుబాటు లో ఉంచుతామని వివరించారు. దైవదర్శనార్థం వచ్చే భక్తులకు మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. ప్రతి జిల్లాలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్‌తో పాటు ఒక ఫైనాన్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను నియమించ నున్నట్లు తెలిపారు. సమావేశంలో శిల్పా చక్రపాణి రెడ్డి కూడా పాల్గొన్నారు.

# భర్త దీర్ఘాయువు కోసం భార్య పఠించ వలసిన శ్లోకాలు

నమ:కాంతాయ భర్త్రేచ శిరశ్చంద్ర స్వరూపిణే।
నమశ్శాంతాయ దాంతాయ సర్వ దేవాశ్రయాయచ॥

నమో బ్రహ్మ స్వరూపాయ సతీ ప్రాణ పరాయ చ।
నమస్యాయచ పూజ్యాయ హృదాధారాయతే నమ:॥

పంచ ప్రాణాధి దేవాయ చక్షుషస్తారకాయ చ।
జ్ఞానాధారాయ పత్నీనాం పరమానంద రూపిణే॥

పతిర్బ్రహ్మ పతిర్విష్ణు: పతిదేవ మహేశ్వర:।
పతిశ్చ నిర్గుణాదారో బ్రహ్మరూప: నమోస్తుతే॥

క్షమస్వ భగవాన్! దోషం జ్ఞానాజ్ఞానకృతం చయత్।
పత్నీబంధో! దయాసింధో! దాసీ దోషం క్షమస్వమే॥

–ఇతి స్తోత్రం మహాపుణ్యం సృష్టాదౌ పద్మయాకృతం।
సరస్వత్యాచ ధరయా గంగయా చ పురావ్రజ॥

సావిత్ర్యా చ కృతం పూర్వం బ్రహ్మణే దాసి నిత్యశ:।
పార్వత్ర్యా చ కృతం భక్త్యా కైలాసా శంకరాయ చ॥

ఈ స్తోత్ర్యం లక్ష్మి, సరస్వతి,గంగా, భూదేవి, సావిత్రి, పార్వతి వంటి దేవతా స్త్రీలు పఠించినది. **(బ్రహ్మవైవర్తన పురాణం)**

# కళ్ళజోడుకు కనికట్టు బాదంపప్పు

బాదంపప్పు ఆకారము అచ్చు కన్నులాగే వుంటుంది. ప్రజల కంటి చూపుకోసం కంటి ఆకారంతో భగవంతుడు దీన్ని సృష్టించాడు. బాదంపప్పులు 200గ్రాములు తీసుకొని రాత్రి వేడి నీటిలో నాన బెట్టాలి. తెల్ల వారిన తరువాత పై తోలుని తీసి నలగ్గొట్టి చూర్ణం చేసుకొని ఎండ బెట్టి పొడి చేసుకోవాలి. అదేవిధముగా పోపు గింజలు 200 గ్రాములు తీసుకొని దోరగా వేయించి దంచి పొడి చేసుకుని దానికి కండ చెక్కర 200గ్రాములు తీసుకుని ఈ మూడింటినీ కలుపుకుని ఒక గాజు పాత్రలో నిలువ చేసుకోవాలి. పెద్దలకు 2స్పూనులు, మోతాదుగా ఆవు పాలు వేడి చేసుకుని అందులో ఈ చూర్ణాన్ని కలుపుకుని సేవిస్తూ వుంటే నేత్ర దృష్టి పెరుగుతుంది. పిల్లలకయితే ఒక స్పూన్ చాలు. ఈ విధముగా ఒక సంవత్సరము పాటు వాడితే అద్దాలు వాడే అవసరము ఉండదు. అంతేగాక మెదడుకు జ్ఞాపకశక్తి రెట్టింపు చేస్తుంది. కృశించి పోయిన శరీర భాగాలను కూడా ఉత్తేజభరితం చేస్తాయి.





# ఆయుత చండీయాగం యాదేవీ సర్వభూతేషు . . .


*భారతదేశంతో ఈ అయుత చండీయాగంను నిర్వహించిన వారిలో తెలంగాణ ముఖ్య మంత్రి కే.సి.ఆర్ నాల్గవ వారు. ఈ అయుత చండీయాగం ముఖ్యమంత్రిహెూదాలో చేయడంతో ఎక్కడలేని ప్రచారం, పాముఖ్యత వచ్చింది.రూ.ఐదుకోట్లరూపాయల ఖర్చుతో ఇంత భారీస్థాయిలో ఈకార్యక్రమాన్ని నిర్వహించిన కే.సి.ఆర్.జన్మధన్యమయ్యింది.తెలంగాణా అంతా సుభిక్షంగా వుండలదనే విషయంలో ఎలాంటి సందేహం లేదు.*

ఆదిపరాశక్తి కనులు తెరిస్తే సృష్టి,ఆ తల్లి కనులు మూస్తే ప్రళయం. కనుక ఆ తల్లిని కీర్తించని వారు ఎవరూ ఉండరు. అంతా తల్లినే కనుక ఆమె సృష్టిలోని ప్రాణుల్లో ఉత్తమ జీవులైన మానవులకు వివేక విచక్షణాదులతో ఉన్న బుద్ధి చాతుర్యములతో అమ్మను అనేకానేక విధాలుగా కీర్తిస్తుంటారు. అమ్మ వైభవమును, అమ్మ శక్తినీ కొనియాడటానికి, వర్ణించటానికి ఎవరికినీ శక్తి చాలదు. కాని అమ్మా అని ఆర్తితో పిలిచిన వారిని అక్కున చేర్చుకునే అమ్మను స్తుతిస్తూ వేదాల్లో **యజ్ఞములు అను విశేషాలు** కొన్ని ఉన్నాయి. **యజ్ఞమనగా హవిస్సు అను పదార్థమును త్యజించుట** అని **వేదము తెలిసిన వారు నిర్ణయించినారు.** కాని వీటిలోను భేదములున్నాయి. మంత్రాలతో చేసే యజ్ఞములు కొన్ని అయితే, మరికొన్ని మంత్రము లేకుండగనే చేసే యజ్ఞములు. **దేవతలనుద్దేశించి ద్రవ్యమును లేక వస్తువులను లేక పదార్థమును త్యజించుట అనగా (ఇంతకు ముందు కాలములోనూ, ఇప్పుడును) అట్లు గోవులను, కోడెదూడలను, దున్నపోతులను కూడా దేవతలనుద్దేశించి వదిలి పెట్టే వారు. వీటికి అమంత్రక యజ్ఞములు అంటే మంత్రములేని యజ్ఞములు అని పేరు. ఆ త్యజించిన వస్తువు లేక విడిచి పెట్టిన వస్తువును చెట్లతో సహా ఏ ప్రాణియూ ఉపయోగించుకోకుండా అగ్నిలో విడిచిపెట్టేవారు. అనగా దేవతలకు ఉద్దేశించి పదార్థము అగ్నిలో విడిచి పెట్టేవారు. ఇదియే యజ్ఞము అని పేరు.** ఇట్టి యజ్ఞములు నాలుగు వేదాలల్లో అసంఖ్యాకముగా ఉన్నవి. కొన్ని కేవలము ఆధ్యాత్మిక ఔన్నత్యమునొసంగునవి. మరికొన్ని మన కష్ట నష్టములను తీర్చునవి. వీటి కామ్య యజ్ఞములని పేరు. కానీ ఈ వేద యజ్ఞములు నిర్వహించుటకు లేక చేయుటకు మనకు ఎవరికిని ప్రస్తుత కలికాలములో కావల్సినంత పవిత్రత లేదు. మన మనసులు పుచ్చి పోయినవి. శరీరములు కుళ్లిపోయినవి. ఇటువంటివారు అర్హులు కారు. కాని **పురాణాలు, ఆగమములు మొదలగు గ్రంథాల్లో కూడా కొన్ని హెూమాత్మక యజ్ఞములున్నవి.** అవి వేదములలోని యజ్ఞములను చూచి వీటికి అంట కట్టినవే కాని ఇవి ఎవరైననూ చేయవచ్చు. ***భారతీయులందరూ ఈ యజ్ఞములను నాలుగు వర్ణములవారైననూ ఏ జాతి వారైననూ చేయవచ్చు. ఈ యాగముల నిర్వహణ వల్ల మనం ఆశించిన ఫలాలు లభిం లేకుంటే లేదు. మేము కూడా ఒక యజ్ఞము చేశామని ఆనంద పడటానికి పనికి వస్తాయి.*** నేను చేస్తున్నానని అనుకోవడం అభిమానం, అహంకారం ఇలా అనుకోకూడదు. మనకు వేదములలోని కామ్య యజ్ఞములలో పుత్ర కామేష్టి ఒకటి. దృష్టి శక్తి బాగుండటానికి ఒకటి. సంతాన సౌభాగ్యములు అభివృద్ధి చెందటానికి కొన్ని. వర్షములు రావడానికి కొన్ని,ఇలాంటి గొప్ప ప్రభావోపేతమ్ములైన మహాయజ్ఞములున్నవి. పవిత్రత బాగుగా ఉన్నవారితో యజ్ఞములు నిర్వహింప చేసినచో ఈ కలికాలములోనూ కార్యాకారణాత్మకంగా నెరవేరుచున్నాయి. ఆశించిన ఫలితాలు వస్తున్నాయి.

***ఆయుత చండీయాగము:-*** అది ఎందుకో (10 వేలు) సంఖ్యతో ఈ హెూమములు చేయుచున్నారు. కానీ ఎక్కువ భాగము శతచండీ, సహస్ర చండీ యాగములను చేయుచుందురు. అమ్మవారు ఆదిపరాశక్తి తమను ఒళ్ళో కూర్చోబెట్టుకుని ముద్దుమురిపెములు చేయును అని నమ్మి, ఆ నమ్మకముతో ఈ యాగములు నిర్వహించుచున్నారు. మార్కేండేయ పురాణములో ప్రఖ్యాతమైన చండీ చరిత్ర ఉన్నది. బ్రంహ్మాండ పురాణములలో లలితా చరిత్ర ఉన్నది. దేవీ భాగవతమంతా ఆది పరాశక్తి వైభవమే. ఆ మార్కొండేయ పురాణములోని చండీ చరిత్రకు సప్త శతీ అని పేరు. అనగా ఆ చండీ చరిత్ర భగవద్గీత వలే ఏడువందల శ్లోకములలో నిక్షిప్తమై ఉన్నదన్నమాట. ప్రఖ్యాతమైన మహిషాసురమర్ధన కథ కూడా వీటిల్లో ఒకటి. శుంభనిశుంభ రాక్షసుల కథ ఒకటి ఉన్నది.అందులో యాదేవి ***సర్వభూతేషు దయారూపేణ సంస్తుతా'... నమస్తస్మై నమస్తస్మై నమో నమ:*** ఇటువంటి శ్లోకములు ఇరువై ముప్పై ఉన్నవి. ఇవి మిక్కిలి ముఖ్యములు. ఒక శ్లోకమంతా చదివి స్వాహా అని ఆ హవిస్సు పదార్దములను అగ్ని కుండములో వేయుదురు. అటువంటివి ఒక్క చండీ యాగమునకు ఏడు వందల హెూమములు అగును. పదివేలు 700 × పదివేలు = 7,00,000 అన్ని హెూమములు అగును. అందువలన ఇంత పెద్దసంఖ్యలో హెూమములు జరిగినపుడు ఆశించిన ఫలితములు సమగ్రముగా ఉండునని చేస్తుంటారు. ఈ హెూమములను దూరము నుండి చూచిననూ మంచి ఫలితమే ఉండును.

**యజ్ఞఫలములు:** ఏ యజ్ఞమైననూ **కర్త కరయితా ....సమభాగిన:** యజ్ఞముచేసిన అర్దము. ఈ యజ్ఞముచేసిన ప్రధాన ఋత్విక్కుకు నాలుగోవంతు, ఆయనతో చేయించిన వారికి, అందురునూ కలిసి నాలుగో వంతు ఫలమును పంచుకుందురు. ప్రేరేపించిన వారందరునూ నాలుగోవంతును ఫలమును పంచుకుందురు. భేష్ అని అభినందించిన వారందరూ నాలుగోవంతును పంచుకుందురు. కనుక అన్ని యజ్ఞముల ఫలములు, ఏదోవిధంగా మన సమాజంలోని వ్యక్తులందరికినీ ఈ యజ్ఞఫలము వచ్చి చేరును. ఒక్క మండలము రోజులు చండీయాగము నిర్వహించినచో ఒక్కరే చేయవచ్చును. దానికి మండల దీక్ష అని పేరు. ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారు చేసే ఆయుత చండీయాగములో పాంచిహ్నిక దీక్ష కనుక ఎక్కువ మంది ఋత్వికులు ఎక్కువ హెూమగుండములు కావాల్సి వచ్చినవి. దీనివలన ఫలితములు మహెూన్నతములై అందరికీ అందుతాయి. **– బ్రహ్మశ్రీ తెలకపల్లి విశ్వనాధశర్మ, హైదరాబాద్.(ఆంధ్రభూమి సౌజన్యంతో)**

# బ్రాహ్మణ ఆణిముత్యాలు: బాలాత్రిపుర సుందరీ మంత్ర మహాయోగి శ్రీ తాడేపల్లి రాఘవనారాయణశాస్త్రి



**చ**ందోలులో లలితా త్రిపుర సుందరీ ఉపాసకులు తాడే పల్లి రాఘవనారాయణ శాస్త్రి గారున్నారు కదా! ప్రతి గురు వారం వారిని దర్శించండి. "అని కంచి కామ కోటి పీఠ పరమాచార్యులు శ్రీ శ్రీ శ్రీ చంద్రశేఖర యతీంద్రుల వారు చెప్పారు అంటే శాస్త్రి గారి యోగ సిద్ది మహిమ ఎంతటిదో మనకు అర్దమవుతుంది.

గుంటూరు జిల్లా చందవోలు తాడేపల్లి వెంకటప్పయ్యశాస్త్రి, హనుమమ్మ దంపతులకు శాస్త్రి గారు 1896 ఆగష్టు 25న జన్మించారు. నిష్టాగరిష్ట కుటుంబం వారిది. చందవోలు శాస్త్రి గారని అందరూ పిలుస్తారు. తాడికొండ వాసి కేదార లింగంగారు " **బాలా త్రిపుర సుందరీ మంత్రాన్ని**" వీరికి ఇచ్చారు. పదహారో సంవత్సరం దాకా ఆ మంత్రోపాసన చేసినందువల్ల అమ్మ వారు వీరికి పిలిస్తే పలికేది. దెందుకూరి పానకాల శాస్త్రి వద్ద తర్కం, పొదిలి సీతారామ శాస్త్రి వద్ద మంత్రం నేర్చారు. యవ్వనంలోనే సన్యసించాలనే కోరిక కలిగింది.శ్యామలాంబ అనే యోగిని వీరి తండ్రి గారితో శాస్త్రి గారు సూర్యమండలాన్తర్వర్తి అయిన మహా సిద్దుడు ఈ రూపం లో జన్మించాడని చెప్పింది. శాస్త్రి గారికి చిన్నతనంలో పినతల్లి చూపించిన ఒక దృశ్యం గోచరించింది. అందులో తాను ఒక సిద్దుడు శ్రీ చక్రేశ్వరి అయిన కామేశ్వరి దూరంగా ఉన్న యువతుల్ని తీసుకురమ్మనమంది. ఒకరిని మోసుకుని ఇద్దర్నీ తీసుకొచ్చాడు. అమ్మవారు చిరునవ్వుతో అతని మనసు కొంచెం చెలించింది అని భూలోకంలో జన్మించు అని తాను మోసుకొచ్చిన అమ్మాయే భార్య అవుతుందని అన్నది. 19వ ఏట అద్దేపల్లి మంగమ్మ, పాపయ్య శాస్త్రులకు కూతురు పార్వతితో వివాహమైంది. పిన్ని చూపించింది కూడా ఈమెనే. ఆమె పేరును శ్రీదేవిగా శాస్త్రిగారు మార్చారు.

**పాండిత్య ప్రకర్ష:** శాస్త్రిగారు తండ్రి గారి వేద పాఠశాల నిర్వహణలో తోడ్పడుతున్నారు. ఆయన పద్దతి నచ్చిన చాలామంది అమెరికాకు రమ్మన్నారు. వారికి ఇష్టం లేదు. పినపాటి వీర భద్రయ్యతో నేత్రావధానం, ఎలేశ్వరపు పురుషోత్తమ శాస్త్రితో కవిత్వ సాధన చేశారు. అప్పటికే అనేక సభలవారు శాస్త్రి గారికి 400 పైగా సర్టిఫికేట్స్ ఇచ్చారు.వ్యాకరణ గురువు గారు ముదిగొండ నాగలింగ శాస్త్రి గారితో అవధానాలు చేసి,ఆ డబ్బు అంతా గురువు గారికే సమర్పించారు.పుష్పగిరి పీఠాధిపతులు శ్రీచంద్రశేఖర భారతీస్వామి సన్నిధిలో జరిగిన అష్టావధానానికి వారు మెచ్చి ఉభయ శ్లేషకు లక్ష్యంగా ఒక శ్లోకం చెప్పమంటే ఆశువుగా అద్భుతంగా చెప్పి ఒప్పించారు.

**అమ్మవారి సాక్షాత్కారం:** దేశసంచారం చేస్తూ ఒకసారి ఇంటికి వస్తే ఇల్లు **"అయ్యవారి నట్టిల్లు"**లా ఉంది. ఇంటి వద్దే ఉండి తండ్రికి తోడ్పడ్డారు. తిండికి గడవని పరిస్థితి. మూడు రోజులు అంతా ఉపవాసమే. మూడవ రోజు రాత్రి 27 సార్లు లలితా సహస్ర నామ పూజ చేసి నైవేద్యం పెట్టిన జలాన్నే త్రాగి అన్గోస్త్రం నేలమీద పరచి నిద్ర పోయారు. 10 ఏళ్ళ బాలిక కలలో కన్పించి " **ఒర్ ! ముష్టి పెడతాను. కొంగు పట్టు** "అన్నది. దోసెడు బియ్యం కొంగులో పోసి " **బండి వస్తుంది. అందులో కావలసిన సామాగ్రి అంతా వస్తుంది అన్నది**". తెల్లారే సరికి ఖాజీపాలెం సీతారామరాజుగారి బండి వచ్చింది. అక్కడ రాజు కోరిన మీదట పురాణం చెప్పి రాత్రికి ఇంటికి వచ్చే సరికి తలుపు దగ్గర రాజు గారు పోయించిన పుట్టెడు ధాన్యపు రాశి కన్పించింది. అప్పటి నుంచి శాస్త్రి గారింట లక్ష్మీదేవి నిత్య సాక్షాత్కారమే.అనేక గ్రామాలలో భాగవతం, హరివంశం, పురాణం చెబుతూ, రాత్రికి ఇంటికి చేరే వారు. పరమ నిష్టాగరిష్టంగా జీవించే వారు. ప్రాణాయామం తపస్సు కొన సాగించారు. ఇంట్లో వేరు శనగ నూనె, వేరు శనగ వాడలేదు. దొండకాయ, టమేట,బంగాళాదుంప,ముల్లంగి,క్యాబేజి,నిషిద్దం. కాశీకి తప్ప ఎప్పుడూ రైలు ప్రయాణం చేయలేదు. శాస్త్రి గారికి మగ సంతానం లేదు. కూతురు లక్ష్మిని చెరువు సత్యనారాయణ శాస్త్రి కిచ్చి వివాహం చేశారు. ఆయనే శాస్త్రి గారి జీవిత చరిత్ర రాశారు.

**అష్టసిద్దులు కైవశం :** శాస్త్రి గారికి అష్ట సిద్దులు వశమైనాయి. వాటిని స్వంతానికి ఎప్పుడూ వాడుకోలేదు. తాడికొండ వేదపాఠశాలలోమ దయ్యాలు తిరిగి ఇబ్బంది పెడుతుంటే శాస్త్రి గారు మంత్రం పఠించి పారద్రోలారు. **"వశ్యంకర ఔషది"** ని సేకరించాలని చంద్రగ్రహణం రోజున కొండ ఎక్కి, దాన్ని గుర్తు పట్టి తీసుకుందామని దగ్గరకు వెళ్తే ఒక బాలుడు అడ్డు కున్నాడు. బలవంతాన లాక్కోబోతే **'నీకు ఈ మొక్కతో పని లేదు. నీ ముఖం చూస్తేనే అందరూ వశులౌతారు"** అన్నాడు. ఇంతలో గ్రహణం వదిలింది. బాలుడు మాయమయ్యాడు. తనకు దాన్ని పొందే యోగం లేదని భావించారు. అది దత్తాత్రేయ స్వామి అధిపతిగా ఉన్న ఔషది. పూర్వజన్మ సఖుడైన ఒక యోగి కన్పించి సుఖ దు:ఖాలను సమానంగా భావించాలని చెప్పి మళ్ళీ 50 ఏళ్ళకు కనిపిస్తానని చెప్పి వెళ్ళాడు. సరిగ్గా 50 ఏళ్ళ తరువాత శాస్త్రిగారుయ అమరావతి వెళ్ళి అమరేశ్వర స్వామిని దర్శించి తమ గదిలో ప్రాణయామం చేస్తూ చాలా పైకి లేచి తల క్రిందులుగా పడి పోతుంటే తల నేలకు తగిలే సమయాన ఆ యోగి వచ్చి చేయి అడ్డం పెట్టి కాపాడాడు. శాస్త్రి గారు నమస్కరించగానే ఆ యోగి అదృష్యుడైనాడు. తండ్రిగారు మొదలు పెట్టిన **"శ్రీ రామ కథామృతం"** ను వారి మరణానంతరం శాస్త్రి గారు పూర్తి చేస్తున్నారు.

**మిగతా ప్రక్కపేజీలో . . .**



21వ పేజీ తరువాయి . . .

అయోధ్యాకాండంలో గాయత్రీ మంత్రంలోని **"భకార"** వర్ణంతో పద్యం రావటం లేదు. అమ్మను ఉపాశించి నిద్ర పోయారు. కలలో ఒక బీబీ జగన్మోహిని నిద్రిస్తుండగా 30 ఏళ్ళ గడ్డం వాడొకడు ఆమె చొక్కా పైకెత్తి పాలు తాగుతున్నాడు. శాస్త్రి గారు ఆ దృశ్యం చూస్తుంటే **"ఎందుకు నిలబడ్డావు"**? అని అడిగింది. **నాకూ పాలు ఇస్తావా?** అని అడిగారు. మెలకువ వచ్చి **"భర్మమయ రమ్య హర్మ్యము" అనే భ వర్ణంతో** పద్యం తేలిగ్గా వచ్చింది.

ఒకసారి పుస్తక ముద్రణకోసం చందాలకు తిరుగుతూ ఉంటే సత్తెనపల్లిలో ఒక బ్రాహ్మణుల ఇంట్లోకి ఇరవయేళ్ల యువతి కనిపించి, నమస్కరించి లోపలికి వెళ్ళింది. ఆమె గ్రహ పీడితురాలు. అందర్నీ కొడుతూ, తిడుతూ ఉండేది. అలాంటిది శాస్త్రి గారిని చూడగానే అత్యంత వినయాన్ని ప్రదర్శించటం, ఇంట్లో వారందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఆమెను గ్రహప్రేరణ చేసి **"ఏం చేస్తే నువ్వు పోతావు?** అని అడిగారు. **"సహస్ర గాయత్రీ జప ఫలం ధారబోస్తే పోతాను"** అంది. శాస్త్రి గారు సహస్ర గాయత్రీ జపం చేసి ధార పోశారు. ఇంటి ముందున్న వేపచెట్టు కొమ్మ విరిగి పడింది. దెయ్యం వదిలింది.వేరొకసారి నాగుల చవితి రోజు కాలువలో స్నానం చేసి వస్తుంటే నాగలి చాలులో పడుకున్న నాగుపాము తోకపై ఆయన కాలు పడింది. అది బుసలు కొడుతూ పైకి లేచి కాటు వేయ బోతే **"గారుడ మంత్రం"** జపించారు. సర్పం తల నేలకు వాల్చింది. **"స్వామీ! నీ జోలికి నేను రాలేదు. నా జోలికి నువ్వు రావద్దు.** పొరపాటున నా కాలు తగిలింది. వెళ్ళి పోండి" అనగానే పాము వెళ్ళి పోయింది. ఆ రోజంతా గారుడ మంత్రం పఠిస్తూనే ఉన్నారు.

శాస్త్రి గారు 90 ఏళ్ళ జీవిత కాలంలో 80 ఏళ్ళు **"బాలా మంత్రానుష్టానం"** చేసిన మహనీయులు. ఒకసారి కాశీలో గంగా స్నానం చేస్తుంటే గంగా దేవి 'గలగల లాడే బంగారు గాజులున్న చెయ్యి చూపించి **"నాకేమి కానుక తెచ్చావు ?"** అని అడిగింది. శాస్త్రి గారికి ఏమీ పాలు పోక తన వేలి కున్న బంగారు దర్భ ఉంగరం తీసి ఆమె చేతిలో పెట్టారు. బసకు తిరిగి వచ్చి దేవతార్చన పెట్టె తెరిస్తే గంగకు అర్పించిన ఉంగరం అందులోనే ఉంది. తానేమైనా పొరపడి దర్భ ఉంగరం ఇవ్వలేదా అని సందేహించి ధ్యాన నిమగ్న మయ్యారు. గంగమ్మ కనిపించి **"కానుక ఇవ్వమంటే దర్భ ఉంగరం ఇచ్చావేరా?"** అన్నది. **" అది నీకు పితృతర్పణం చేయడానికి ఉపయోగ పడుతుంది కానీ నాకు ఆభరణం ఎలా అవుతుంది"**? అని గద్దించింది. **"అమ్మా నేనేమీ నీ కోసం తేలేదు. ఆ సమయానికి అది స్ఫురించి ఇచ్చానంతే."** అన్నారు. మళ్ళీ గంగమ్మ **"నీ భార్య దగ్గర నాకోసం తెచ్చిన నగ ఉంది అది తెచ్చివ్వు** "అన్నది గంగ. శాస్త్రి గారు భార్యను అడిగి నగ తీసుకుని పోయి **"గంగార్పణం"** చేశారు.ఆయన తన కార్యక్రమాలన్నీ ముగించుకుని వాకిలి అరుగు మీద కూర్చుంటే వందలాది మంది వచ్చి తమకు ముహూర్తం పెట్టమనో, పేరు పెట్టమనో అడిగే వారు. కాసేపు కళ్ళు మూసుకుని ముహూర్త నిర్ణయం చేసేవారు. అంతే. ఆ కార్యక్రమం శుభప్రదంగా జరిగి పోయేది. దానికి తిరుగు లేదు. అదీ వారి మంత్ర సిద్ధి.

దాదాపు ముప్పై ఏళ్ళ క్రితం కాంచీ పరమాచార్యులు ఉయ్యూరు కే సీ పీ వారి ఆహ్వానం, గురజాడ లోని చల్లా శర్మ గారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారం రోజులున్నారు. అప్పుడు రాఘవ శాస్త్రి గారు ఇక్కడే ఉన్నారు అన్ని రోజులు. అపుడు వారిని చూశాను. జగద్గురువులను వీరినీ ఒకేసారి చూసే భాగ్యం కలిగింది. అపుడే **"నడయాడే దైవం"** అని పరమాచార్య మీద పుస్తకం ఆవిష్కరణ జరిగినట్లు జ్ఞాపకం. 10.12.1990 ప్రమోదూత మార్గశిర బహుళ నవమి నాడు శాస్త్రి గారు బాలా త్రిపుర సుందరీ అమ్మవారి ఒడిలోకి శాశ్వతంగా చేరి పోయారు. వారి పార్థివ దేహానికి అగ్ని సంస్కారం చేస్తున్నపుడు అమ్మవారి ఆకారంగా చితి మంటలు ఆకాశానికి లేవటం ఎందరో చూసి పరమాద్భుతంగా వర్ణించారు. శాస్త్రిగారు కారణ జన్ములు. వారి పేరు వింటే చాలు సకల సుభాలు జరుగుతాయి.

## మంత్ర శక్తి

**మనం మంత్ర జపం చేస్తున్నాం. అది శబ్ద తరంగాలను ఉత్పత్తి చేస్తున్నది. ఆ తరంగాలే మంత్ర మూర్తులుగా మారుతున్నాయి.మనం ఉపదేశం పొందిన మంత్రాన్ని అవిరామంగా జపం చేస్తూ వుంటే ఆ పరాశక్తి అనుగ్రహం మనకు తప్పకుండా సిద్ధిస్తుంది. ఆ మంత్ర దేవత మనలను ఆవహించి, కళేబరాన్ని త్యజించే సమయంలో కూడా మనలను వదిలి పెట్టదు. ఆ ధ్యానంలోనే మనం ఉండి పోగలం.**



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

గత సంచిక తరువాయి . ..

**పరశురాముడికి దేవాలయాలు లేవు, పూజలు లేవు ఎందుకు?**

దశావతారములలో ఒకటైనప్పటికీ భూమి మీద పరశురాముని ఆలయం నిర్మించకూడదు. కారణం ఆయన 21 సార్లు దండయాత్రలు చేసి భూమిని తన స్వాధీనం చేసుకోని, ఆ తరువాత సరస్వతీ నదీ తీరంలో యాగం చేసి, భూమి మొత్తాన్ని కశ్యపునకు దానం చేశాడు. అప్పటి నుండి భూమికి"కాశ్యపి"అని పేరు కూడా వచ్చినది. దానం ఇచ్చిన వస్తువు మరలా అనుభవించకూడదు కదా! అందుకే ఆయన భూమి మీద నివశించరు. దేవాలయము నిర్మిస్తే విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట జరుగుతుంది. అపుడు పరశురాముడు మరలా భూమి మీదకు వచ్చినట్లౌతుంది. అలా జరగకూడదు. కావున ఆయనకు దేవాలయములు లేవు. రఘురాముడు జానకిని వివాహము చేసుకుని అయోధ్యకు వెడుతున్న సందర్భములో రఘురామునికి విష్ణు ధనస్సు ఎక్కు పెట్టమని పరశురాముడు ఇచ్చారు. అలా విష్ణు ధనుస్సు పరశురాముడి దగ్గర నుండి రఘురాముడు తీసుకునే సందర్భంలో పరశురాముని నుండి విష్ణు తేజము రఘురాముడిలో చేరిపోయింది. అందువలన రఘురామునికి పూజ చేయుట వలన పరశురామునికి చేసినట్లే అవుతుంది.కారణం రఘురాముడిలోనే పరశురామ విష్ణుతేజం వున్నది కాబట్టి.

**విశేషవ్రతదినములలో ఉపవాసం చేయడం పుణ్యప్రదమా?**

కేవలం ఉపవాసం చేయడం వృధా. ఏకాదశి, శివరాత్రి వంటి విశేష దినములలో ఆ విశేష దినమునకు సంబంధించిన దేవతా ఆరాధన కూడా చెప్పబడి వుంటుంది. అందువలన ఆ దేవతా ఆరాధన యధాశక్తిగా చేసి దానితో పాటుగా ఉనవాసం కూడా చేస్తే విశేష పుణ్యప్రదం. భగవన్నామస్మరణం కూడా చేయకుండా కేవలం ఉపవాసం చేయడం వృధా.

**తల్లి, భార్య ఎవరికి ఎక్కువ ప్రాముఖ్యత యివ్వాలి?**

ప్రాముఖ్యతలను గూర్చి చూసుకుంటే ధర్మం చెడుతుంది. సంసారం పాడవుతుంది. వేద ప్రాముఖ్యం అనుసరించి ***"మాతృదేవో భవ- పితృదేవోభవ"***. వారిరువురూ లేకపోతే నీవు లేవు నీకు భార్య లేదు. అందువలన ప్రథమంగా ప్రాముఖ్యం ఇవ్వాలి. అగ్ని సాక్షిగా అన్ని విషయాలలోనూ రక్షణ కల్పిస్తాను అని ప్రమాణం చేసి వివాహం చేసుకున్న కారణంగా భార్యకు రక్షణ కలిగించాలి. అది ధర్మం.తల్లి విషయంలో కూడా '**స్వధర్మం మాతృ రక్షణం**' అని ధర్మ శాస్త్రాలు చెబుతున్నాయి. రామాయణంలో అయోధ్య కాండలో రాముడు అరణ్యములకు బయలుదేరిన సందర్భంలో కౌసల్యా దేవితో మాట్లాడిన తీరును పరిశీలిస్తే **"స్వధర్మం మాతృరక్షణం"** అనే ధర్మమే కనపడుతుంది. అందువలన ధర్మబద్ధంగా భార్యకూ, తల్లికీ ఇరువురికీ రక్షణ కలుగ చేయుటకు మాత్రమే అవకాశము చూసుకున్నవాడు సుఖిస్తాడు. నీ తల్లిని నీ భార్య దూషిస్తుంటే అది నీవు వినరాదు. నీ భార్యను నీ తల్లి దూషిస్తే..., నీ భార్యను రక్షించాలి అంటే ఎలా ప్రవర్తించాల్సి వుంటుంది. ఇది ధర్మయుద్ధమే. సగటు మనిషి నలిగి పోతాడు. అందుకే వేరుగా వుండినప్పటికీ ఇరువురి రక్షణ చేయడం ధర్మం.

**లింగపురాణం, శివపురాణం ఒక్కటి కాదా?**

కాదు. లింగ పురాణంలోని అంశాలు కొన్ని శివపురాణంలో అంశాలు కలుస్తాయి. శివ కల్యాణం, కుమారోత్పత్తి కథా గమనం శివపురాణంలో వున్నవి. పూజాధికాలు వ్రతాదులు రెండు పురాణాలలో ఉన్నాయి. కొన్ని లింగ పురాణంలో ఉన్నాయి కొన్ని శివపురాణంలో ఉన్నాయి. శివాద్భుతములు లింగ పురాణము కంటే శివపురాణములో ఎక్కువ. అఘోర, పాశుపత వంటి పూజలు లింగ పురాణములో ఎక్కువగా ఉన్నాయి.

**నేడు ఆంధ్రలో పౌరాణికులు చాగంటి కోటేశ్వర శాస్త్రిగారు, సామవేదం షణ్ముఖ శర్మ గార్ల ప్రభావం సంఘంలో ఎలాంటి మార్పు ఇస్తుంది?**

ప్రశ్న చాలా గొప్పది కానీ వారిరువురిలో హెచ్చుతగ్గులు చూచుట తప్పు. మల్లాది చంద్రశేఖరశాస్త్రి గారి సమయంలో వీరిరువురిని ఎవరూ ఊహించలేదు. నేడు సమాజం పాశ్చాత్య నాగరికత వైపు బాగా ఆకర్షితులైన సమయంలో 1990 నుండి యువతకు వృద్ధులకు కూడా నిత్యము రామాయణ, భారత, భాగవత ఇతర పురాణాల మీద వారి ఉపన్యాసాల ద్వారా వారి ప్రభావాన్ని చూపించి ప్రజలను భక్తి మార్గం వైపు నడిపే ప్రయత్నంలో వారు 100శాతం సక్సెస్ అయి ఇవాళ హిందూ ధర్మ పరిరక్షణకు రెండు విద్యుత్ దీపాల వలే వెలుగొందుచున్నారు. వారి అనుయాయులు ఇంకా శిక్షణ పొంది వారిరువురి వంటి వారిగా అనేక మంది ఇంకా సంఘంలోకి రావాలి. మన పురాణ, ఇతిహాస ధర్మాలను ప్రచారం చేస్తూ ధర్మ పరిరక్షణకు భారతీయ సంస్కృతి అభివృద్ధికి కృషి చేయాలి. అలా చేయడానికి కేవలం పాండిత్యమే గాక భగవదనుగ్రహం కావాలి. అది వారిరువురిలో స్పష్టంగా కనపడుతుంది. ఇరువురు చెప్తున్నది రామకథ, కృష్ణకథ, శక్తి కథలే కదా! చేప్పేది. భాగవతులలో ఎక్కువ తేడాలు చూడడం అనేది పాప కృత్యమే అవుతుంది.

**ఆగమ శాస్త్రం అంటే ఏమిటి?**

ఆగమశాస్త్రం అంటే దేవాలయ నిర్మాణం, దేవాలయ నిర్వహణల గూర్చి తెలిపే శాస్త్రం. ఇది ఒక ప్రత్యేకమైన శాస్త్రం కాదు. కొన్ని శాస్త్రాలలో విషయాల కలయిక ఆగమ శాస్త్రం. జ్యోతిషశాస్త్రంలోని

మిగతా ప్రక్క పేజీలో . . .

22వ పేజీ తరువాయి . . .

వాస్తు, ముహూర్త, విషయములు, వేదమంత్రములు, కల్పసూత్ర ములు, పురాణములలో చెప్పబడిన వ్రతములు, వాటి నిర్వహణ, పంచాంగ గణితం ద్వారా చెప్పబడిన వ్రతముల నిర్ధారణకు ధర్మశాస్త్ర విషయములు, మంత్రముల బీజాక్షర నిర్ధారణ మరియు యంత్ర నిర్మాణం వంటి వాటికి మంత్రవిశేషములు వీటి కలయిక ఆగమ శాస్త్రం. వీటిలో ఏ ఒక్క విషయములో అవగాహన లేక పోయిననూ, వారిని ఆగమ శాస్త్ర పండితులు అని అనకూడదు. నేడు చాలా మంది ఆగమ శాస్త్ర పండితులుగా చలామణి అయ్యే వారు ఆగమ శాస్త్ర ప్రకారం నిర్మాణం, నిర్వహణ, ప్రతిష్ట విషయాలలో ఎంత అవగాహన ఉంది అనేది వారే ఆత్మ విమర్శ చేసుకోవాలి. కారణం వ్యవస్థా రక్షణ నేటి రోజులలో అత్యావశ్య కమైనది. ఇంటర్నెట్‌లో అనేక గ్రంధాలు, అనేక భాషలలో లభిస్తుంటే అందరూ చదివి విషయం తెలుసుకుంటున్నారు. మరి మనం చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి కదా!

**ప్రస్తుత సమాజంలో కొత్తగా వస్తున్న దీక్షలు సరి అయినవేనా?**

కొత్తగా వస్తున్న అనే పదం మీరే వాడారు కదా! మరి నేను చెప్పేది ఏమిటి అంటే ఆయా దీక్షల ప్రభావంగా చాలా మంది భక్తి భావనలతో కొంత కాలమయినా జీవనం చేయగలుగు తున్నారు. దాని వలన సంఘములో మంచి పెరిగే అవకాశం బాగా వున్నది. అందువలన దీక్షలగూర్చి ఎక్కువగా విమర్శనాత్మక ధోరణి వదిలి దీక్షలు చేసే వారిని ప్రోత్సహించండి.

**శైవ మహాపీఠాధిపతిగా మృత్యుంజయ శర్మ:**

శ్రీ శైవ మహాపీఠానికి 11వ పీఠాధిపతిగా లోకా రాధ్య డాక్టర్ అత్తలూరి మృత్యుంజయ శర్మ డిసెంబర్ 27న పదవీ బాధ్యతలు స్వీకరించారు. మృత్యుం జయ శర్మకు శైవ ఆచారం ప్రకారం 27వ తేదీ ఉదయం 9.16 గంటలకు పట్టాభిషేక మహోత్సవం నాగోలులోని శ్రీ శైవమహాపీఠంలో జరిగిందని శైవ మహాపీఠం ప్రదాన కార్యదర్శి ముగులు హనుమంతరావు, సహాయ కార్యదర్శి ముదిగొండ చంద్ర శేఖర్ ఒక ప్రకటలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు పీఠాధిపతులు హాజరు కానున్నా రని వారు వెల్లడించారు. అలాగే శ్రీశైలంలో నిర్మితమైన శ్రీశైలశాఖ భవన ప్రారంభోత్సవం జరిగింది. భవన ప్రారం భోత్సవ సందర్భంగా దేవతామూర్తుల ప్రతిష్ఠా కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు.

సాయిసన్నిధి
బాబా ఆత్మీయుల మాసపత్రిక
విడిప్రతి రు.15/- వార్షికచందా రు.200/-
వివరాలకు: 9912417906.

# వేదాలు విశ్వమానవ సౌభ్రాతృత్వానికి ప్రతీకలు

## వేద విజ్ఞానాన్ని ప్రచారం చేయాలి: ప్రణబ్ ముఖర్జీ

అయిభీమవరంలో వేదపాఠశాలను ప్రారంభించిన రాష్ట్రపతి వేదపఠనంతో ఆరోగ్యం, ఆనందం: చంద్రబాబు వేదాలు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింభిస్తాయని, వేదాధ్యయనం వల్ల లోక కల్యాణం సిద్దిస్తుందని, వ్యక్తికి, సమాజానికి పరిమితమైనవి కావని, విశ్వమానవ సౌభ్రాతృత్వానికి ప్రతీకలని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లా ఆకవీడు మండలం అయి భీమవరంలో నిర్మించిన వేద పాఠశాలను ఆయన ప్రారంభించారు. గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన యాగాలను, విద్యార్ధుల వసతి గృహాల ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రణబ్ ముఖర్జీ విద్యార్ధులను, ఆహుతులను ఉద్దేశించి మాట్లాడారు.

**మౌఖిక వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు**

సనాతన ధర్మానికి వేదాలు మూల స్తంభాలని, మన సంప్రదాయం భారతీయ విలువలు వేదాలకు సమగ్ర కట్టడాల వంటివని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రాచీన వేద విజ్ఞానం విశిష్టతను విస్తృతంగా ప్రచా రం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందన్నారు. ఆధ్యాత్మిక భావనలు, వసుదైక కుటుంబం అనే విధానాలు భారతీయ సంస్కృ తిని చాటి చెపుతాయన్నారు. యునెస్కో కూడా వేదాలను మౌఖిక వారసత్వ సంపదగా గుర్తించిందన్నారు. వేదాలను పరిరక్షించుకో వాల్సిన బాధ్యత అందరి పైనా వుందని చెప్పారు. వేద పండితులు 14 విద్యలను నాలుగు వేదాలు ఆరు వేదాంగాలు, పురాణాలు, న్యాయ మీమాంస,ధర్మశాస్త్రాలుగా విభజించారని, ఈ ఈ వేదాధ్య యనం ద్వారా ప్రపంచ శాంతి, సౌభాగ్యం సిద్దిస్తాయన్నారు. మహర్షులు నెలకొల్పిన బోధనా కేంద్రాలను తితిదే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేద పాఠశాలలు గుర్తు చేస్తున్నాయన్నారు. వేద సారాన్ని స్పష్టంగా గ్రహించి అధ్యయనం చేయటం ఎంతైనా ఆవశ్యకమన్నారు. తితిదే వేదాల పరిరక్షణకు చేపడుతున్న చర్యలను రాష్ట్రపతి అభినందించారు. తిరుమల, హైదరాబాద్ , నల్గొండ, విజయనగరం, కోటప్పకొండ, భీమవరంలో ఏడు వేద పాఠశాల లను తితిదే నిర్వహిస్తుందన్నారు. ఈ వేద పాఠశాలలో వెయ్యి మందిని వేద విద్యార్ధులుగా తీర్చిదిద్దడమే గాకుండా వారికి ఆర్ధిక సహకారాన్ని కూడా అందించటాన్ని శ్లాఘించారు. శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయం కూడా వేదాల ప్రాశస్త్యాన్ని విశ్వవ్యాప్తం చేస్తోందన్నారు. అయిభీమవరం వేద పాఠశాల విద్యార్ధులంతా మంచి వేద విద్యార్ధులుగా తయారు కావాలని, తద్వారా సమాజ, ప్రపంచ శాంతికి కృషిచేయాలని రాష్ట్రపతి అభిలషించారు.

వార్తలు

## డాక్టర్ యశస్వికి ప్రతిభ పురస్కారం



పెదకాకాని మండల పరిధిలో గత పది సంవత్సరాల నుంచి వృత్తిపరంగా వైద్యం, ప్రవృత్తి పరంగా సేవా కార్యక్రమాల్లో భాగంగా వికలాంగులకు అందజేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్రప్రభుత్వం ఇటీవల వికలాంగుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ రమణ యశస్వీకి **ప్రతిభ పురస్కారం** అందజేశారు. రాష్ట్రప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ పూనమ్ మాలకొండయ్య, డిసబిలిటి అధికారి శారద చేతులమీదుగా పురస్కారం అందుకు న్నట్లు యశస్వి తెలిపారు.

## కాలుష్యనియంత్రణ అప్పిలేట్ అథారిటీ చైర్మన్‌గా జస్టిస్ సి.వి.ఎస్ శాస్త్రి.

ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ అప్పిలేట్ అథారిటీ చైర్మన్‌గా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సి.వి.ఎన్. శాస్రి ఇటీవల ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాదులోని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగినది. అథారిటీ సభ్యులు ఆంధ్ర యూనివర్శిటీ ఆచార్యులు ప్రొఫెసర్ పి.వి.వి. ప్రసాదరావు, యస్వీ యూనివర్శిటీ విశ్రాంత ఆచార్యులు ప్రొ.ఆర్.సి. హనుమంతు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీబీ చైర్మన్ జి.ఎన్. ఫణికుమార్, సభ్యకార్యదర్శి బి.యస్.యస్. ప్రసాద్ పాల్గొన్నారు.

## బ్రాహ్మణవిద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ

నెల్లూరు: పేద బ్రాహ్మణ ఉన్నత విద్యాట్రస్టుఆధ్వర్యంలో **60 మంది విద్యార్థులకు రూ.2,61,500/- ఉపకార వేతనాన్ని పంపిణీ చేశారు**. ట్రంకురోడ్డులోని టీ.వీ.యస్ కల్యాణ్‌సధన్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.పి.మధుసూదనశాస్త్రిహాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో పేద బ్రాహ్మణ విద్యార్థుల ఉన్నతవిద్యకు గత ఆరేళ్ళుగా ఉపకార వేతనాలు అందించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ సర్వేపల్లి అజయ్ కుమార్ బ్రాహ్మణ మహా సభ అద్యక్షుడు రాళ్లపల్లి రామసుబ్బారావు, కార్పోరేటర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, పాల్గొన్నారు. ట్రస్టు అధ్యక్షుడు ఎస్.వి.ఎల్. ప్రసాదరావు, ఉపాధ్యక్షుడు ఎం.వేంకటాచలం, కార్యనిర్వాహక కార్యదర్శి వై.నాగదేవీ ప్రసాద్, కోశాధికారి బి.వెంకట సతీష్‌కుమార్‌ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగినది.

## ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా వాసుదేవ దీక్షితులు:



సీనియర్ పాత్రికేయులు వి. వాసుదేవ దీక్షితులు ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు సమాచార ప్రసార శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు. 1967లో ఆంధ్రప్రభ దినపత్రికలో ట్రైనీ సబ్‌ఎడిటర్‌గా జర్నలిస్టు కెరీర్ ప్రారంభించిన దీక్షితులు పలు హోదాల్లో పని చేశారు. చీఫ్ సబ్ ఎడిటర్‌గా,న్యూస్ ఎడిటర్‌గా, డిప్యూటీ ఎడిటర్‌గా కీలక పాత్ర పోషించారు.1990లో ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా పదోన్నతి పొందారు.ఆ తర్వాత 1991లో ఆంధ్రప్రభ యాజమాన్యం ఆయనను ఎడిటర్‌గా నియమించింది. ఆయన ఈ పదవిలో సుమారు ఎనిమిదేళ్లపాటు అంటే 1999 వరకూ పనిచేశారు. జర్నలిజంలో అందించిన సేవలకుగానూ తెలుగుయూనివర్శిటీ ఆయనను ఘనంగా సత్కరించింది. మద్రాస్ తెలుగు అకాడమీ ఖాసా సుబ్బారావు అవార్డు ఇచ్చి సత్కరించింది. 1942లో జన్మించిన వాసుదేవ దీక్షితులు జర్నలిజంలోకి రాకముందు కొద్ది నెలల పాటు (1967)లో పూణే లోని నేషనల్ కెమికల్ లాబరేటరీలో పనిచే శారు.

**చైర్మన్‌కు శుభాకాంక్షలు:** ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన సీనియర్ పాత్రికేయుడు వీవీ దీక్షితులుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ప్రెస్ అకాడమీకి నూతన జవసత్వాలు వచ్చేలా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.పరమేశ్వరరావు, జి.ఆంజనేయులు వారు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాగద్వేషాలకు అతీతంగా ప్రెస్ అకాడమీ సభ్యుల్ని నియమించాలని కోరారు.




## బీదవిద్యార్థులకు భోజనపళ్ళెములు పంపిణి

నెల్లూరు:దక్షిణ సింహపురి బ్రాహ్మణ సేవా సంఘము ఆధ్వర్యములో సంఘ సంయుక్త కార్యదర్శి ఆర్ వెంకట్రామన్ దాతృత్వముతో వారి కుమార్తె శ్రీమతి అభిత సుబ్రహ్మణ్యం జన్మ దినము పురస్కరించుకుని అయ్యప్ప దేవస్థానము సమీపములో డీ.యస్.టీ కాలనీలోని మునిసిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు 67 మందికి త్రాగునీటి గ్లాసులు, భోజన పళ్ళెములు వితరణ జరిగింది. దక్షిణ సింహపురి బ్రాహ్మణ సేవాసంఘము ప్రతినిధులు జి.శివనారాయణ,ఆర్వి.యస్.వి.ప్రసాద్, బ్రాహ్మణమహాసభ ప్రతినిధులు డా.సర్వేపల్లి అజయ్‌కుమార్, రాళ్ళపల్లి రామసుబ్బారావు, యస్ వి యల్ వరప్రసాద్ యనమండ్ల నాగదేవీ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సయ్యద్ కరీమున్నిసా పాఠశాల అధ్యాపక బృందము, స్థానికులు సలీం, యన్ వెంకటేశ్వర్లు, ఐ భాస్కర్ ,చిట్టిబాబు పాల్గొన్నారు.



# శంకర భగవత్పాదుల ప్రశ్నోత్తర రత్న మాలిక

1.ప్రత్యక్ష దైవం ఎవరు?

జ. ఈలోకంలో కన్న తల్లియే ప్రత్యక్షదైవం.

2.పూజనీయులైన గురువు ఎవరు?

జ.జీవితంలో గౌరవింపదగిన, గురువు లాంటి వ్యక్తి తండ్రి.

3. అన్ని దేవతల్లోని చైతన్యం ఏది ?

జ.జ్ఞాని అయినవారు, సత్కర్మలనాచరించే బ్రాహ్మణదే చైతన్యం.

4.కులం (సంసారం) క్షీణించి పోవడానికి గల కిరణం ఏది?

జ. సజ్జనులకు, సత్పురుషులకు దు:ఖం కలుగజేయడం వల్ల కులక్షయం జరుగుతుంది.

5.ఎటువంటి వ్యక్తి వచనాలు నిరర్థకం కావు?

జ.సత్యం పలుకుతూ, మౌనాన్ని పాటిస్తూ మనస్సును నియంత్రణలో ఉంచి, శీల వంతుడైన మహాత్ముల వచనాలు నిరర్థకం కావు.

6. జన్మ (పుట్టుక) ఏది?

జ. ఇంద్రియ వస్తువులతో బంధం పెట్టుకోవడమే జన్మ.

7. మానవునికి అనివార్యమైన దేది?

జ. ప్రతి జీవికి మరణం అనివార్యం.

8. అన్నదానం పొందడానికి అర్హులెవరు?

జ.ఆకలిగొన్నవాడే అన్నం స్వీకరించడానికి అర్హుడు.

9. నిజానికి ఎవరిని అర్చించాలి?

జ.భగవంతుని అవతారాలను పూజించాలి.

10. భగవంతుడెవరు?

జ. శంకరుడు, నారాయణుడు అయిన పరమాత్మయే భగావంతుడు.

11.భగవంతుని పట్ల భక్తిని ప్రదర్శించడం వల్ల, పాటించడం వల్ల ఫలితమేమి?

జ. భగవంతుని పరంధామం, భగవంతుని స్వరూపాన్ని సాక్షాత్కారం పొందడమే భగావద్భక్తి వల్ల కలిగే సత్ఫలితం.

12. వేదాలన్నిటికీ మూలం ఏది?

జ. అదే ఓంకారం. ప్రణవమే సర్వవేదాలకు మూలం. సేకరణ :- కె.ఆర్.విజయకుమార్, మదనపల్లె.

## కంచి పీఠంలో ఋగ్వేద మాలా పారాయణం



జగద్గురువు పూజ్య శ్రీ జయేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వాములవారు మరియు జగద్గురువులు పూజ్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వాముల వారల దివ్య సమక్షంలో ఋగ్వేద మాలా పారాయణం డిశంబరు9వతేదీన నిర్వహించారు. జట, మాల, శిఖ, రేఖ, ధ్వజ, దండ, రథ మరియు ఘన అనేవి ఋగ్వేదానికి ఎనిమిది వికృతి పాఠాలు. శ్రీ మఠమునందలి అధిష్టాన మండపములో ఇరువది మంది విద్వాంసులచే ఇరువది రోజుల పాటు మాలా పారాయణము జరిగింది.

బ్రాహ్మణుడిగా మీరు గర్వపడాలంటే
"యజ్ఞోపవీతం" మీ ఇంట్లో ఉండాల్సిందే!

'యజ్ఞోపవీతం' జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావంతన వి.సి.డి మరియు సంధ్యావందన పుస్తకమును ఉచితంగా పంపబడును.

లక్ష్మీ ఉపాసన అనే గ్రంథంలో ఏయే రాశులలో పుట్టిన జాతకులు లక్ష్మీ కటాక్షం కోసం, ఏ మంత్ర జపం చేయాలన్న విషయం వివరింపబడింది. శ్రీ మహాలక్ష్మీదేవి అనుగ్రహ సిద్ధి కోసం ఆయా రాశులలో పుట్టిన వారు చేయాల్సిన మంత్ర జపం నిర్దేశింప బడింది. కొందరికి తమ జన్మరాశి తెలియక పోవచ్చు. వారి సౌకర్యార్థం, వారి పేరులోని మొదటి అక్షరాన్నిబట్టి కూడా ఏ విధమైన మంత్ర జపం చేసుకోవచ్చున్న విషయం సూచించబడింది.

**మేషం**– చూ,చే,చో,లా,లీ,లూ,లె,లో,అ,–**ఓం ఏం క్లీం సో:**

**వృషభం**–ఇ,ఉ,ఎ,ఓ,వా,వి,వూ,వె,వో–**ఓం ఏం క్లీం శ్రీ:**

**మిథునం**–కా,కి,కూ,ఘ,చ,కె,కో,హా–**ఓం క్లీ ఏం సో:**

**కర్కాటకం**–హీ,హూ,హె,డా,డీ,డూ,డె,డో–**ఓం ఏం క్లీం శ్రీ:**

**సింహం**–మా,మీ,మూ,మె,మో,టా,టి,టూ,టె–**ఓం హ్రీం ఏం సో:**

**కన్య**–టో,పా,పీ,పూ,ప,ణ,ఠ,పె,పో–**ఓం శ్రీం ఏం సో:**

**తుల**–రా,రీ,రూ,రె,రో,తా,తీ,తూ,తె–**ఓం హ్రీం క్లీం శ్రీం:**

## పత్రం, పుష్పం, ఫలం, తోయంలకు అర్థమేమంటే . . .

కృష్ణభగవానుడు చెప్పిన పత్రం, పుష్పం, ఫలం, తోయంలకు అర్థమేమంటే –పత్రం అంటే దేహం. ఈ శరీరమును వినియోగిస్తూ చేసే క్రియలను భక్తి భావముతో కృష్ణార్పణము చేయాలి. (ప్రారబ్ధ కర్మ నుండి విముక్తి కలుగుతుంది.) పుష్పం అంటే హృదయం. పుష్పములా సున్నితముగా, సువాసన భరితంగా, స్వచ్ఛముగా వున్న హృదయమును సమర్పించాలి. ఫలం అంటే కర్మ ఫలం. కర్మ ఫలాన్ని అనుభవించాల్సి ఉంటుంది. అలా కాకుండా త్రికరణ శుద్ధిగా కర్మఫలాన్ని ఈశ్వరార్పణం చేస్తే కర్మబంధం తప్పుతుంది.(దీనివలన సంచిత, ఆగామి కర్మలనుండి విముక్తి కల్గుతుంది) తోయమనగా భక్తి రసం.ఆరాధనతో,ఆర్తితో పరిపూర్ణ శరణాగతి భక్తి భావముతో మనస్సు ఉప్పొంగి కార్చే ఆనంద భాష్పాలనుసమర్పించాలి.

## 18 మెట్ల ప్రాముఖ్యం

అయ్యప్పస్వామి గుడికి ఉన్న 18 మెట్లు, మోక్షము అనే మెడకు ఉన్న 18 మెట్లు అని శాస్త్ర ప్రవచనము.ఇంకా ఈ 18 మెట్ల గురించి మన పురాణాలు ఇలా చెబుతున్నాయి.ఆవాహన సమయంలోఅష్ట దిక్పాలకులు(8), త్రిమూర్తులు(13), వారి భార్యలు (3), ఇంద్రుడు(1), బృహస్పతి(1), ఆదిపరాశక్తి(1), సూర్యుడు(1), అంటూ మొత్తం పద్దెనిమిది మంది దివినుండి భువికి దిగిరాగా,దేవాలయ ప్రతిష్టనాడు మృదంగ,భేరి,కాహళ,దుందుభి,తుంబురు, మర్దల, వీణ, వేణు, నూపుర, మట్టుక, డిండిమ, ఢమరుక, ఢక్క, దవళ, శంఖ, పటహ, జజ్జరి, జంత్ర,అనే 18 వాయిద్యాలను మ్రోగించారట.

**కొబ్బరికాయ:–** కొబ్బరికాయ కొడుతున్నామంటే మన అహంకారమును వీడుతున్నామని.కొట్టిన కొబ్బరి చెక్కలను భగవంతునికి సమర్పించడమంటే –లోపలున్న తెల్లనికొబ్బరిలా మన మనస్సును సంపూర్ణముగా భగవంతుని ముందు పరిచామని. తద్వారా నిర్మలమైన కొబ్బరి నీరులా మన జీవితాలను ఉంచమని అర్థం. కొబ్బరి బయటి భాగము మన శరీరమని, లోపల భాగం మన మనసని, మూడుకళ్ళు ఇడా, పింగళా, సుషమ్న నాడులనికూడా పెద్దలు చెబుతారు. అలానే కొబ్బరి కాయపై పీచును తమోగుణమునకు ప్రతీకగా, లోపల ఉన్న తెల్లని కొబ్బరిని సత్వగుణమునకు ప్రతీకగా విశదీకరిస్తూ, మనలో ఉన్న త్రిగుణములను బద్దలు కొట్టి పావనమైన అంత:కరణమును కొబ్బరి నీరుగా భగవంతునికి అర్పించడమనే అర్థాన్ని కొందరు చెప్తారు.

**చందాదరులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు**
**"యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు**
**మీచందానెంబరు తెలుపుతూ,**
**సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

కలతలేల మనకి కలసి యుండగ మేలు నిన్ను యింటరేపు మన్ను పాలు విర్ర వీగ రాదు వీరుడైన మనిషికల్ల కాదు వినుము కన్న మాట

***తా :*** కలతలు వదిలి మనం కలిసి యుండిన లాభదాయకం. నేడు బ్రతికిన వాడు మరునాడు మట్టిలో కలియును. అంతమాత్రాన పగ ఎందుకు పెంచు కోవాలి. విర్రవీగి గర్వంతో మసులు కొన రాదు.

**శ్లో: విద్యామిత్రం విదేశేషు**
**భార్యా మిత్రం గృహేషుచ!**
**వ్యాధిత: ఔషదం మిత్రం**
**ధర్మో మిత్రం మృతస్యచ!!**

**తా:** విదేశముల యందు విద్య మిత్రుడు. ఇంటి యందు భార్య స్నేహితురాలు. రోగికి ఔషధం మిత్రుడు. మృత్యువునకు ధర్మము మిత్రము. ఈ ధర్మము తెలుసుకొని ప్రవర్తించుట మంచిది.

**దర్భల పవిత్రత**

గరుత్మంతుడు తల్లి దాసీ తనాన్ని తొలగించటానికి దేవలోకం నుంచి అమృత కలశం తెచ్చి, దర్బ మీద పెట్టి కద్రువ పుత్రులకి చూపించి, తనతల్లి దాసీ తనం నుంచి విముక్తి చేయండి అని చెబుతారు. అలా అమృతభాండ స్పర్శవల్ల దర్భలు పవిత్రమయ్యాయి. అందువల్లే సమస్త మానవ దేవహోమాల్లో దర్భలు ప్రాముఖ్యతనూ,అర్హతనూ పొందాయి.






# ఉపనయనం


మనుస్మృతి ప్రకారం ఉపనయనం (ఒడుగు) జరిగి యజ్ఞోపవీతధారణ చేస్తే తప్ప వేదాలను అభ్యసించే అధికారం కాని, నిత్య కర్మలు ( పితృ సంస్కారాలతో సహా) అనుష్ఠానం చేసే అవకాశం గానీ లేదు. బ్రాహ్మణులకు తల్లి గర్భంతో కూడి 8వ ఏట, క్షత్రియులకు గర్భధారణతో కలిపి 11వ ఏట, వైశ్యులకు గర్భధారణ సంవత్సరముతో కలిపి 12వ ఏట ఉపనయనం చేయాలని వేదం చెబుతుంది. యజ్ఞోపవీతాన్ని వాడుకలో జందెం, జందియం, జంధ్యం అని కూడా అంటారు. యజ్ఞోపవీతం బ్రాహ్మణకన్య చేత భమిడి ప్రత్తితో వడకబడి బ్రాహ్మణుడి చేత మెలికలు వేయబడుతుంది. జంధ్యం యొక్క ప్రతి విషయానికి అత్యంత ప్రాముఖ్యత వుంది. జంధ్యం పొడవు నాలుగు వేళ్ళ వెడల్పుకి 24 రెట్లు అంటే సుమారుగా సాదారణ వ్యక్తి ఎత్తుకు సమానంగా వుంటుంది. (ఆరు అడుగులు). నాలుగువ్రేళ్ళు మనిషి యొక్క జాగరణ, స్వప్న, నిర్వహణ, బ్రాహ్మ (తురీయ) స్థితులు అనే నాలుగు ఆత్మ స్థితులను తెలియ జేస్తాయి. ప్రతి జంధ్యానికి మూడు పోగులు, ఒక ముడి చేత కట్టబడి ఉంటాయి. ఈ ముడినే **బ్రహ్మగ్రంధి** అని అంటారు. ఈ మూడు పోగులు సత్త్వము, రజస్సు, తమస్సు అనే మూడు గుణాలను తెలియ జేస్తాయి. ఈ మూడు పోగులను ధరించినపుడు అవి మనకు ఋషి ఋణం, పితృ ఋణం, దేవ ఋణాలను గుర్తు చేస్తాయి. ఆమూడు పోగులను కలిపి ముడి వేయబడిన బ్రహ్మగ్రంథి త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరు లను కలిసి ఏకంగా వుండడాన్ని సూచిస్తుంది. మామూలు సమయములోను, శుభకార్యాలలోను యజ్ఞోపవీతాన్ని ఎడమ భుజం మీద నుండి కుడి భుజం మీదుగా ఎడమ వైపు నడుమును తగిలేటట్లు (ప్రాచీనావీతిగా) వేసుకుంటారు. మూత్ర, మల విసర్జన సమయాలలో మెడలో దండ లేదా రావళం(వినీతం) లాగా ఉండేటట్లు వేసుకుంటారు. సంవత్సరానికి ఒక సారైనా, శ్రావణ పూర్ణిమ నాడు తప్పకుండా నూతన యజ్ఞోప వీతధారణ చేస్తుంటారు. అందుకే ఆ రోజుకు **జంధ్యాల పూర్ణిమ** అని పేరు కూడా వచ్చింది. పాల్కురికి సోమనాథుడు రచించిన పండితారాధ్య చరిత్రలో జంధ్యాల పూర్ణిమ గురించి సవివరముగా వర్ణించాడు. యజ్ఞోపవీతధారణ మంత్రం జపిస్తూ కొత్త జంధ్యం వేసుకోవాలి. **ఉపవీతం చిన్నతంతుం జీర్ణం కర్మలదూపితం విస్మజామి యశోబ్రహ్మ వర్చో దీర్ఘాయురస్తుమే** ఈ విధంగా జపిస్తూ పాత జంధ్యం తీసి వేయాలి.





హిందూ అంటే "హింసా ధూషయతి ఖండయతి ఇతి హిందు:" ఎక్కడైతే హింస,పాపము ఉంటాయో దానిని ఖండించి సరైన రీతిలో పరిష్కారం చూపించేవాడు హిందువు.





# గోమాత

**భా**రతీయ సంస్కృతి, సభ్యతల్లో..., ధర్మంలో గోవుకు ప్రముఖ స్థానం వుంది. లోక కల్యాణం కోసం భగవంతుడు ఆవును సృష్టించాడని హిందువుల నమ్మకం..! పాడి,పంట,సమృద్ధి,శాంతి,ఆరోగ్యం,ధార్మికత అన్నింటికీ గోమాతనే ఆధారం...! భారతీయ జీవన విధానానికి శ్రద్ధా కేంద్రమైన ఈ గోవును నిర్మూలించి... తద్వారా మన జాతిని నిర్వీర్యం చేసేందుకు విదేశీ శక్తులు..వారికి అండగా మార్క్స్, మేకాలే, కుహానా లౌకికవాదులు, స్వయం ప్రకటిత మేథావులు, దారితప్పిన కొన్ని విద్యార్ధి సంఘాలు కుట్రలు మొదలు పెట్టారు. వేదాల్లోనే గోవధ ఉందంటూ తప్పుడు ప్రచారంతో హిందూ సంస్కృతిపై దాడులు మొదలు పెట్టారు.

భారతీయ గోవు పుట్టుక, చరిత్రయే వేరు..! దేవదానవులు అమృతం కొరకు సముద్ర మథనం చేశారు. మొదట హాలాహలం అనే భయంకరమైన విషం సముద్ర గర్భంనుంచి ఉద్భవించింది. దీంతో లోక క్షేమం కోసం శివుడు హాలాహలాన్ని సేవించాడు. ఆ తర్వాత లక్ష్మీదేవి, ఐరావతము, ఉచ్ఛైశ్రవము, చంద్రుడు సముద్ర గర్భంనుంచి ఉద్భవించారు. అటు పిమ్మట కల్ప వృక్షము, కామధేనువు ఉద్భవించాయి. అనంతరం అమృతాన్ని తీసుకుని భగవాన్ శ్రీ ధన్వంతరి ఆవిర్భవించాడు. మోహినీ రూపంలో శ్రీ మహావిష్ణువు అమృతాన్ని దేవతలకు యుక్తిగా పంచాడు. దేవతలంతా అమరులయ్యారు.

దేవతలకు అమృతం పంచిన భగవంతుడు..మానవుల సమస్త యోగక్షేమాలు చూడటం కోసం అమృతం యొక్క నాభి కలిగియున్న కామధేనువును ఇచ్చాడు. మానవుల సమస్త కోరికలనూ తీర్చేది గోవు అయిన కామధేనువే...! దేవతలకు మరణం లేదు..., మానవులకు మరణం తప్పదు..! అయితే వీరికి వందేళ్ళ ఆయుర్దాయాన్ని కలిగి ఉండేట్లు దేవుడు ఏర్పాటు చేశాడు. ఐతే ఇది ఆయుర్వేదంలో చెప్పిన ఆరోగ్య సూత్రాలను పాటిస్తేనే సాధ్యం..! గోవునుంచే లభించే పంచ గవ్యములు .. పాలు, పెరుగు, నెయ్యి, గోమూత్రము, గోమయంతో చేసే ఎన్నో ఔషధాలనూ చెప్పారు. అపుడే మానవుడు శతమానంభవతి అనే ఆశీస్సులకు యోగ్యుడవుతాడు...!

అవును **వేదాల్లో అఘ్న్య, అహీ..**అని వర్ణించారు. అంటే.. గోవును చంపరాదని అర్ధం. అదితి అని కూడా చెప్పారు. అంటే ముక్కలు చేయరాదు అని అర్ధం..! పుణ్యభూమి భారతదేశంలో ప్రాచీన కాలం నుంచి గోవధ జరుగ లేదు. గోవు ప్రాముఖ్యం, ప్రాధాన్యాలను తెలిపే అనేక శాసనాలు, అయోధ్య, కోశాంభి, ఉజ్జయనీ, శాతవాహన, పల్లవ రాజ్యాధిపతులు ఏర్పాటు చేశారు. నాణాలపై కూడా గో ముద్రలు వేయించారు. కొంతమంది ముస్లిం పాలకులు సైతం హిందువుల సెంటిమెంటును గౌరవిస్తూ గోవధను నిషేధించారు. అయితే బ్రిటీష్ దేశంలో తమ పాలనను సుస్థిరం చేసుకునే కుట్రలో గోవధను ప్రోత్సహించారు. కొంతమంది విదేశీచరిత్రకారులతో పాటు తప్పుడు ప్రచారాన్ని, అసత్య సిద్ధాంతాలనూ, అభూత కల్పనలు తెరపైకి తెచ్చారు.

గోహత్యను బ్రహ్మహత్యతో సమానమని రుగ్వేదం, యజుర్వేదం ఖండించాయి. అంతే కాదు గోవధ చేసిన వారికి మరణ దండన విధించాలని చెప్పాయి. ఇంత స్పష్టంగా వేదాల్లో గోవధను ఖండిస్తే..., కనీసం సంస్కృత భాష పరిజ్ఞానం లేని మార్క్స్, మెకాలే వాదులు వేదాల అర్ధాలకే పెడర్ధాలు తీస్తూ సమాజంలో వైషమ్యాలను రెచ్చగొడుతున్నారు. తప్పుడు రాతలతో, ప్రచారాలతో అయోమయం సృష్టిస్తున్నారు. ఈ జాతి వ్యతిరేక శక్తుల పట్ల హిందూ సమాజం అప్రమత్తంగా వుండాలి. గో రక్షణ కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి.

# విద్యా,ఉద్యోగ సమాచారం

## రైల్వేలో నాన్ టెక్నికల్ 18252 పోస్టులు

రైల్వే మంత్రిత్వశాఖ పరిధిలోని రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు (ఆర్.ఆర్.బి.) సెంట్రల్ ఎంప్లాయ్ మెంట్ బోర్డుద్వారా 18252 పోస్టులు భర్తీ చేయనున్నది.

**పోస్టుల వివరాలు:** కమర్షియల్ అప్రెంటిస్, ఎంక్వయిరీకమ్ రిజర్వేషన్ క్లర్క్, గూడ్స్ గార్డ్, జూనియర్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్, సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్, ట్రాఫిక్ అసిస్టెంట్, సీనియర్ టైమ్ కీపర్. **అర్హత:**ఏదేని డిగ్రీ ఉత్తీర్ణత

**వయోపరిమితి:**18 నుండి 32 సంవత్సరాలు ఎస్సీ, ఎస్టీ లకు 5 సంవత్సరాలకు ఓబీసీ అభ్యర్థులకు 3 సంవత్సరాలు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. **దరఖాస్తుకు చివరి తేది:** జనవరి 25

**రాత పరీక్ష:**మార్చినుంచి మే వరకు **ఎంపిక:**రాత పరీక్ష మరియు మెడికల్ టెస్టుద్వారా, రాత పరీక్ష ఆన్‌లైన్ మోడ్‌లో ఉంటుంది. 100 మార్కులకు సమయం 90 నిమిషాలు, నెగటివ్ మార్కు ఉంటుంది.

**రాత పరీక్ష ఫీజు:** రూ.100, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఫీజులో మినహాయింపు ఉంటుంది.

వెబ్ సైట్: www.rrbsecundrabad.nic.in

| ఉద్యోగం | ఖాళీలు |
|---|---|
| కమర్షియల్ అప్రెంటిస్ | 703 |
| ట్రాఫిక్ అప్రెంటిస్ | 1645 |
| ఎంక్వయిరీ కమ్ రిజర్వేషన్ క్లర్క్ | 127 |
| గూడ్స్ గార్డ్ | 7591 |
| జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్ | 1205 |
| సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్ | 869 |
| అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ | 5942 |
| ట్రాఫిక్ అసిస్టెంట్ | 166 |
| సీనియర్ టైమ్ కీపర్ | 4 |

### ఏపీ-2016 ఎంట్రన్స్ షెడ్యూల్

| పరీక్ష పేరు | తేది | నిర్వహించే వర్శిటీ |
|---|---|---|
| ఎంసెట్ | 5-5-2016 | జేఎన్‌టీయూ కాకినాడ |
| ఈసెట్ | 9-5-2016 | జేఎన్‌టీయూ అనంతపురము |
| ఐసెట్ | 16-05-2016 | ఏ.యూ |
| ఎడ్‌సెట్ | 23-05-2016 | ఎస్.వి.యూ |
| పీజీఈసెట్ | 26-5-2016 | జేఎన్‌టీయూ కాకినాడ |
| లాసెట్ | 28-5-2016 | ఎస్ కే యూ |
| పీజీలాసెట్ | 28-5-2016 | ఎస్‌కేయూ |
| పీఈసెట్ | 9-5-2016 | ఏఎన్‌యూ |

### యు.పి.ఎస్.సి. 2016 పరీక్షల షెడ్యూలు

| పరీక్ష పేరు | ప్రకటన తేది(శనివారం) | దరఖాస్తులకు ఆఖరు తేది – | పరీక్షల తేదీలు |
|---|---|---|---|
| ఇండియన్ ఎకనామిక్ సర్వీస్/ ఇండియన్ స్టాటిస్టిక్స్ సర్వీస్ | 06.02.2016 | 04.03.2016 | 13.05.2016 |
| జియోసైంటిస్టులు/జియాలజిస్టుల సంయుక్త పరీక్ష | 06.02.2016 | 04.03.2016 | 13.05.2016 |
| ఇంజనీరింగు సర్వీసుల పరీక్ష | 27.02.2016 | 25.03.2016 | 27.05.2016 |
| కంబైన్డ్ మెడికల్ సర్వీసుల పరీక్ష | 05.03.2016 | 01.04.2016 | 21.06.2016 |
| సెంట్రల్ పోలీసు ఫోర్సుల పరీక్ష | 12.03.2016 | 08.04.2016 | 26.06.2016 |
| సివిల్ సర్వీసుల ప్రిలిమినరీ/ | 23.04.2016 | 20.05.2016 | 07.08.2016 |
| ఇండియన్ ఫారెస్టు సర్వీసుల | – | 12.11.2016శనివారం(10 రో) | మెయిన్స్‌పరీక్షలు |
| సివిల్ సర్వీసుల మెయిన్స్ పరీక్షలు | – | | 03.12.2016 శని (5 రోజులు) |

***గమనిక:*** ఈ పట్టికను పరిశీలిస్తే ఆయా అభ్యర్థులు ఏడాది పొడవునా 8 రకాల పరీక్షలు వివిధ కాలాలలో రాసే అవకాశముంది. పరీక్షల ప్రకటనలు శనివారం నాడే విడుదల అవుతాయి. దాదాపు నెల రోజుల వ్యవధిలోశుక్రవారాంతం లోగా దరఖాస్తులు పంపుకోవాలి. (ఆన్‌లైన్లో).



మహిళల కోసం



# మంగళసూత్రం వెనుక దాగి ఉన్న శాస్త్రీయమైన కారణాలు.......



**హిం**దూ వివాహతంతులో మాంగల్య దారణే అతి ప్రధానమైనది. మాంగ
ల్యానికే మంగళ సూత్రం, తాళి, తాళిబొట్టు,పుస్తె, శతమానం అనే పేర్లతోపాటు వివిధ
రూపాలు కూడా ఉన్నాయి. మానవులకు మనువా డటం ఎంత ముఖ్యమో, మనువాడ
టానికి మంగళసూత్రం అంతే ముఖ్యం. వివాహ సమయం నుండి స్త్రీలు మంగళ
సూత్రం ధరించటం భారతీయ సాంప్రదాయం. ఆ ఆచారం ఈ నాటిది కాదు. పెళ్ళినాడు
వరుడు వధువుకు తాళి కట్టే సాంప్రదాయం ఆరో శతాబ్దంలోనే ఆరంభమయింది.
మంగళ సూత్రం అనే శబ్దం సంస్కృతం నుండి పుట్టినది. సంస్కృతంలో **'మంగళ'** అంటే శోభాయమానం, శుభప్రదం అనే అర్థాలు కలవు. సూత్రం అంటే తాడు,ఆధారమైనది అని అర్థాలు కలవు. సాధారణంగా మంగళ సూత్రాన్ని 108 సన్నని పోగులు, దారాలు కలిపి, దానికి పసుపు రాసి తయారు చేస్తారు. ఇలా కలపబడిన 9 లేదా 11 కలిపి కూడా కొందరు తాళిని తయారు చేస్తారు. మంగళసూత్ర ధారణ జరుగునపుడు ఈ మంత్రము పఠిస్తారు. **" మాంగల్యం తంతునానేనా మమజీవన హేతునా! కంఠే భధ్నామి సుభగే తవం జీవ శరదాం శతం!!**భారతదేశంలో వివాహం వెనుక ఎంతో శాస్త్రీయత ఉంది. ఇద్దరు వ్యక్తులకు వివాహం చేసేటపుడు కేవలం రెండు కుటుంబాలు, రెండు దేహాల కలయిక కానే కాదు. అంతర్గతంగా ఇద్దరు వ్యక్తుల మధ్య గాఢమైన శక్తి సంబంధిత అనుకూలత ఉండాలన్నదే వారి ఉద్దేశం. అప్పుడే వివాహాన్ని నిశ్చయించే వారు చాలా సార్లు అసలు వివాహం చేసుకోబోతున్న ఇరువురు ఒకరినొకరు పెళ్ళిరోజు దాకా చూసుకునే సందర్భం కూడా ఉండేది కాదు. అయినా అది అంత ముఖ్యం కాదు, ఎందుకంటే వారి మధ్య సయోధ్యను కుదిర్చిన వారు, ఆ జంట కంటే ఆ విషయం బాగా తెలిసిన వారు. వధూవరుల వివాహసమయానికి మంగళసూత్రాన్ని సిద్ధం చేసేవారు. **'మంగళ సూత్రం అనగా పవిత్రమైన సూత్రం'** (దారం). ఈ పవిత్రమైన సూత్రాన్ని తయారు చేయటం విస్తృతమైన శాస్త్రం. కొన్ని వడికిన నూలు దారాలను తీసుకుని, పసుపు, కుంకుమలు రాసి ఒక పద్దతిలో శక్తివంతం చేస్తారు. ఒకసారి ముడివేస్తే ఈ జీవితానికే కాక ఆ పైన కూడా నిలిచి ఉండేలా మంగళసూత్రం తయారు చేసేవారు. ఆ ఇద్దరినీ కలిపి ముడివేసేందుకు వారు వినియోగించిన విధానాలు కేవలం భౌతిక, మానసిక స్థాయిలోనే కాక వారి నాడులు కూడా కలిపి ముడి వేయటం వలన అదే జంట అనేక జీవితాల పర్యంతం అలా కలసి ఉంటుంది. భౌతికమైన, మానసిక, భావావేశ స్థాయిల్లో చేసేది ఏదైనా మరణంతో పూర్తి అయిపోతుంది. కానీ శక్తి స్థాయిలో చేసేది శాశ్వతంగా మిగులుతుంది. ఎంతో గాఢంగా, మన అవగాహనకు అందని విధంగా ఎలా ముడి వేయాలో తెలిసిన వారిచే ముడి వేయటం వల్ల ఆ బంధం గురించి పునరాలోచన చేసే ప్రశ్నే లేదు. ఇదే క్రతువు ఈనాడూ జరుగుతున్నా ఏమీ తెలియని వారిచేత జరుపుతున్నారు. వివాహం వెనుక ఉన్న శాస్త్రీయతను కోల్పోవడం వలన అది నిరర్థకం. ఈ రోజుల్లో మనుషులు ప్రేమ గురించి మాట్లాడేటపుడు, వారు కేవలం భావోద్వేగ పరంగానే మాట్లాడుతున్నారు. భావోద్వేగాలు నేడొకటి చెపితే రేపొకటి చేస్తాయి. నేడు మనం జీవిస్తున్న సంస్కృతిలో ఒకే భాగస్వామితో జీవితాంతం కలిసి ఉండక్కరలేని పరిస్థితి వచ్చింది. వివాహం అంటే స్వార్ధ జీవితం కాదని, జీవితాన్ని ఆనందంగా గడపమని మహర్షులు చెబుతారు. ఆధ్యాత్మిక, సాంఘీక జీవితాన్ని బాధ్యతగా గడుపుతూ ఒకరితో ఎక్కువకాలం కలిసి ఉంచేది భార్యాభర్తల బంధం. ఆ బంధం పటిష్టంగా ఉండటానికి పెద్దలు కొన్ని మంత్రాలను నిర్దేశించారు. వాటినే లౌకికంగా పెళ్ళినాటి ప్రమాణాలని చెబుతారు. ఈ ప్రమాణాలను త్రికరణ శుద్ధిగా ఆచరించిన దంపతుల సంసారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. ఆ సంబంధం నిండు నూరేళ్లు పవిత్రంగా పచ్చగా ఉంటుంది.వివాహతంతులో మాంగళ్యధారణే అతి ప్రధానమైనది. మాంగల్యానికే మంగళసూత్రం, తాళి, తాళిబొట్టు, పుస్తె, శతమానం అనే పేర్లతోబాటు వివిధ రూపాలు కూడా ఉన్నాయి. ఇవి కులం, వంశానుసారం వివిధ రూపాల్లో ఉంటాయి. **మానవులకు మనువాడటం ఎంత ముఖ్యమో, మనువాడటానికి మంగళసూత్రం అంతే ముఖ్యం. పెళ్లికోసం సమకూర్చుకున్న, ఇచ్చి పుచ్చుకున్న ఇతర వస్తువులు, ఆభరణాలు అన్నీ రూపాంతరం చెందినా చివరి వరకూ వెంట ఉండేది తాళి బొట్టు మాత్రమే.**

రెగ్యులర్ **చిన్నారుల పేజి**

# నచికేతుని పితృభక్తి

కఠోపనిషత్తులోని కథ :



**పూ**ర్వం వాజశ్రవసుడను సత్పురుషుడుండేవాడు. గౌతమ వంశ జాతుడైన అతనికి గౌతముడు, ఔద్దాలకుడు మరియు ఆరుణి అను పేరులు కూడా కలవు. అతడొక సారి విశ్వజిత్ యజ్ఞము చేసినాడు. ఆ బృహత్ యజ్ఞము చేసిన వారు యాగాంత్యములో తమ సర్వస్వమునూ దానము చేయవలెను.! వాజశ్రవసుడు కూడా తనకున్నదంతా దానము చేయ సాగినాడు.

భారతీయులకు పశువృక్షములు ముఖ్యమైన సంపదలు. అందునా గో సంపద అతి ముఖ్యమైనది. మణి మరకతాలకంటే గొప్పది గో సంపద. కావున వాజశ్రవుడు ఋత్విజులకు గోదానాలు చేయ సాగినాడు. వాజశ్రవసునకు మహాబుద్ధిశాలి గుణోన్నతుడు పితృభక్తి పారాయణుడగు నచికేతుడను పుత్రుడు కలడు. అతడు చిన్నవాడైనా సకల ధర్మ శాస్త్రాలు బాగా అభ్యసించి నాడు. నచికేతుని దృష్టి తన తండ్రి యిచ్చే గోవుల మీద పడినది. తండ్రి దానమిచ్చే గోవులు చాల మటుకు ముసలివి పండ్లు లేనివి, పాలిచ్చుటకు, ప్రసవించుటకు శక్తి లేనివి అని కనుగొన్నాడు. మిక్కిలి దు:ఖమును చెంది నచికేతుడిలా అనుకున్నాడు.“

శాస్త్రాలు **“ఎవడైతే నిస్సారమైన గోవులను దానం చేస్తాడో వాడికి సద్గతులుండవు”** అని **ఘోషిస్తున్నాయి. అయ్యో! మహనీయుడైన మా తండ్రి గారు విశ్వజిత్ వంటి విశిష్టమైన యజ్ఞము చేసియూ ఈ తామస దానము వలన పూర్ణ ఫలమును పొందకుండుట పాడి గాదు”** అని పలు విధాల ఆవేదన పడి చివరి నిముషములోనైనా తండ్రిగారికి హితం చేద్దామని ఇలా అన్నాడు.

**“తండ్రీ! ఈ యజ్ఞములో నీ కున్నవన్నీ దానము చేయాలి కదా! మరి నన్ను ఎవరికిస్తావు”? అని అడిగినాడు. బాలచేష్ట అనుకుని బదులివ్వలేదు వాజశ్రవసుడు. నచికేతుడు మళ్లీ నన్నెవరికిస్తావు నాన్నా”? అని అడిగినాడు. “సహనావవతు......” మొదలైన శాంతి మంత్రాలతో ప్రతిధ్వనిస్తున్న యాగశాలలో ఉన్న వాజశ్రవసుడు సహనం వహించాడు. తండ్రికి మహా పుణ్యాన్ని ఎలాగైనా కట్టబెట్టాలని దృఢనిశ్చయంతో ఉన్న నచికేతుడు మూడవమారు అదే ప్రశ్నవేశాడు. సహనము కోల్పోయి వాజశ్రవసుడు “నిన్ను యమునికిస్తాను”** అని అన్నాడు!

**“అయ్యో! కోపముతో నేనెంత మాటన్నాను? ఆహా! తన కోపమే తన శత్రువు అను సూక్తిని చిన్నప్పటినుంచి వింటూ వచ్చినా ఒక్కక్షణం సహనాన్ని కోల్పోయి ఎంత తప్పు చేశాను!”** అని బాధ పడ్డాడు వాజశ్రవసుడు. నచికేతుడు తన మదిలో **“దానమిచ్చేటపుడు గ్రహీతకు అక్కరకు వచ్చే వస్తువును ఇవ్వాలి. నా వంటి సామాన్యుడు ధర్మప్రభువైన యమునికి ఏమి అక్కరకు రాగలను? అయిననూ పితృవాక్యపాలనమే తనయుల ధర్మం”** అనుకుని చింతుస్తున్న తండ్రిని చూచి **“తండ్రీ! విచారించ వలదు. మన పూర్వీకులందరూ సత్యనిష్టాగరిష్టులు అన్నమాటను ఎన్నడూ జవదాటి ఎరుగనివారు. సత్యమే ఈ చరాచర సృష్టికి ఆధారము. సత్యభ్రష్టుడైన వానికి నరకము తప్పదా! తండ్రీ! నీ వాడిన మాటను నే సత్యము చేసెదను.నా కై విచారించకుము. పైరు మొలచి పండి ఆపై ఎలా జీర్ణమౌతుందో అదేవిధముగా పాంచ భౌతిక శరీరము పుట్టి పెరిగి మరల ఆ పంచభూతములలోనే లీన మగును కదా! కావున ఈ శరీరము శాశ్వతము కాదు. సత్యమొక్కటే శాశ్వతము. సత్యమే భగవంతుడు. కనుక విచారించక యముని వద్దకు పోవుటకు ఆజ్ఞనొసంగుము”.** ఇలా తన అమృత వాక్కులతో సుధావర్షమును కురిపించినాడు నచికేతుడు. ఎలాగైతే దశరథమహారాజు మహాదు:ఖముతో దాశరథిని కానలకు పంపినాడో అలా వాజశ్రవసుడు నచికేతుని యముని వద్దకు పంపినాడు. ఆ యమపురమునకు దారి అతి దుర్గమనైనది. ఎంతో పుణ్యశీలురు కూడా సులభముగా దాటలేని వైతరణీ నదిని నచికేతుడు తన సత్య సందత్వ పితృభక్తి ప్రభావములచే సునాయాసముగా దాటి యమపురిని చేరినాడు. యమధర్మరాజు నగరములో లేరని తెలుసుకొని, ద్వారము వద్ద నిరీక్షించినాడు. మూడు రోజులు అన్నపానీయాదులు లేకుండా ఆ పసివాడు కాలునికై నిరీక్షించినాడు. మూడు

**మిగతా ప్రక్క పేజీలో . . .**

**32వ పేజీ తరువాయి . . .**

రోజులకు ధర్ముడు వచ్చినాడు. మహా తేజస్సుతో అగ్ని వలే వెలిగి పోతున్న నచికేతుని చూచి **"అయ్యో! తెలియకనే నావలన ఎంత అపరాధము జరిగినది? ధర్మానికి రాజునైననా ఇంటనే ఇంతటి అధర్మము జరిగినదే! ఇంటివారిచే తప్పు జరిగినా ఆ తప్పుకు బాధ్యుడు యజమానియే కదా! అగ్ని తుల్యుడైన అథిది ఎవరింట్లో వస్తుంటాడో వాడి ఇష్టా మూర్తులు, పుత్రులు మొదలైన సంపదలు నశిస్తాయి కదా! నిప్పుని తెలిసి తాకినా, తెలియక తాకినా కాలక మానదు.అటులే తెలిసి చేసినా,తెలియక చేసినా తప్పుకు శిక్ష అనుభవింపక తప్పదు. ఈ అధర్మ కార్యానికిఫలితము నాకు రాక మానదు. ఇప్పటికైనా ఆ అతిధునికి అర్ఘ్యపాద్యాదులిచ్చి సత్కరించెదను"** అని నిశ్చయించి యముడు నచికేతుని వద్దకు వెళ్ళి **"ఓ బ్రహ్మీన్! అభ్యాగత: స్వయం విష్ణు: కావున చిన్నవాడివైనా నీకు నమస్కరిస్తున్నాను. నా నమస్కారమును స్వీకరించుము. ఇంటికి వచ్చిన అతిధి అగ్నిదేవునితో సమానుడని తెలిసి కూడా నిన్ను మూడు దినములు నిరీక్షింప చేసినాను. నన్ను క్షమించు. నాకు శుభం కలిగేటట్లు ఆశీర్వదించు.మూడు రోజులు నిన్ను కష్ట పెట్టినందుకు ప్రాయశ్చిత్తముగా నీకు మూడు వరాలు ఇస్తాను.కోరుకో"**అని అన్నాడు.

వంశదీపకుడైన నచికేతుడిలా కోరినాడు **"ఓ యమధర్మరాజా! మా తండ్రిగారు ఆందోళనా రహితుడు శాంతచిత్తుడు అగునట్టు ఆశీర్వదించుము. నేను ఇంటికి చేరిన తరువాత ఆయన నాపై కోపమును విడుచునట్లు ఆశీర్వదించు. నాకు అగ్ని విద్యను ఉపదేశించు"** అని కోరినాడు. యముడు ఆ వరములను ప్రసాదించి మూడవ వరమును కోరుకోమన్నాడు. అపుడు నచికేతుడు **స్వామీ! ఆత్మ శాశ్వతమని, కొందరు కాదని మరికొందరు అంటున్నారు. ఈ సందేహము తీరునట్లుగా నాకు అతి రహస్యమైన బ్రహ్మవిద్యను ఉపదేశించుము".** ఆత్మవిద్యను యోగ్యతార్హతలున్నవానికే బోధించాలి. అనర్హునకు బోధించిన ఆతనికి సమాజమునకు హానికరము అని ఎరిగిన యమధర్మరాజు నచికేతుడు జ్ఞానోపదేశానికి అర్హుడో కాదో అని పరీక్ష చేసినాడు. **"ఈ విద్య నేర్చుకొనుట చాలా కష్టము. ఇంకేదైనా కోరుకో. ఉత్తమ సంతానం,ఏనుగులు,గుఱ్ఱాలు,ఆవులు,సిరిసంపదలు ఇంకా మానవులకు దుర్లభమైన భోగభాగ్యాలనేనా కోరుకో తీరుస్తాను. ఈ భూ మండలాన్నంతా కోరినా ఇస్తాను. దీర్ఘాయువు, చిరంజీవత్వము కోరుకొనుము ప్రసాదించెదను. కానీ, ఆత్మ విద్యను కోర వద్దు"** అని ప్రలోభ పెట్టినాడు కాలుడు. ధీరుడైన నచికేతుడు ఐహికార్థాలను తృణప్రాయముగా ఎంచి ఆత్మ విద్య నేర్పుటకు ఉత్సుకతను చూపించినాడు. నచికేతుని పట్టుదల చూచి సంతోషించి ప్రలోభాలకు లొంగని అతడు అర్హుడని నిశ్చయించి ఆత్మవిద్యను నేర్పినాడు.

***పిల్లలూ ఈ కథలోని నీతులను మరొక్కమాటు చూద్దాము:***

**1.**దానమిచ్చే సమయములో మన వద్దనున్న వానిలో మంచివి గ్రహీతకు ఉపకరించేవి ఇవ్వాలని నచికేతుడు మనకు బోధించినాడు. ఇదే ఉత్తమ దానము యొక్క లక్షణము.

**2.**పితృవాక్య పాలనము తనయుల ప్రథమ కర్తవ్యము. అంతే కాక, తండ్రి అడగకుండనే తండ్రికి హితవు (ప్రియముకాదు) చేయాలని తపించే వాడు ఉత్తమ పుత్రుడు. శ్రీరాముడు, భీష్మపితామహుడు, నచికేతుడు ఈ త్రోవకు చెందిన వారు. నచికేతుడు తండ్రికి పూర్ణదాన ఫలం ఇప్పిద్దామని దృఢ సంకల్పము చేసినాడు.తండ్రి అన్న మాటను సత్యం చేయుటకు తన ప్రాణాలనే తృణప్రాయముగా ఎంచి యమపురికి బయలుదేరినాడు. ఇట్టి పితృభక్తి పరాయణులు మనకు ఆదర్శప్రాయులు.

**3.**కోపము ఒక్కనిముషములో ఎంత తప్పునైనా చేయిస్తుంది. వాజశ్రవసుడు సహనం వహించక **"యమునికిస్తాను"** అనీ, తరువాత పశ్చాత్తాప పడినాడు. కాబట్టి మనము ఎల్లప్పుడూ శాంత చిత్తములో ఉండాలి.

**4."అభ్యాగత: స్వయం విష్ణు:** అన్న సూక్తిని మనకు భోదించిన యమధర్మరాజు అథిధిని నిరీక్షింప చేయవలసి వచ్చినదే అని ఎంతో బాధ పడ్డాడు. దిక్పాలకుడు అయి కూడా **"నన్ను క్షమించు"** అని ఒక పసి బాలుడితో అన్నాడు.

**5.**ఎన్నో విషయములు తెలిసినా నచికేతుడు **"నావంటి సామాన్యునితో యమునికేమి అక్కర"** అని అనుకొని తన వినయ వైఖరి వాడి మనకు బోధించి నారు.

## ఆరోగ్య యజ్ఞం

### ఇవి తింటే నో టెన్షన్

**చ**దువు, కెరీర్, ఉద్యోగం,.. వీటన్నింటితో స్వారీ చేస్తున్న యువతీయువకుల్ని మానసిక ఒత్తిళ్ళు పట్టి పీడిస్తుంటాయి. బిజీ లైఫ్ లో పడిపోయి.... సమతుల్య ఆహారము తీసుకోక పోవడంవల్ల అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. కేవలం ఒత్తిళ్ళను అధిగమించేందుకు ఈ టిప్స్ అనుసరిస్తే చాలు అంటున్నారు పోషకాహార నిపుణులు.

**డార్క్ చాకోలెట్ :** ఒక్కోసారి మనసు ఉద్వేగ భరితంగా వుంటుంది. తద్వారా మనసు పాడవుతుంది. ఈ రెండు సమస్యల్ని అడ్డుకునే గుణం **డార్క్ చాకోలెట్‌కు** ఉంది.

**ఆల్మండ్:** విటమిన్ ఇ, విటమిన్ బి లతో పాటు అనేక పోషకాలు ఆల్మండ్స్ వల్ల లభిస్తాయి. మానసిక ఒత్తిడి సమయంలో ఇమ్యునిటీ దెబ్బతినకుండా కాపాడతాయి.

**స్వీట్ పొటాటో:** ఇమ్యునిటీని పెంచే అధిక ఖనిజాలు చిలగడ దుంపల్లో అధికం. ఇవి ఒత్తిడి మీద యుద్ధం చేస్తాయి. బాగా వుడికించిన దుంపల్ని అపుడపుడు తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మంచిది.

**గుడ్ ఫ్యాట్:** సంతృప్త కొవ్వును అందించే వాటిలో **అవకాడో** చెప్పుకోదగ్గది. కనీసం రోజూ సగం అవకాడో తిన్నా కూడా ఎంతో ప్రయోజనం వుంది. మానసిక ఒత్తిడి తగ్గాలంటే దీన్ని తప్పక తినాలి. మంచి కొవ్వు కోసం ఆలివ్ ఆయిల్, ఫిష్ ఆయిల్ వాడండి.

**షుగర్:** మీ శరీరం ఉరక లెత్తే ఉత్సాహంతో ఉండాలంటే తగినంత షుగర్ కూడా అవసరం. అది కూడా న్యాచురల్ షుగర్ అయితేనే మంచిది. తాజా పండ్లు, ఎండు ఫలాలు, అడవి తేనె మంచివి. తేనె తీసుకోవడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రాత్రి పూట మంచి నిద్ర కలుగుతుంది. రోజుకొక స్పూను తేనె తీసుకోవడం వలన ఒత్తిడిని అధిగమించ వచ్చును.

**తాజా కూరగాయలు:** ఫోలిక్ యాసిడ్ మెగ్నీషియం పుష్కలంగా వున్నపుడు శరీర శక్తి పుంజుకుంటుంది. మెంతి కూర, బచ్చలికూర, పాలకూర వంటి డైలీ డైట్‌లో భాగం చేయండి. వీటిలో పైన చెప్పిన పోషకాలు పుష్కలం, ఈ ఖనిజాలు తీసుకోవడంవల్ల మానసిక సమతుల్యత సైతం ఏర్పడుతుంది. ఇలాంటి ఆకు కూరల్ని రోజుకు ఒక కప్పు చొప్పున తీసుకుంటే ఎంతో మంచిది.

### నిద్రాయోగం

**అ**లసిన శరీరానికి, బరువెక్కిన మనసుకు నిద్రను మించిన సుఖమేముంది? కానీ కొందరికి నిద్రమాత్రలు వేసుకుంటే తప్ప నిద్ర పట్టని స్థితి వుంటుంది. అలాంటి వారు ఈ క్రింది ఆహార పానీయాలు తీసుకుంటే సుఖంగా నిద్రించవచ్చు.

**బాదం:** వీటిలో మెగ్నీషియం సంవృద్ధిగా వుంటుంది. దీనివలన కండరాలు ఉపశమనానికి గురై, హాయిగా నిద్ర పడుతుంది. ఇందులోని గ్లూకోజ్‌తో శరీరం శక్తివంతమై నిద్ర లేవగానే శరీరం ఉత్సాహంగావుంటుంది.

**పాలు:**పాలల్లో వుండే కాల్షియంలో నిద్రను క్రమబద్ధం చేసే గుణం వుంది. ఇది శరీరంలో మెలటోనిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. పైగా పాలల్లో ట్రిప్టోటిన్ లనే అమినో యాసిడ్ వుంటుంది. ఇది సెరటోనిన్ అనే న్యూరో ట్రాన్స్‌మీటర్‌ను బ్రేక్ చేస్తుంది. ఈ ట్రాన్స్ మీటర్‌కు మనసును ప్రశాంత పరిచే గుణం వుంది. ఇది శరీరం విరామం పొందటానికి నిద్రలోకి వెళ్ళటానికి తోడ్పడుతుంది.

**వాల్నట్స్:**నిద్ర, మెలకువల్ని నియంత్రించే మెలటోనిన్ అనే హార్మోన్ ఈ వాల్నట్స్‌లో వుంటుంది. నిద్ర లేమితో బాధపడే వారు నిద్రకు ఉపక్రమించే ముందు నాలుగు వాల్నట్సు తింటే సరిపోతుంది.

**వెన్న:**కాల్షియం ఎక్కువగా ఉండే వెన్నలో కూడా నిద్రను క్రమబద్ధం చేసే మెలటోనిన్ హార్మోన్ ఉంది. ఇష్టమైన స్నాక్స్ మీద వెన్న రాసుకుని తినేస్తే బాగా నిద్ర పడుతుంది.

**జాస్మన్ రైస్:**నిద్రలేమికి గొప్ప ఔషదం జాస్మన్ రైస్. ఇది శరీరంలోని ట్రిప్టోపాన్ విలువల్ని పెంచుతుంది. ఇది కూడా సెరటోనిన్ అనే హార్మోన్‌ని బ్రేక్ చేస్తుంది. దాని వల్ల బాగా నిద్ర పడుతుంది.

**అరటిపండ్లు:**అరటి పండ్లలో మెగ్నీషియం, పొటాషియం ఎక్కువగా వుంటాయి. ఈ రెండింటికీ కండరాలకు ఉపశమనం కలిగించే గుణం ఉంది. ఫలితంగా మంచి ఘాఢమైన నిద్ర కలుగుతుంది.

**తేనె:**తేనెలో ఇన్సులిన్ పెంచే గుణం వుంది. ఇన్సులిన్‌కు సహజంగానే ట్రిప్టోఫాన్ విలువల్ని పెంచి మనసును ప్రశాంత పరిచే తత్వం ఉంది. ఫలితంగా నిద్రకు మార్గం సుగమమౌతుంది.

**చెర్రీలు:** వీటిలో నిద్రను క్రమబద్ధంచేసే మెలటోనిన్ ఉంటుంది. మీరు నిద్ర లేమితో బాధపడుతూ వుంటే నిద్రవేళకు గంటముందు కొన్ని చెర్రీలు తినేస్తే చాలు హాయిగా నిద్రలోకి జారుకోవచ్చు.



# జనవరి నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త :

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

### మేషం :



అన్న వస్త్రాలు సరిగా సమకూరని కాలము. అనవసర విషయాలలో అపవాదులు బాగా వస్తాయి. అంతేకాక మితభాషణ చేయవలసిన అవసరం ఎక్కువ. యితర వ్యవహారముల మీద ఎక్కువ దృష్టి ఉంచుతారు. ఉద్యోగ వ్యాపార విషయముల యందు ప్రత్యేక దృష్టి ఉంచండి. మితంగా ప్రయాణాలు చేయండి. ఋణములు యిచ్చి పుచ్చుకోవడంలో ప్రత్యేక దృష్టి ఉంచడం అవసరం. విద్యార్థులకు కాలము అనుకూలమే. ఆర్థిక విషయాలయందు కొంచెం జాగ్రత్త పడవలెను. విచిత్రంగా ఖర్చులు అనుకోకుండా వస్తుంటాయి. ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. గాయం బాధ ఎక్కువ అవుతాయి. జాగ్రత్తగా మెలగండి.

### వృషభం:



తెలివి, ధైర్యం రెండూ ప్రయోగిస్తారు. కానీ పనులు ఆలస్యం అవుతూనే ఉంటాయి. చాలా విచిత్రమయిన ఫలితాలు అందుకుంటారు. అందరితోను స్నేహంగా ఉంటారు. శుభకార్య పుణ్యకార్య ప్రయత్నాలు శ్రమను కలిగిస్తాయి. కుటుంబ సభ్యులు సరిగా సహకరించరు. ఉద్యోగం, వ్యాపారం అంశం మీద ఎక్కువ దృష్టి ఉంచాలి. మీకు అందరి నుండి అన్ని విషయములలో ఒత్తిడి తప్పదు. ఋణ ఒత్తిడి ఉంటుంది. విద్యావ్యాసంగం అనుకూలమే. ఆర్థిక విషయంలో ఏ మాత్రం యిబ్బందులు ఉండవు. కానీ జీర్ణ సంబంధంగా యిబ్బంది రాగలదు.

### మిధునం:



తెలియకుండా చేసిన పొరపాట్లవలన ఎన్నో చికాకులు పొందుతారు. యింటిలోగానీ, క్షేత్రములలో గాని యజమాని వలన కలహములు పొందుతారు. మితభాషణ చాలా అవసరం. భార్యా పుత్రుల ద్వారా కుటుంబ వాతావరణం అనుకూలం లేక మీరు ప్రశాంతత కోల్పోయే అవకాశం ఉన్నది. తరచుగా నిరుత్సాహ పడతారు. అయితే ఉద్యోగం, వ్యాపారం ఋణం విషయములు బహు అనుకూలంగా ఉంటుంది. విద్యార్థులకు కాలం అనుకూలము. ఆర్థిక విషయంలో ప్రత్యేక యిబ్బందులు ఉండవు. కానీ మానసిక చికాకులు ఎక్కువ అవుతాయి.

### కర్కాటకం:



ఓర్పు, నేర్పు కూడా ప్రదర్శించి ధైర్యంగా పనులు చాలా బాగా పూర్తి చేసుకుంటారు. ఆనందంగా పనులు కూడా పూర్తి అవుతాయి. అంతేకాక ఉద్యోగ విషయముగా మరియు వ్యాపార విషయంగా అధికారుల తోటి వారు బాగా సహకరిస్తారు. కుటుంబవిషయంలో శుభకార్య విషయం, ఋణ విషయం అన్నీకూడా సానుకూల ఫలితాలు అందుకుంటారు. సుఖజీవనం చేస్తారు. విద్యా వ్యాసంగం అనుకూలంగా నడుచును. ఆరోగ్య విషయంలో అంతా శుభప్రదమే. ప్రశాంతంగా ఉంటుంది. అన్నీ విషయములు సానుకూలమే.

### సింహం :



సుఖ శాంతులతో కాలక్షేపం చేస్తారు. ఏపనీ తేలికగా పూర్తవుతుందో ముందుగా గుర్తించి ఆ పనులు మాత్రమే చేసుకుంటూ ప్రశాంత జీవనం చేస్తారు. వార్కర్స్‌తో సహకారం బాగుంటుంది. అందుచేత కుటుంబ మరియు శుభకార్య విశేషముల యందు చాలా సానుకూల ఫలితాలు అందుకుంటారు. షేర్ వ్యాపారులకు మంచి కాలము. మీ యొక్క ఉద్యోగ వ్యాపారంలో విశేష ఫలితాలు అందిచేదిగా ఉంటుంది. విద్యావ్యాసంగం అనుకూలమే. ఆర్థిక విషయములయందు ఆదాయం బాగుంటుంది. అవసరమయిన ఖర్చులు మాత్రమే ఉండడం విశేషం. ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. పెద్దగా యిబ్బంది ఉండదు కానీ చికాకులు ఉంటాయి.

మిగతా ప్రక్క పేజీలో . . .

## కన్య :




ప్రతి పనిలోను అధైర్యము, ధనవ్యయం, కాల యాపన ఎక్కువగా ఉంటాయి. అయితే సానుకూలం చేసుకోగలము అనే ఆలోచనలు మాత్రం మిమ్మల్ని ముందుకు వెళ్ళేటట్లు చేస్తాయి. ప్రతి సమస్యను సూక్ష్మంగా పరిశీలించి, ముందుకు వెళ్ళె లక్షణం ఉంటుంది. మీ యొక్క ఆలోచనలు చివరి పది రోజులలో వేగంగా సాగిపోయే అవకాశం ఉన్నది. విద్యార్థులకు కాలం సరిగా లేదు. ఉద్యోగ వ్యాపార విషయంలో మంచి ఫలితాలు. సాధారణ ఆర్థిక విషయముల యందు ఆదాయం సరిగా ఉండదు. ఖర్చులు తరచుగా అధికంగా ఉంటాయి. యిబ్బందికరం. ఆరోగ్య విసయంలో మీకు యిబ్బందికరమయిన వాతావరణం ఉండదు. నియమోల్లంఘన చేయకండి.

## తుల :



మంచి జీవన శైలి అందుకోవడం కోసం ఎంతో శ్రమిస్తారు. అయితే కుజ సంచారం ప్రభావం కలపరపరచే వాతావరణం మాత్రం ఎప్పుడూ ఉంటుంది. ప్రత్యేక రక్షణ ధోరణితో ముందుకు వెళ్ళకపోతే అన్నీ బాగా యిబ్బంది పెడతాయి. ఉద్యోగం మరియు వ్యాపారం కూడా శ్రమ యుక్తమే. గురు, శుక్ర బలందృష్ట్యా కుటుంబ విషయంలో ఫలితాలు అనుకూలమే అని చెప్పాలి. మరి విద్యార్థులకు శ్రమ అధికం. ఆర్థిక విషయాలయందు అనవసర ఖర్చులు ఎక్కువ . కాని ఆదాయం బాగుండడం దృష్ట్యా సమస్య తెలియదు. ఆరోగ్య విషయాలలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి. తరచుగా చికాకులు రాగలవు. కుజుడు బాగాలేడు.

## వృశ్చికం:



మంచి మంచి పనులు మీ ఆగ్రహావేశాల వలన చెడిపోయే అవకాశం ఉంటుంది. అందరితోను స్నేహంగా ఉండడానికి ప్రత్యేకంగా ప్రయత్నించండి. ఉద్యోగ వ్యాపార విషయములే కాకుండా కుటుంబ విషయములలో బహు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం, కోపం విడనాడడం అనేది చాలా అవసరం. దూర ప్రాంత ప్రయాణములు మరియు వాహన ప్రయణములు బహు జాగ్రత్త వహించాలి. విద్యార్థులకు గురు, శుక్ర బలం అనుకూలము. ఆర్థిక విషయాలయందు ఆదాయము మరియూ ఖర్చులు రెండూ మీ స్వాధీనంలోనే ఉంటాయి. అధిక స్థాయిలో ఉంటాయి. ఆరోగ్యవిషయాలలో నిత్యం జాగ్రత్తలు పాటించాలి. వాహన గాయములు లేదా యితర గాయములకు అవకాశం అధికం.

## ధనుస్సు :



కుటుంబ సభ్యులు ద్వారా అనుకోని చికాకులు రాగలవు. తరచుగా దుర్వార్తా శ్రవణం చేయవలసి ఉంటుంది. చివరి వారంలో ధైర్యం సన్నగిల్లే అవకాశం ఉంటుంది. మీ పనిముట్లు వాడకం మరియు వాహన ప్రయత్నములు వంటి విషయములలో అధికంగా జాగ్రత్తలు పాటించాలి. ఋణములు యిచ్చిన వారి నుండి అవమానములు రాకుండా జాగ్రత్త పడండి. వృత్తి విషయములలో అనుకూలములు ఎక్కువ. విద్యార్థులకు శ్రమ ఎక్కువ. ఆర్థిక విషయములయందు యిబ్బందులు ఉండవు. అలాగని ఆర్థిక వెసులుబాటు కొంచెం యిబ్బందికరమే. ఆరోగ్య విషయంలో మంచి ఫలితాలు ఉంటాయి. కాని కొంచెం జాగ్రత్తలు పాటించాలి.

## మకరం :



చివరి వారంలో వాహన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. మితిమీరిన ఆత్మ విశ్వాసం ఈ నెలలో ఏ పనిలోను పనికిరాదు. అంతా స్నేహ పూర్వకంగా ఉంటుంది. కాలక్షేపం చేయవలసిన కాలము. చివరి వారంలో మీకు విచిత్ర మయిన విషయములు ఎదురౌతాయి. కుటుంబ విషయంలో అంతా బాగానే ఉంటుంది. ఉద్యోగ వ్యాపార వ్యవహారములు చాలా తెలివిగా తేలికగా మంచి ఫలితాలు అందుతాయి. విద్యా వ్యాసంగం సరిగా సాగదు. చికాకులుంటాయి. ఆర్థిక విషయములయందు ఆదాయములు తక్కువ అయినా ఖర్చులు స్వాధీన స్థాయిగానే నడచే అవకాశం ఉన్నది. ఆరోగ్య విషయంలో అంతా శుభమే కానీ ఏదో ఉన్నట్లు భావించి యిబ్బంది యిబ్బందులు పడతారు.

## కుంభం :



అంతా శుభ ఫలితాలే అధికంగా ఉంటాయి. ఏదో విధంగా పనులు పూర్తి చేసుకోవడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెడతారు. చివరి వారం బహు అనుకూలం. ఎవరి సలహాలు సహకారము లేకుండానే అన్ని వ్యవహారములలోను కూడా పనులు వేగంగా చేయగలుగుతారు. అద్భుతమయిన ధైర్యం తెలివి ప్రదర్శించి ప్రతి పనిలోను సత్ఫలితాలు అందుకుంటారు. లాభదాయకమయిన కాలము. విద్యార్థులకు యిబ్బంది కర కాలము. ఆర్థిక విషయములయందు ఆదాయము యిబ్బంది కాదు, కాని ఖర్చులు కూడా మీ అధీనం దృష్ట్యా సుఖపడతారు. ఆరోగ్య విషయంలో ప్రమాదకరం లేదు కానీ జాగ్రత్తగా ఉండాల్సిన కాలము. నియమంగా ఉండండి.

## మీనం :



క్రమక్రమంగా పనులు వేగం అవుతాయి. అందరితో స్నేహం పెరుగుతుంది.వర్కర్స్ మరియు అధికారులు బాగా సహకరించి ఉద్యోగ విషయంగా మంచి ఫలితాలు పొందేలాగా చేస్తారు. కుటుంబ సభ్యులు అప్పుడప్పుడు చికాకులు సృష్టించినా మొత్తం మీద మంచి ఫలితాలే అందుతాయి. మంచి కార్యములు చేయడం, సంఘంలో గౌరవ మర్యాదలు పెంచుకోవడం వంటివి బాగా ఉంటాయి. విద్యార్థులకు గురు, శుక్ర బలం అనుకూలం. ఆరోగ్య విషయములో కూడా ఏదో తెలియని బాధ, చికాకులు తప్పనిసరి. అయితే అవన్నీ దాటతారు.

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వరులు :

**1.**వైదికి,వెలనాడు,హరితస, శ్రిష్టి ఆదిత్యకిరణ్,30-12-1979, రాత్రి. 10.45, రోహిణి-1వ పాదం,5.8",బి.ఏ(యం.ఏ (ప్రైవేటుగా), ఫ్యాన్సీ షాపు,యల్.ఐ.సి. ఏజెంటు,నెలకు.20వేలు,**కా.వి:** 10వతరగతి/ఇంటర్/ డిగ్రి,**కాంటాక్టు:** యస్. లక్ష్మీప్రసాదు,లక్ష్మీగ్రాండు అపార్టుమెంటు,అన్నపూర్ణ నగరు,5/5,ఫ్లాట్ నెం.102,గోరంట్ల, గుంటూరు-34, సెల్:9966 766417,ఫోన్: 0863-2353603(6-6)

**2.**వైదికి,శ్రీవత్సస,తంగిరాల నాగ వెంకట వినోద్‌గిరి,18-12-1985,విశాఖ-4వ పాదం,ఉదయం:10.20,బి.పి. సి.పి.జి.,5.11", ఎరుపు, ఫియోథెరిపి డాక్టర్,జీతం: నెలకు-రూ.25వేలు,కా.వి: ఏదైనా డిగ్రి,కాంటాక్ట్:ౌజశ్రీనివాస్,ఇంటి నెంబరు: 6/158/1,బాల సరస్వతి నగర్,మల్కాజ్‌గిరి,హైదరాబాద్-47,సెల్:8121587397.

## వధువులు :

**1.**ఆరువేలనియోగులు,కౌండిణ్యస,మానప్రగడ సత్యపూజ సింధూజ,22-7-1996,హస్త,బి.ఏ.,(మొదటి సంవత్సరం),తెలుపు,కా.వి: ఏదైనా స్థిరమైన ఉద్యోగం,సొంతిల్లు,ఏదైన డిగ్రి,కాంటాక్ట్: మానప్రగడ కిరణ్‌కుమార్,కేరాఫ్ అమిరపు సత్యనారాయణ మూర్తి,పద్మావతి ఆర్కెడ్,4వ అంతస్థు,ఫ్లాట్ నెం.401,సాయినాథపురం, కాలని,ఆపోజిట్ వాటర్‌ట్యాంకు ఏ.యస్.ఆర్.ఓ నగర్,సికింద్రా బాద్,సెల్:9848709436,9349229345.

జనవరి 24వతేదీనమద్రాసులో తెలుగు బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో పెళ్ళిచూపులు-వివాహ నిశ్చయం,వధూవరుల పరిచయవేదిక నిర్వహిస్తున్నారు.చెన్నైయ్‌లోనా టి.నగర్‌లోగల శ్రీరామకృష్ణమిషన్‌వారి ఇన్‌ఫోసెస్ హెూలులో జరుగుతుంది.
వివరాలకు: 9962768790ను సంప్రదించవచ్చు.

**ఇంటర్‌నెట్‌లో మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాల రిజిస్ట్రేషన్‌కు రూ.1050/-మాత్రమే.3నెలలు ఇంటర్‌నెట్‌లోను,ఫోటోతో 3నెలలు పత్రికలోను ప్రచురించి,
3నెలలు పత్రిక పంపబడును.
సెల్:9966250595

**కుజదోషం ఉన్నవారు ప్రతినిత్యం కాత్యాయిని దేవి ముందు కొబ్బరినూనెతో దీపారాధన చేస్తే వారికి త్వరగా వివాహం జరుగుతుంది.**

**కొద్ది కాపీలే ఉన్నాయి!**

**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3**

500మంది అమ్మాయిలు+ 300 అబ్బాయిల వివరాల జాబితా
వెల రూ.200/-యం.ఓ చేసిన కొరియర్‌లో పంపుతాము.

**వివరాలకు:**
యజ్ఞోపవీతం,శివాలయం వీధి,
మార్కాపురం-523316,ప్రకాశంజిల్లాను
సంప్రదించండి!

**బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రము**

**మీ చిన్నారుల ఫోటో పూర్తి**



**వివరాలతో
సంప్రదించండి -**



**వార్ని గృహస్థులను చేయండి !
తనువు-మనసులను కలిపి ఒకటిగా చేసే
"వివాహ కళ్యాణ బంధమ్"
శర్మ పింగళి**

**E.mail: vivahakalyanabandam@gmail.com**
**Cell:7569142968.**

(6-5)

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**



# బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్



శ్రీ.ఎ. సుదర్శనరావు, బి-17,యఫ్:2,కేంద్రీయవిహార్,మియాపూర్,హైదరాబాద్-500049.
ఫోన్: 040-23046192,సెల్:9963203924.

## వధువులు:

**1.** వై.ములికినాడు,భరద్వాజస,బి.కౌముది,16-9-1987,రాత్రి 2.10, కర్నూలు,ఆరుద్ర-3,5.3”,యం.బి.బి.యస్,**కా.వి:**మెడికో పనిచేయుచున్నవారు,యం.డి/యనస్తేషియా,**కాంటాక్టు:** తండ్రి: రాఘవశర్మ, కర్నూలు,సెల్:9490552488,8008959269.

**2.** ఆరువేల నియోగులు,వల్లూరి లక్ష్మీభార్గవి,16-1-1990,ఉదయం: 11.12ని॥లకు,,కాకినాడ, 5.4”,బి.ఫార్మశి,కావి: సాఫ్ట్‌వేర్/ మెడికో,శాఖ,ఉప శాఖలు, **కాంటాక్టు:**తండ్రి:రామచంద్రన్,కాకినాడ, సెల్:8790 726672, 9063 358322.

**3.** బాదనారాయణ,ములికినాడు,వైదీకి,హైమభార్గవి,2-3-90, రాత్రి.3.30,అనంతపురం,భరణి-2, 5.2”, బి.టెక్, (సి,యస్.సి), హైదరా బాద్‌లో ఉద్యోగం,నెలకు.25వేలు,**కా.వి:**సాప్టువేరు,బి.టెక్,ఉ ద్యోగి,శాఖ/ఉపశాఖలు,**కాంటాక్టు:**తల్లి శ్రీదేవి,హైదరాబాద్,సెల్: 0988587935.

**4.** శ్రీవత్సస, గోల్కొండ వ్యాపారులు, డాక్టర్.పునుగుపాటి సుమ, తెలుపు,14-4-1989,ఉద॥9.05,విశాఖపట్నం, పుష్యమి-4,బి.డి. యస్, 5.4, బెంగుళూరులో హెల్త్‌కేర్ హాస్పటల్‌లోఉద్యోగం, నెలకు. రూ.30 వేలు, **కా.వి.:**శాఖ,ఉప శాఖలు,డాక్టరు/ ఇంజనీరు/ గవర్న మెంటు/ బ్యాంకు ఉద్యోగం,**కాంటాక్ట్:** తండ్రి:పి.నాగేశ్వరరావు, విశాఖపట్నం,సెల్:89125 40100.

**5.** కాశ్యపస,నందవరీక(ని),సుంకేసుల అనూష,3-10-1989, స్వాతి-4వ పాదం,5.0”,యం.టెక్,కా.వి:శాఖ/ ఉపశాఖ/,పి.జి. ఇంజనీరు,కాంటాక్టు: యస్.రాము,మహబూబ్‌నగర్,ఫోన్: 08542 247527,సెల్:9491307175,9440636965.

## వరులు:

**1.** కౌండిన్యస,వైదీకి,శిష్టలాశ్రీమన్నారయణమూర్తి,6-1-1962,తెనాలి,5.6”, ఎరుపు,కాట్రింగ్,హైదరాబాద్,నెలకు రూ.25వేలు,యమ్.ఏ.,(ఎకనామిక్స్), **కా.వి:**గృహిణి,డిగ్రి,శాఖాభేదం లేదు,**కాంటాక్టు:**సెల్: 9849920726.

**2.** కౌండిన్యస,వూదికి,చల్లా నీలవెంకట శేషు,15-8-1986, ఆరుద్ర-2, 5.5”,ఛామనచాయ,**కా.వి:**శాఖబేధంలేని వైదీకి,ఇంటరు,తెనాలి**కాంటాక్టు:** యస్.వి.శర్మ, తెనాలి,సెల్: 9912416524.

**3.** కౌండిన్యస,6000ని॥,పొత్తూరి వెంకటశ్రీరామ్,20-10-1988, శ్రావణం-4,ఉద॥।4.30,విశాఖపట్నం,5.11”,బి.టెక్., (సి.యస్. సి),టి.సి.యస్,సాప్టువేర్, యు.యస్.ఏ.,హైదరాబాద్,నెలకు.రూ.70వేలు, సొంత ఇల్లు,**కాంటాక్టు:** తండ్రి: పూర్ణచంద్రరావు, గుంటూరు,సెల్: 9849668985.

**4.** శాలంఖ్యాయనస,గోల్కొండవ్యాపారులు,తక్కెళ్ళపాటి కళ్యాణ్, 21-11-86,ఉద॥ 11.35,కాకినాడ,పునర్వసు-4, 6.2”,బి.టెక్. బయో టెక్నాలజి, టాటా (టెస్ ఏజెన్సీ) ఖటాన్‌దోహ,నెలకు రూ.75వేలు**కా.వి.**ఉద్యోగని,మంచి కంపెని, **కాంటాక్టు:** తండ్రి: టి.సన్యాసిరావు,విశాఖపట్టణం, సెల్:96190 56759.

**5.** కాశ్యపస,ఆరువేల నియోగి,ఏడిద రవికుమార్, 28-6- 1981,రాత్రి: 10.20,హైదరాబాద్, కృత్తిక-2వ పాదం,5.6”, బి.ఏ., గవర్నమెంటు పి.డబ్లుడి అండ్ ఆర్ అండ్ బి సీనియర్ అసిస్టెంటు,నెలకు రూ.30వేలు, **కా.వి:** అదేశాఖ/ఉపశాఖ,డిగ్రి/ఉద్యోగం, **కాంటాక్టు:** తల్లి: శారద, హైదరాబాద్,సెల్: 89770 28681,సెల్:92468 28681.

**6.** శటమర్షణ,శ్రీవైష్ణవ,వడగం,సుంకేసుల ప్రశాంత్,17-9-87,ఉ ద॥2.42, కడప,ఆరుద్ర-4, తెలుపు, 6.0”,బిటెక్,(యు.యస్.ఏ), 4000డాలర్లు,**కా.వి:** ఉద్యోగి,శాఖాభేదం లేదు,**కాంటాక్టు:**తండ్రి లేటు సీతారామచారి,తల్లి హేమలత, మహబూబ్ నగర్,సెల్: 9494017700.

**7.** శాంఖ్యాయనస,ఆరువేలు.నియో.అడవి శివనాగరాజు,తండ్రి లేటు రాజు, 13-8-74,రేవతి-3,5.6”,యం.కామ్.,యం.బి.ఏ.,మెడిపల్యుస్ పుడ్‌లో ఉద్యోగం,నెలకు.రూ.30వేలు,హైదరాబాద్**కా.వి:**గృహిణి,ఇంటర్/ డిగ్రి,**కాంటాక్టు:** హైదరాబాద్, సెల్: 9492081061,040- 2304 4015.

**8.** భారద్వాజస,ఆరువేలు,నియో॥,కొర్రపాటి రాజశేఖరు,11-8-73, రాత్రి.4.07, సత్తెనపల్లె,పూర్వాభద్ర-4,5.7”,బి.టెక్,వ్యాపారం,నెలకు రూ.70-80వేలు, **కా.వి:**శాఖాభేదం లేదు,గృహిణి**కాంటాక్టు:**తండ్రి సీతా పతిరావు, హైదరా బాద్,,సెల్:9618784111.

**9.** భరద్వాజన,ఆరువేలు,నియో॥,కొర్రపాటి శ్రీనివాసమూర్తి,9-4-1967, ఉ॥6.12,చీరాల,ఉత్తరాషాడ-4,5.5”,అందం,బి.ఏ.,వ్యాపారం,**కా.వి:** శాఖ,,డిగ్రి/ఇంటరు,హైదరాబాద్,**కాంటాక్టు:**సెల్:9618284111,

**10.** కౌండిన్యస,ఆరువేలనియోగులు,దేశిరాజుసునీల్ చంద్రశేఖర్,5-4-1985, మధ్యా॥ గం.12.40,హస్త-3పాదం, విజయవాడ,యమ్. యయస్.ఆస్ట్రేలియ, సాప్టువేర్ ఇంజనీరు, మల్టీనేషనల్ కంపెని,హైదరా బాద్,**కా.వి:** సాప్టువేర్, బ్యాంకు ఉద్యోగం,అదేశాఖ, **కాంటాక్టు:**తండ్రి భాస్కరరావు, హైదరాబాద్, సెల్:950545 8654,040-24046971.

**11.** ఆ.ని,భరద్వాజ,ఉండవల్లి నవీన్ కుమార్,20-6-1985, పునర్వసు-4 పాదం, ఎరుపు,5.9”,బి.టెక్,మెకానికల్,విప్రో సాఫ్ట్‌వేర్ ఇంజ నీరు,హైదరాబాద్,టీమ్ లీడర్,వార్షికంగా రూ.8.5 లక్షలు,ఆస్తిపాస్తులు కలవు,**కావి:** అదేశాఖ,డిగ్రి/సాఫ్ట్‌వేర్,**కాంటాక్టు:** తండ్రి: వుండవల్లి శేష ప్రసాదు, సెల్:08645-272312.

**యజ్ఞోపవీతం వారి**
**వివాహబంధం-4విడుదయ్యింది**
వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది.
వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-
**యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.**

## పురోహితుడను నే పురోహితుడను . . .



**పు**రోహితుడను  పురోహితుడను
***పురోహితుడను నే పురోహితుడను***
పురమునంతటి హితము గోరే పురోహితుడను
***నే పురోహితుడను నే పురోహితుడను నే పురోహితుడను***
పుట్టుటకు గిట్టుటకు అత్తింటా మెట్టుటకు
దేనికైన వెనుకాడక మీ ఇంటికి వచ్చువాడను
నామకరణం అన్నప్రాశణ రజస్వలా సీమంతాదులు
అన్నిట్లో మంచి కోరి మీ ముందుండి నడుపు వాడను
***పురోహితుడను నే పురోహితుడను***
ఉపనయనం వివాహం తోడ కర్మ శ్రాద్ధ కర్మ
శుభాశుభమేదైనా సంకోచించక వచ్చువాడను
అభిషేకం అర్చన వ్రత హెూమాదులు చేయమంటు
దైవ కార్య చింతనకై నిరంతరము శ్రమించువాడను
***పురోహితుడను నే పురోహితుడను***
గ్రహచారం జ్యోతిష్యం వాస్తు ప్రశ్నా ఫలమంటూ
బాధలనే కనుగొని మార్గ నిర్దేశన చేయువాడను
జాతక దోషాలు అయిన వర్తమాన గ్రహ దోషాలు అయిన
శాంతి దానాదుల ద్వారా దోషాలను స్వీకరించు వాడను
***పురోహితుడను నే పురోహితుడను***
రాత్రనకా పగలనకా ఎండనకా వాననక
నా యింటా కార్యమొదిలి నీ యింటికి వచ్చువాడను
మీ క్షేమంకోరి నేను బ్రహ్మచారిగ మిగిలి పోతె
జీవితాన్నే ధారపోసే
***పురోహితుడను***
***నే పురోహితుడను***

**– ప్రణీత శర్మ**

**ఫోటోతో రూ.200/- ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధం పేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**
**వధువు / వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తిపేరు:..........................................................
పుట్టిన తేది:........................ నెల:............................సంవత్సరం:..............................
శాఖ................................ గోత్రం:............................నక్షత్రం:................................
చదువు:.......................................
ఎత్తు:..............................రంగు:...........................
ఉద్యోగ వివరాలు:..............................................జీతం వివరాలు (నెలకు)రూ..................
కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:........................................................
..........................................................................................................
పూర్తి చిరునామా:: –.............................................................................
..........................................................................................................
ఫోన్:...........................సెల్:..............................మీరు యం.ఓ.చేసినతేది:..................

**<u>గమనిక:1.</u> ఈ కూపన్ కట్‌చేసి, <u>ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-</u>**
**ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఫోటోతో ప్రచురించుటకు నెలకు రూ.200/-లు పంపాలి)**
**2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై విడిగా వ్రాసి పంపవచ్చు. అయితే పైన పేర్కొన్న అన్ని వివరాలు వుంటేనే ప్రచురితమగును.**

*సంబంధిత వ్యక్తి సంతకం*

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**

Cell : 9966250595, 9912417906



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం,ప్రకాశం జిల్లా.

శ్రీశైల మహాక్షేత్ర ప్రాగ్ద్వారమైన, త్రిపురగిరిపై వెలసిన త్రిపురాంతక స్వామి, మహామహిమాన్విత శ్రీ బాలాత్రిపురసుందరీదేవి వెంచేసియున్న ఈ క్షేత్రంలో గత 5 సంవత్సరాలుగా బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం నిర్వహిస్తున్నాము.

Website : www.tripuranthakambrahmanasatram.com E-Mail : abnas.tripuranthakam@gmail.com

**దాతలకు మహదవకాశం !** **నిత్య అన్నప్రసాద వితరణ**

ఈ పథకం ద్వారా భక్తులకు, అన్నప్రసాదాలను (భోజన సదుపాయాన్ని) అందజేస్తోంది. ఈ పథకం నిర్వహణకుగాను దాతల నుండి విరాళాలను కోరుతోంది. **ఈ పథకంలో....**

- ఈ పథకంలో కనీసం రూ. 2,116/- లు లేదా ఆ పైన ఎంతమొత్తమైనా శాశ్వత విరాళంగా చెల్లించవచ్చు.
- శాశ్వత విరాళాల మొత్తాన్ని జాతీయ బ్యాంకునందు శాశ్వత నిధిగా జమచేసి సదరు మొత్తముపై వచ్చు వడ్డీతో సంవత్సరంలో దాత కోరుకున్న ఒక రోజున అన్నదానం జరిపించబడుతుంది.
- ఈ పథకానికి రూ.50,116/-కు పైన చెల్లించిన వారిని ప్రత్యేక దాతలుగా గుర్తిస్తూ, గుర్తింపు కార్డు యిచ్చి వారికి ఏడాదికి 2 రోజులు ఉచిత వసతి కల్పించబడును.

**శ్రీ బాల త్రిపుర సుందరీదేవి స్మార్త, వేద పాఠశాల మరియు సీమాపేశి మండపం నిర్మాణం**

భక్తులకు కూడా ఈ నిర్మాణంలో అవకాశాన్ని కల్పించాలని సత్రం భావిస్తోంది. **ఈ పథకంలో....**

- భక్తులు నిర్మాణానికై రూ. 2 లక్షలను విరాళంగా చెల్లించవలసి వుంటుంది.
- సంస్థల పేరు మీద కూడా భక్తులు విరాళాలను చెల్లించవచ్చు.
- దాతకు సంవత్సరంలో 5 రోజుల పాటు ఉచిత వసతి కల్పించబడుతుంది.
- దాతల పేర్లు, దంపతుల ఫోటోలు నిర్మాణ సముదాయంలో ప్రముఖంగా ప్రదర్శించబడతాయి.
- ఈ పథకానికి విరాళం చెల్లించిన దాతలకు గుర్తింపు కార్డు యివ్వబడుతుంది.


అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 లో జమ చేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.
SBI Online Tripuranthakam Current A/c. No. 34626606882, IFSC Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.
ఇంటర్‌నెట్ సదుపాయం వున్నవారు IFS Code SBI 0012918 ద్వారా పంపవచ్చును. మీరు నైతం పంపినట్లు మాకు abnas.tripuranthakam@gmail.com కు email ఇవ్వవచ్చును. పాస్‌పోర్టు సైజ్ ఫోటో పంపిన ఐడెంటీ కార్డును జారీ చేయబడును.

STATE BANK OF INDIA లో AKHILA BRAHMANA NITYANNADANA SATRAM, పేరుతో A/c కలదు. PAN CARD NO AADAA3364K


మీకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 9966250595, 9912417906

చిరునామా : అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.

Licenced to Post Without Prepayment No. PMG/KNR/DL03/2012-2015 Despatch Date : every Month 4th
Janaury 2016 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20393/2007, Postal Licence No. LRNP/YANDL-2/1-1-2014 to 31-12-2016



# నైమిశారణ్యములో శ్రీ సత్యనారాయణ వ్రతము, శ్రీ రుద్ర హోమములు నిర్వహించుకొనుట



మీకు జీవితంలో కష్టనష్టాలను తొలగించుకుంటూ, తలపెట్టిన కార్యక్రమములో విజయాలను సాధించుకుంటూ మీ వృత్తి వ్యక్తిగత అభివృద్ధులకు,మీరు ఆయురారోగ్య ఐశ్వర్యములు పొందుటకు నైమిశారణ్యములో ప్రతి పౌర్ణమి యందు మీ పేరిట శ్రీసత్యనారాయణ వ్రతము, శ్రీసుదర్శన, శ్రీరుద్రహోమములను నిర్వహించబడి ప్రసాదాలను కొరియర్/రిజిష్టర్ పోస్టులో పంపగలము.

## నైమిశారణ్య వివరములు-ప్రాశస్త్యము.

ఇది ఉత్తరప్రదేశ్ రాష్ట్రరాజధాని లక్నోకు 100కిలోమీటర్ల దూరంలో వాయువ్య దిశలో ఉన్నది. సత్యయుగములో ఆవిర్భవించినదై భారతదేశంలోని ప్రాచీన ముఖ్య అరణ్యములలో ప్రథమమైన భారతదేశ సంస్కృతి ఆధ్యాత్మికతల చరిత్రలో సంబంధం వున్న ప్రతి ఒక్కరికీ ఆశ్రమమున్నది కల్పించినదై యున్నది. చక్ర తీర్థము,ఆది గంగా,(గోమతి నది),దధీచికుండం,లింగధారిణి లలితాదేవి,రుద్రావర్త్,సర్వేశ్వర మహాదేవ్,సూతగద్దె,
వ్యాస గద్దె,హనుమాన్ గర్హి వంటి దర్శనీయమైన స్థలములెన్నో ఇక్కడ గలవు.మనము వారికే నోములు,వ్రతాలు ఎన్నో సూతక మహర్షిచే ప్రవచింపబడినది ఇక్కడే. 18పురాణములను ప్రవచించ బడినదీ ఇక్కడే.చిరంజీవులు,మహర్షులెందరో పెద్ద రూపమున,సూక్ష్మరూపములో తపమాచరిస్తున్న ఈ అరణ్యం మహా పురాతనమైనది.పుణ్యప్రదమైనది.ఇక్కడ ఒక్క క్షణం ఆధ్యాత్మికతను కేటాయించినా,వేలరెట్ల ఫలితమునిస్తుంది.

ప్రతి పౌర్ణమి తిథులయందు నైమిశారణ్యములో నిర్వహించుకార్యక్రమములు- పారితోషికములు

1. శ్రీసత్యనారాయణ వ్రతం,శ్రీసుదర్శన హోమము,శ్రీరుద్రహోమము ఒక్కొక్కదానికి రూ.351/-
2. పైవాటిలో ఏదైన రెండు కార్యక్రమములకు- రూ.551/-
3. పై మూడు కార్యక్రమములకు రూ.711/-
4. శ్రీసత్యనారాయణ వ్రతం,శ్రీసుదర్శన హోమము,శ్రీరుద్రహోమము లను ఒక్కొక్కదానికి (12 నెలలు) నిర్వహించుటకు- రూ.3,516/-
5. సంవత్సరములో 12 పౌర్ణమిలలో ఏదైనా రెండు కార్యక్రమాలు నిర్వహించుటకు రూ.5,116/-
6. సంవత్సరములో 12 పౌర్ణమిలలో మూడు కార్యక్రమాలు నిర్వహించుటకు రూ.7,216/-

పై మొత్తమును "యజ్ఞోపవీతం"యస్.బి.ఐ ఆన్‌లైన్ అకౌంట్ 30186257961 (ఐ.యఫ్.యస్.కోడ్: యస్.బి.ఐ.యన్ 0012918) లేదా సిండికేట్ బ్యాంకు ఆన్‌లైన్ అకౌంట్‌కు నెం. 36673070001720 ఐ.యఫ్.యస్.కోడ్ SyNB00013667 పంపుతూ మీ గోత్రనామాలు,చిరునామా,సెల్ నెంబరు తెలిపిన యెడల,ప్రతి పౌర్ణమికి పూజాదికాలు మీ గోత్రనామాలతో జరిపించి,మీకు ప్రసాదము,హోమ భస్మము కొరియర్/రిజిష్టర్‌పోస్టు నందు పంపగలవారము.

**ఈ కార్యక్రమములు ప్రత్యక్షంగా వచ్చి జరిపించుకునేవారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.**

మరిన్ని వివరాలకు: యజ్ఞోపవీతం, 5/51 శివాలయం వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా,

**సెల్: 9966250595 / 9440458966 / 9912417906 లను సంప్రదించవచ్చు.**

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur.

Edited, Printed, Published & Owned by Orugant Mallik, 5/51 Sivalayam Street, Markapur-523316, Prakasam Dt., Cell : 9440458966,
Printed at Sai sannidhi offset, 5/51, Sivalayam Street, Markapur, Ph 08596-222325, Editor : ORUGANTI MALLIK